20 . 07. 2025
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

ఆదివారం | రంగారెడ్డి , నల్లగొండ
సంపుటి :07 సంచిక : 53 , పేజీలు : 12 వెల:రూ.5/-
SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH
తెలుగు దిన పత్రిక
www.velthuru.com
velthuru Newspaper



**పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రిలలో వెళ్ళినప్పుడు పూర్తిస్థాయిలో చికిత్స అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి**

- ఎమ్మెల్యే పాయల్ శంకర్

## ప్రభుత్వానికి నివేదికను అందజేసిన కులగనన అధ్యయ నిపుణుల కమిటీ.



హైదరాబాద్ వెలుతురు జూలై 19: రాష్ట్రంలో చేపట్టిన కులగణనను అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించింది. ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి

## అపోలోలో హైకోర్టు న్యాయమూర్తికి సిఎం పరామర్శ



హైదరాబాద్,జూలై19( వెలుతురు): జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హైకోర్టు న్యాయమూర్తి సీవీ భాస్కర్ రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



## హైకోర్టు సిజెగా జస్టిస్ అపరేశ్ కుమార్ ప్రమాణం

- రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- సిఎం రేవంత్ తదితరుల హాజరు


హైదరాబాద్,జూలై19( వెలుతురు): తెలంగాణ హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్ లో మధ్యాహ్నం 12:30 గంటలకు జస్టిస్ ఏకే సింగ్ తో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ-



## 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి

- 750 కోట్లతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్
- శరవేగంగా సాగుతున్న కోచ్ ఫ్యాక్టరీ పనులు
- వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారీ
- పనులను పరిశీలించిన అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి





హనుమకొండ,జూలై19(వెలుతురు): ఖాజీపేట రైల్వే మానుఫ్యాక్చరింగ్ ప్రాజెక్ట్ వల్ల చాలా మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. దేశంలోనే ఇది.. పెద్ద రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ అని.. వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారవుతాయని మంత్రి వెల్లడించారు. 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి ప్రారంభం అవుతుందని.. కాజీపేట నుంచి త్వరలోనే 150 లోకోమోటివ్‌లు కూడా ఎగుమతి అవుతాయని కేంద్రమంత్రి చెప్పారు. త్వరలోనే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని రైల్వే మంత్రి చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారతీయ రైల్వేలు పురోగమిస్తున్నాయని మంత్రి వెల్లడించారు. కాజీపేటలో 750 కోట్ల రూపాయలతో రైల్వే

## భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

- హైదరాబాద్ వాసులకు మంత్రి పొన్నం సూచన



సిద్దిపేట,జూలై19( వెలుతురు): హైదరాబాద్‌లో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. జిహెచ్ఎంసి విభాగం ప్రత్యేక చర్యలు తీసుకుందని అన్నారు. హైదరాబాద్‌లో వర్షాలపై స్వయంగా ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ఎక్కడైనా ఇబ్బందుల ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని

## నగరంలోని కాలుష్యకారక పరిశ్రమల తరలింపు

- ఓఆర్ఆర్ అవతలికి వేగంగా తరలించాల్సిందే
- ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటీ సిఎం భట్టి

హైదరాబాద్,జూలై19( వెలుతురు): ఓఆర్ఆర్ లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమలన్నిటిని ఔటర్ రింగ్ రోడ్డుకు వెలుపల తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణ సమావేశంలో మంత్రులు, కమిటీ- సభ్యులైన ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావులు పాల్గొన్నారు. పరిశ్రమల తరలింపునకు సంబంధించి విధి విధానాలు, తరలింపు కేలండర్ ను రూపొందించాలని, తరలింపు ప్రక్రియకు తుది గడువును ఖరారు చేయాలని సబ్ కమిటీ- సభ్యులు అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఉన్న రాజీవ్ స్వగృహ పథకం కింద వివిధ దశల్లో ఉన్న ఇల్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఉన్న ఖాళీ స్థలాల విక్రయాలకు సంబంధించి సమావేశంలో సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో కొనసాగే బహిరంగ వేలం ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సబ్ కమిటీ- సభ్యులు సూచించారు.సామాన్యులు, మధ్య తరగతి వర్గాలకు ఇల్లు అందుబాటులో



## బీజేపీలో ఈటల ధిక్కార స్వరం

- బండి సంజయ్ ను ఉద్దేశించి నా కొడుకా అంటూ తీవ్ర పదజాలం
- హుజూరాబాద్ నేతలతో శామీర్ పేటలో అసమ్మతి సమావేశం
- పార్టీలో చర్చనీయాంశమైన ఈటల వ్యవహారం
- ఈటల వాడిన భాషపై సీనియర్ల అభ్యంతరకం
- ఈటల తీరుపై హైకమాండ్ సీరియస్
- పార్టీ లైన్ క్రాస్ చేశారనే నిర్ణయానికొచ్చిన అధిష్టానం
- ఎవరూ కౌంటర్ వ్యాఖ్యలు చేయొద్దు...
- పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరించొద్దు
- బీజేపీ నాయకులకు బండి సంజయ్ దిశానిర్దేశం
- అంతా హైకమాండ్ చూసుకుంటుందని వెల్లడి



హైదరాబాద్ వెలుతురు జూలై 19: భారతీయ జనతా పార్టీలో మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ వ్యవహారం తీవ్ర చర్చకు దారి తీసింది. హుజూరాబాద్ నేతలతో కలిసి శామీర్ పేటలోని తన నివాసంలో అసమ్మతి సమావేశం నిర్వహించి ఆయా నేతలతో బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడించిన మాటలు.... బండి సంజయ్ ను ఉద్దేశించి ఈటల రాజేందర్ పరోక్షంగా 'అరేయ్ నా కొడుకా.. నీ అంతు చూస్తా..' అంటూ వాడిన తీవ్ర పదజాలం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. మల్కాజ్ గిరి ఎంపీగా ఉంటూ... పార్టీని సంప్రదించకుండా 'హుజూరాబాద్ లో పాగా వేస్తా... మండలాల వారీగా ఆఫీసులు తెరుస్తా... గెలిపించుకుంటునంటూ ఆయన మాట్లాడిన మాటలు చర్చకు దారితీశాయి. ఈటల రాజేందర్ తీరు బీజేపీకి వ్యతిరేకంగా ధిక్కార స్వరాన్ని విన్పిస్తున్నారనే, ఈరోజు జరిగిన సమావేశం, ఆ సమావేశంలో ఆయన మాట్లాడిన మాటలే నిదర్శనమని సొంత పార్టీలో చర్చ జరుగుతోంది. సొంత పార్టీ నేతలపై అసభ్య పదజాలాన్ని దూషించడం ద్వారా పార్టీ లైన్ ను క్రాస్ చేశారని సొంత పార్టీ నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోనిది. స్థానిక ఎంపీగా బండి సంజయ్



## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై దుమారం

- పైలట్ ఆత్మహత్యే కారణమంటూ అమెరికన్ మీడియా కథనాలు
- మండిపడుతూ లీగల్ నోటీసులు పంపిన పైలట సంఘాలు

## స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే.. స్వచ్ఛాంధ్రప్రదేశ్ కావాలి

- ఆగస్టు కల్లా సచివాలయంలో ప్లాస్టిక్ నిషేధం
- ప్రజలంతా ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలి
- నేరచరితులను చెత్తలాగా ఊడ్చేయాలి
- గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీతో విద్యుత్ ఉత్పత్తి
- క్వాంటమ్ వ్యాలీ కేంద్రంగా అమరావతి
- తిరుపతి స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో సిఎం చంద్రబాబు

తిరుపతి,జూలై19( వెలుతురు): రాష్ట్రాభివృద్ధికి ఒక్కో నెల ఒక్కో కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రం బాగుండాలంటే అందరూ స్వచ్ఛత పాటించాలని సీఎం పిలుపునిచ్చారు. ఏపీ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే ముందుగా స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా మార్చాలని అన్నారు. జాతీయ స్థాయిలో ఏపీకి 5 స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. తిరుపతిలో నిర్వహించిన తిరుపతిలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర ప్రజా వేదిక కార్యక్రమంలో సీఎం మాట్లాడారు.



తాను తిరుపతిలో చదువుకుంటూనే ఎమ్మెల్యేగా ఎదిగానని, అంచెలంచెలుగా ఎదిగి నాలుగోసారి సీఎం అయ్యానని ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీని నిర్మించి.. ఏఐని అభివృద్ధి చేస్తామని అన్నారు. క్వాంటమ్ వ్యాలీకి చిరునామాగా అమరావతి మారుతుంది. ప్రఖ్యాత విద్యా సంస్థలు తిరుపతిలో ఏర్పాటు- చేశాం. విద్యుత్ ఉత్పత్తి కోసం గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ తీసుకురాబోతున్నాం.

## ఆర్థికాభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి

- ఐసిఎఐ అత్యంత గౌరవనీయమైన సంస్థ
- ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్‌హౌస్
- రానున్న మూడేళ్లలో ఎపిలో మోడల్ ఎడ్యుకేషన్ లక్ష్యం
- అభివృద్ధిలో పోటీపడడమే మా కర్తవ్యం
- రాజకీయ ఘర్షణలు మా అభిమతం కాదు
- ఐసిఎఐ గుంటూరు చాప్టర్ సమావేశంలో మంత్రి లోకేశ్



వెలుతురు

## పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రిలలో వెళ్ళినప్పుడు పూర్తిస్థాయిలో చికిత్స అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**ఆదిలాబాద్ వెలుతురు జూలై 19:**

పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రిలలో వెళ్ళినప్పుడు పూర్తిస్థాయిలో చికిత్స అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు, శనివారం ఆదిలాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్ 45 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. సుమారు రూ:12 లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఆయుష్మాన్ భారత్ ను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.. కార్యక్రమంలో నాయకులు ఆకుల ప్రవీణ్. మయూరి చంద్ర కృష్ణ యాదవ్ శ్రీనివాస్. జోగు రవి దయాకర్ అశోక్ రెడ్డి రాకేష్ మహేందర్. తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వానికి నివేదికను అందజేసిన కులగనన అధ్యయ నిపుణుల కమిటీ.

ఎ.రేవంత్ రెడ్డితో ఇండిపెండెంట్ ఎక్స్పర్ట్ వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలోని నిపుణులు సమావేశమయ్యారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు సిఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సాంఘీక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఈ.శ్రీధర్, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. శరత్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వర్కింగ్ గ్రూప్ ఛైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కంచె అయిలయ్య, సభ్యులు ప్రొఫెసర్ శాంతా సిన్హా, ప్రొఫెసర్ హిమాన్షు, డా. సుఖదేవ్ తొరాట్, నిఖిల్ డే, ప్రొఫెసర్ భాంగ్య భూక్య, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, ప్రొఫెసర్ జీన్ డ్రెజ్, ప్రొఫెసర్ థామస్ పికెట్టి, ప్రవీణ్ చక్రవర్తి, సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి ఈ సందర్భంగా తమ నివేదికను అందించారు. ఈ సర్వే సైంటిఫిక్, అథెంటిక్, రిలయబుల్ అని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది తెలంగాణ నిర్వహించిన సర్వే చారిత్రాత్మకమని, ఇది దేశానికి రోల్ మోడల్ గా మారుతుందని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికలోని అంశాలను, సూచనలను కేబినెట్ లో చర్చించి ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుంది. సామాజిక న్యాయం, అన్ని వర్గాల సాధికారత లక్ష్యంగా దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, కుల సర్వేను నిర్వహించింది. మొదటి దశలో 2024 నవంబర్ 6వ తేదీ నుంచి డిసెంబర్ 25వ తేదీ వరకు 50 రోజుల పాటు రాష్ట్రమంతటా సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం జనాభాకు చెందిన సమాచారం సేకరించేందుకు ప్రతి జిల్లాలో ప్రతి 150 కుటుంబాలను ఒక బ్లాక్ గా ఎంచుకుంది. ఒక్కో బ్లాక్ కు ఒక ఎన్యుమరేటర్ను, ప్రతి 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ను నియమించింది. రాష్ట్రవ్యాప్తంగా 1,03,889 మంది ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లతో శాస్త్రీయంగా సర్వే చేయించింది. మొదటి విడతలో రాష్ట్రంలో రాష్ట్రంలో 96.9 శాతం కుటుంబాలను సర్వే చేసి ఆయా కుటుంబాల వివరాలను 36 రోజుల్లో డేటా ఎంట్రీ చేయించింది. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ చేసిన కుటుంబాలు కొన్ని వేర్వేరు కారణాలతో సర్వేలో తమ వివరాలు నమోదు చేయకపోవటంతో ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు రెండో విడతలో వివరాల నమోదుకు అవకాశం కల్పించింది. మీ సేవా కేంద్రాలు, జీహెచ్ఎంసీ, ఎంపీడీవో ఆఫీసులు, వెబ్సైట్ ద్వారా తమ వివరాలకు నమోదు చేయించింది. ఈ సర్వే ఫలితాల ప్రకారం రాష్ట్రంలో 1,15,71,457 గృహాలు ఉన్నాయి. 1,12,36,849 (97.10%) కుటుంబాల నుంచి 3,55,50,759 మంది ఈ సర్వేలో తమ వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సమగ్ర కుల గణన సర్వే ఫలితాల ప్రకారం రాష్ట్రంలో ఎస్సీలు 61,91,294 మంది (17.42%), ఎస్టీలు 37,08,408 మంది (10.43%), బీసీలు 2,00,37,668 మంది (56.36%), ఇతర కులాలకు చెందిన వారు 56,13,389 మంది (15.89%) మంది ఉన్నారు. ఈ సర్వే వివరాల నివేదికను ప్రభుత్వం అసెంబ్లీకి సమర్పించింది. సర్వే ఫలితాలను అధ్యయనం చేసి విధాన నిర్ణయాలను రూపొందించేందుకు వీలుగా సర్వే డేటాను విశ్లేషించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి సుదర్శన్రెడ్డి గారి అధ్వర్యంలో 11 మంది సభ్యులతో స్వతంత్ర్య నిపుణుల వర్కింగ్ గ్రూప్ను ఏర్పాటు చేసింది. సర్వే ఫలితాలను విశ్లేషించి వివరణాత్మక నివేదికను అప్పగించే బాధ్యతను ఈ నిపుణుల కమిటీకి అప్పగించింది. వివిధ దఫాలుగా సమావేశాలు జరిపిన కమిటీ డేటాను సేకరించిన పద్ధతి నిశితంగా ఉందని గుర్తించింది. ప్రభుత్వ విధానాల రూపకల్పనతో పాటు ఇప్పుడు అమల్లో ఉన్న విధానాలను మెరుగుపరిచేందుకు, సామాజిక న్యాయం, సామాజిక సాధికారత మరియు వెనుకబడిన బలహీనవర్గాల వర్గాల అభ్యున్నతిని మెరుగుపరిచేందుకు సహాయపడుతుందని సూచించింది.

## హైకోర్టు సిజెగా జస్టిస్ ఆపరేశ్ కుమార్ ప్రమాణం

సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు, డీజీపీ, హైకోర్టు న్యాయమూర్తులు, తెలంగాణ మంత్రులు తదితరులు హాజరయ్యారు. కాగా తెలంగాణ హైకోర్టు ఏర్పాటైన తర్వాత జస్టిస్ ఏకే సింగ్ ఏడవ చీఫ్ జస్టిస్ గా నియమితులయ్యారు. త్రిపుర హైకోర్టు సీజేగా పనిచేస్తున్న ఆయన బదిలీపై తెలంగాణకు వచ్చారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన జస్టిస్ సుజయ్ పాల్ కోల్ కతా హైకోర్టుకు బదిలీ అయ్యారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ 1965 జులై 7న జన్మించారు. ఆయన ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్ బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు ఉత్తర ప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా పని చేశారు. 2001 లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012 జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ- ఎగ్జిక్యూటివ్ చైర్మన్ గా 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. 2023 ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు సీజేగా పదోన్నది పొందగా తాజాగా ఆయనను తెలంగాణ హైకోర్టుకు సీజేగా నియమిస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. ఈ సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఆమోదించారు.

## భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

సూచించారు. ఇప్పటికే జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్, హైడ్రా కమిషనర్, పోలీస్ కమిషనర్, వాటర్ వర్క్, ఇతర అధికారులను అప్రమత్తం చేసినట్లు- చెప్పారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 25 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జాప్యం లేకుండా త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## నగరంలోని కాలుష్యకారక పరిశ్రల తరలింపు

ఉండేలా హౌసింగ్ బోర్డు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. గత నెల రోజుల వ్యవధిలో వివిధ శాఖల ఆదాయాల పెరుగుదలపై ఆయా శాఖలో ఉన్న అధికారులు సమావేశంలో నివేదిక సమర్పించారు. కమర్షియల్ టాక్స్ శాఖలో 1.8 శాతం, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖలో 3.6 శాతం, గనుల శాఖలో 7శాతం ఆదాయం పెరుగుదల ఉన్నట్టు- అధికారులు మంత్రులకు నివేదించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్ సుల్తానియా, పరిశ్రమల శాఖ స్పెషల్ సిఎస్ సంజయ్ కుమార్, గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, మెట్రోపాలిటన్ ఏరియా నగర అభివృద్ధి శాఖ సెక్రటరీ,ఇలంబర్తి, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్, గనుల శాఖ కమిషనర్ శశాంక, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, టిజిటిడిసి మేనేజింగ్ డైరెక్టర్ వల్లూరు క్రాంతి, డిప్యూటీ- సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి

మాన్యుఫాక్చరింగ్ యూనిట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పనుల పరిశీలన నిమిత్తం శనివారం కేంద్రమంత్రులు యూనిట్‌ను సందర్శించారు. తెలంగాణలో ఇదో పెద్ద ప్రాజెక్టు అని చెప్పిన కేంద్రమంత్రి.. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. అనంతరం అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ..కాజీపేటలో మెగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కేంద్రం నిర్మిస్తోందని..పనులు వేగంగా సాగుతున్నా యని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని.. ఆ కోరికను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చారని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. భవిష్యత్తులో కాజీపేట ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. వరంగల్ ప్రజల కోరికను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చారని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కాజీపేట రైల్వేకోచ్ పరిశ్రమ అనేది వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ అనేది 40 ఏళ్ల పోరాటమని, పివి నరసింహారావు కూడా కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ కోసం ప్రయత్నించారని కిషన్ రెడ్డి అన్నారు. రైల్వే వ్యాగన్లు, కోచ్ లు, ఇంజిన్ల తయారీ పరిశ్రమను కాజీపేటకు ప్రధాని మంజూరు చేశారని, మోదీ ఏదైనా మాట ఇస్తే.. తప్పకుండా నెరవేరుస్తారని పేర్కొన్నారు.మోడీ గ్యారెంటీకి ప్రతిరూపమే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అని కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని స్వయంగా భూమిపూజ చేశారని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీతో 3 వేల మందికి నేరుగా ఉపాధి కల్పిస్తామని, తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తున్నాం అని తెలియజేశారు. వరంగల్ కు ఎయిర్ పోర్టు కూడా ఇప్పటికే రావాల్సి ఉందని, ఎయిర్ పోర్టుకు భూములివ్వాలని గతంలో మాజీ సిఎం కెసిఆర్ ను కోరామని చెప్పారు. భూసేకరణ గురించి ఈ ప్రభుత్వాన్ని కూడా అడుగుతున్నామని, ఎంత త్వరగా భూములిస్తే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు పూర్తవుతుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాజీపేట మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తెలంగాణ ప్రజల చాలా ఏళ్ల కల అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

## బీజేపీలో ఈటల ధిక్కార స్వరం

కుమార్ కొనసాగుతున్నారు. పార్టీ విధానం ప్రకారం ఏ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోనైనా పార్టీ కార్యక్రమాలు, టిక్కెట్లు, సంస్థాగత నియామకాల విషయంలో అక్కడి స్థానిక ఎంపీకే ప్రాధాన్యత ఇవ్వాలి. మల్కాజ్ గిరి ఎంపీగా ఉన్న ఈటల రాజేందర్ ఆ పార్లమెంట్ పరిధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అయితే శనివారం రోజున హుజూరాబాద్ లోని నేతలను శామీర్ పేటకు పిలిపించుకుని బీజేపీని తిట్టించడం... అసలు హుజూరాబాద్ లో బీజేపీయే లేదు. 10 ఓట్లు కూడా రావు. కాషాయ జెండాతో మాకు పనిలేదు. ఈటలే మాకు ముఖ్యం. ఆయనే రావాలి" అంటూ ఆయన అనుచరులు మాట్లాడుతుంటే అక్కడే ఉన్న ఈటల అస్వాదిస్తున్నారే తప్ప పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడొద్దని ఒక్క మాట కూడా అనకపోవడం పార్టీ సీనియర్లను విస్మయానికి గురిచేస్తోంది. ఈటల రాజేందర్ అన్ని పరిధిలు దాటి క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడ్డారని బీజేపీ సీనియర్ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఈ వ్యవహారంపై పార్టీ జాతీయ నాయకత్వం సీరియస్ గా ఉందని, త్వరలోనే తగిన చర్యలు ఉంటాయని చెబుతున్నారు. మరోవైపు శనివారం రోజున జరిగిన పరిణామాలపై బండి సంజయ్ స్పందించేందుకు నిరాకరించారు. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నాయకుల నుండి, శ్రేణుల నుండి ఈటల వ్యాఖ్యలపై ఆగ్రహంతో, ఆందోళన వ్యక్తం చేస్తూ విపరీతంగా ఫోన్లు రావడంతో వారిని ఉద్దేశించి "దయచేసి ఏ ఒక్కరూ వ్యతిరేకంగా మాట్లాడొద్దు. మీడియా, సోషల్ మీడియాలో వ్యతిరేకంగా పోస్టులు పెట్టొద్దు. పార్టీ పరువును కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. పార్టీ అంతర్గత వ్యవహారాలను నాయకత్వం చూసుకుంటుంది. మీరేవరూ బాహాటంగా మాట్లాడటానికి వీల్లేదు. స్థానిక ఎన్నికలు రాబోతున్నాయి. పార్టీ కార్యక్రమాలు, గ్రామ పంచాయతీలకు మోదీ ప్రభుత్వం అందిస్తున్న నిధులు, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లండి"అని పేర్కొనడం గమనార్హం.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై దుమారం

**న్యూఢిల్లీ,జూలై19( వెలుతురు):**

అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి పైలట్‌నే కారణమంటూ అంతర్జాతీయ మీడియా ఊదరగొట్టింది. పైలట్ ఆత్మహత్య చేసుకోవడం వల్లే ఎయిరిండియా బోయింగ్ విమానం కూలిపోయిందంటూ వార్తలు వండి వార్చాయి. అయితే ఈ కథనాలను మొట్టమొదటి నుంచి పైలట్ సంఘాలు ఖండిస్తూనే ఉన్నాయి. తుది రిపోర్ట్ రాక ముందే ఎలా తప్పుడు కథనాలు ప్రసారం చేస్తారంటూ యూనియన్లు మండిపడ్డాయి. తాజాగా ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు పైలట్ సంఘాలు లీగల్ నోటీసులు పంపించాయి. తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాయి. పాశ్చాత్య మీడియాతో ప్రాథమిక నివేదికను తప్పుగా అర్థం చేసుకుందని పైలట్ సంఘాలు ధ్వజమెత్తాయి. ఇదిలా ఉంటే మీడియా కథనాలను అమెరికా దర్యాప్తు సంస్థ ఎన్‌టీఎస్‌బీ కూడా తీవ్రంగా ఖండించింది. ఊహాజనిత కథనాలు ప్రసారం చేస్తున్నారంటూ కొట్టిపారేసింది. ఈ నేపథ్యంలో పైలట్ సంఘాలు మండిపడుతున్నాయి. అంతర్జాతీయ మీడియా క్షమాపణ చెప్పాలని యూనియన్లు కోరారు. ఈ మేరకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు లీగల్ నోటీసు జారీ చేసింది. కాక్‌పిట్ వాయిస్ రికార్డింగ్‌లో.. పైలట్‌ల్లో ఒకరు మరొకరిని ఎందుకు కట్-ఆఫ్ చేశావని అడుగుతున్నట్లు వినబడింది. మరొక పైలట్ తాను అలా చేయలేదని ప్రతిస్పందించాడు అని ప్రాథమిక నివేదిక తెలిపింది. అయితే విమానంలో 11ఎ దగ్గర కూర్చున్న ప్రయాణీకుడు విశ్వాష్‌కుమార్ రమేష్ ప్రాణాలతో బయటపడ్డాడు. అతడు దర్యాప్తు అధికారులతో మాట్లాడుతూ.. విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే పెద్ద శబ్దం రావడంతో ఆగిపోయిందని చెప్పాడు. ఆకుపచ్చ, తెలుపు లైట్లు- మిణుకుమిణుకుమంటున్నాయని పేర్కొన్నాడు. క్రాష్ కాకుండా చూసేందుకు పైలట్లు- తీవ్ర ప్రయత్నాలు చేసినట్లు-గా రమేష్ తెలిపాడు. కానీ అంతలోనే కూలిపోయిందని చెప్పాడు. ఇక విమానం కూలిపోక ముందు కేవలం 625 అడుగుల ఎత్తులోనే ఉంది. అదే 3,600-4,900 అడుగుల ఎత్తులో ఉంటే మాత్రం విమానం ప్రమాదానికి గురి కాకుండా నియంత్రించొచ్చు. అందువల్లే పైలట్లకు సాధ్యం కాలేదు. జూన్ 12న అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఎయిరిండియా విమానం లండన్‌కు బయల్దేరింది. టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే విమానం సమీపంలోని హాస్టల్‌పై కూలిపోయింది. ఒక్కరు మినహా 241 మంది చనిపోయారు.హాస్టల్‌లో మెడికోలు కూడా చనిపోయారు. ఇలా మొత్తం 271 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాలకు ఎయిరిండియా రూ.కోటి పరిహారం అందించింది.

# స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే.. స్వచ్ఛాంధ్రప్రదేశ్ కావాలి

కాలుష్యం లేకుండా గ్రీన్ హైడ్రోజన్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయొచ్చు. వాతావరణ సమాచారం ముందుగా తెలిసేలా యాప్ తీసుకొస్తున్నాం. ఆగస్టు 15 నాటికి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 ప్రభుత్వ సర్వీసులు అందిస్తామని వివరించారు. నేర చరిత్ర కలిగిన నేతలు రాజకీయాల్లోకి వచ్చారు. ఇంట్లో చెత్తను ఊడ్చినట్లు.. నేరచరిత్ర ఉన్న నేతలను ఊడ్చేయాలి. గత పాలకులు ప్రజల ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయ లేదు. ప్రజల భూములను లాక్కొనేందుకు యత్నించారు. మేం వచ్చాక ఫ్యాక్షనిజం, ముఠా కలహాలు, మతకలహాలు నివారించాం. నేరస్థుల గుండెల్లో నిద్ర పోతాం. వివేకానందరెడ్డి హత్య జరిగిన రోజే నాపై అసత్య ప్రచారం చేశారు. వైకాపా పాలనలో ఎవరికైనా స్వేచ్ఛ ఉండేనా అని చంద్రబాబు ప్రశ్నించారు. ముందుగా కార్యక్రమంలో పాల్గొని స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఏర్పాటు- చేసిన స్టాల్స్ పరిశీలించారు. ప్లాస్టిక్ ఎక్కువగా వాడితే క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఎంతో ప్రమాదకరమని చంద్రబాబు చెప్పారు. 120 మైక్రాన్ ఉన్న కవర్లను పూర్తిగా నిలిపేద్దామన్నారు. క్లాత్ బ్యాగ్ వెండింగ్ యంత్రాలను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పిన సీఎం.. ప్రపంచంలో ఏ వస్తువు నిరుపయోగం కాదని.. నిరుపయోగంగా ఉన్న వస్తువు నుంచి సంపద సృష్టించవచ్చని తెలిపారు. ప్రగతి పథంలో ముందుకెళ్తున్న మన రాష్ట్రానికి ఇప్పుడు నేర, హత్యా రాజకీయాలు చేసేవాళ్లు అవసరమా? అని సీఎం ప్రశ్నించారు. ఏపీలో పేరుకుపోయిన చెత్తను అక్టోబర్‌లోగా శుభ్రం చేస్తామన్న చంద్రబాబు.. ఏపీ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌గా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ బాగుండా లంటే అందరూ స్వచ్ఛత పాటించాలని, ఆగస్టు నెలలోగా సచివాలయంలో ప్లాస్టిక్ పూర్తిగా నిషేధమని చంద్రబాబు తెలిపారు. డిసెంబర్‌లోగా ప్రభుత్వ ఆఫీసుల్లోనూ ప్లాస్టిక్ నిషేధం జరుగుతుందని చెప్పారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ నిర్మించి.. ఆఐని అభివృద్ధి చేస్తామని, క్వాంటమ్ వ్యాలీకి చిరునామాగా అమరావతి మారుతుందని చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు ఐటీ-కి ప్రాధాన్యం.. ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీకి ప్రాధాన్యం ఉందని చంద్రబాబు అన్నారు. జీవితంలో ఎప్పుడూ హత్యా రాజకీయాలు లేవు. నక్సలిజం, ఫ్యాక్షన్, మతకలహాలపై పోరాడాను. నక్సలైట్లు- నన్ను చంపాలని చూస్తే వేంకటేశ్వరస్వామి కాపాడారు. గత ఐదేళ్లు ప్రజలకు స్వేచ్ఛ లేదు. హత్యా రాజకీయాలు చేయాలని చూస్తే ఎవరినీ వదిలిపెట్టను. నేరస్థుల గుండెల్లో నిద్రపోతా. వైసీపీ నేతలు వివేకా హత్యను గుండెపోటుగా చిత్రీకరించారు. నారాసుర రక్తచరిత్ర అని నాపై వివేకా హత్య నింద వేశారు. మామిడి రైతులకు టన్నుకు రూ.12వేలు ఇచ్చి ఆదుకుంటే, రోడ్డుపై మామిడి కాయలు పారబోసి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల రాజకీయం చేశారని దుయ్యబట్టారు.

# ఆర్థికాభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి

**గుంటూరు,జూలై18( వెలుతురు):**

ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా అన్నది భారతదేశ మేధోశక్తికి వెన్నెముక లాంటిదని.. ఐసిఎఐ స్థాపించి 76 సంవత్సరాలు నిండినా ఆ సంస్థ ఇప్పటికీ యవ్వనంగానే ఉందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్ అన్నారు. ఈ సంస్థ భారతదేశంలో అతిపెద్ద సంస్థగా మాత్రమే కాదు, ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్‌హౌస్‌గా ఉందన్నారు. గుంటూరు బండ్లమూడి గార్డెన్స్ లో ఐసిఎఐ గుంటూరు చాప్టర్ ఆధ్వర్యాన స్ఫూర్తి పేరుతో నిర్వహించిన మెగా సిఎ విద్యార్థుల సమావేశానికి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఐసిఎఐ ప్రపంచంలోనే అత్యంత గౌరవనీయమైన, విశ్వసనీయ సంస్థగా గుర్తింపు పొందిందన్నారు. ప్రపంచంలో ఫోరెన్సిక్ అకౌంటింగ్ ప్రమాణాలతో పనిచేస్తున్న మొట్టమొదటి సంస్థ ఇదని.. ఐసిఎఐ ద్వారా 10లక్షలమందికి పైగా చార్టర్డ్ అకౌంటింగ్ విద్యను అభ్యసిస్తుండగా, ప్రతిఏటా 2లక్షలమంది పరీక్షలు రాస్తున్నారన్నారు. 4.07 లక్షల మంది సభ్యులు, 54 విదేశీ చాప్టర్లు కలిగిన అతిపెద్ద సంస్థ ఐసిఎఐ. వ్యాపారం ఎక్కడ ఉంటే భారత్ అక్కడ ఉంటుందని.. భారత్ ఎక్కడ ఉంటే అక్కడ ఐసిఎఐ ఉంటుందని లోకేష్ అన్నారు. తాను చార్టర్డ్ అకౌంటెంట్ కాకపోయినా స్టాన్‌ఫోర్డ్ ఎంబీఏ గ్రాడ్యుయేట్‌గా సిఎ ప్రాధాన్యత తెలుసన్నారు. సౌత్ ఆసియా లోనే మొట్టమొదటి క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతిలో ఆవిష్కృతం కాబోతోంది. గతంలో జన్మభూమి, స్వయం సహాయక సంఘాలు, ఇ-గవర్నెన్స్, ఐటీ- హబ్‌లతో రాష్ట్ర చిత్రపటాన్ని మార్చేసిన చంద్రబాబునాయుడు... ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీతో ఏపి రూపురేఖలు మార్చబోతున్నారు. మేం మార్పుకోసం వేచిచూడకుండా ఇక్కడ నుంచే మార్పునకు శ్రీకారం చుడుతున్నాం. పెట్టుబడుల కోసం పొరుగు రాష్ట్రాలతో పోటీపడుతున్నాం. అభివృద్ధి కోసం పోటీపడ తామే తప్ప.... రాజకీయ ఘర్షణ మా అభిమతం కాదు. అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో ముందుకు వెళ్తున్నాం. కర్నూలులో డ్రోన్ సిటీ-, కడపలో స్టీల్ ఎ÷-లాంట్, విశాఖలో ఏ ఎన్ ఎస్ ఆర్, సత్వ జిసిసితో పాటు- ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంటు- రాబోతున్నాయి. నేను విజనరీ లీడర్ చంద్రబాబు గారినుంచి స్ఫూర్తి పొందాను. ఆయన 75ఏళ్ల వయసులో 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తున్నారు. మాన్యుఫాక్చరింగ్, ఎనర్జీ, ఐటి, ఫార్మా... అన్ని రంగాల్లో ఏపీని నెం.1 గా నిలపాలన్నదే మా లక్ష్యం. రాబోయే మూడేళ్లలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తెచ్చేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నా. యువత రాజకీయాల్లోకి రావాలి, తెలుగుదేశం పార్టీ యువత, విద్యావంతులను ప్రోత్సహిస్తుంది. మహిళా సాధికారిత ద్వారానే సమాజాభి వృద్ధి సాధ్యం. మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలి. 1992లో చంద్రబాబు గారు ప్రారంభించిన హెరిటేజ్ ను నా తల్లి భువనేశ్వరి, భార్య బ్రహ్మణి సమర్థవంతంగా నిర్మిస్తున్నారు. నేటి ప్రపంచంలో, ఐక్యూ మంచిది, ఈక్యూ మంచిది. కానీ టిక్యూ కూడా తప్పనిసరి. పదునుగా, నైతికంగా, తాజాగా ఉండండి. మీరే మా పెట్టుబడి. లక్ష్యసాధనపై దృష్టి కేంద్రీకరించి, ఆచరణాత్మకంగా, సానుకూలంగా ఉండండి. మీరు ఎంచుకున్న ప్రయాణం కష్టమైందే కానీ మీకు బంగారు భవిష్యత్తు ఉంటుంది. సీనియర్లు, మెంటర్లు, మెరుగైన ఎకోసిస్టమ్ ద్వారా మెళు కువలు నేర్చుకోండి. మీ తల్లిదండ్రులు మిమ్మల్ని నమ్ముతారు, మేము మిమ్మల్ని నమ్ముతాము. సిఏ ఉత్తీర్ణత సాధించడం కేవలం ఒక మైలురాయి కాదు, ఇది మీ జీవితానికి మణిహారం లాంటిది. నిద్రపోతున్న వారిని మేల్కొల్పండి, దేశాన్ని మేల్కొల్పండి అన్నది ఐసిఎఐ నినాదం. భారతదేశ ఆర్థికవ్యవస్థకు మీరే గుండెకాయ. సిఏలు పాలనా వ్యవస్థలోకి వస్తే అవినీతిని రూపుమాపడం సులభతరమవుతుంది. మనమంతా కలసి భారతదేశాన్ని, ఆంధ్రప్రదేశ్ ను ప్రగతిపథం వైపు నడిపిద్దాం. భవిష్యత్తు మీది, లక్ష్యం మాది, ప్రభుత్వం మీతో ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి అవసరమైన విధానాల రూపకల్పనలో సిఏలు భాగస్వాములు కావాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఇది కేవలం ఒక కోర్సు కాదు, నిబద్ధత కూడుకున్న విద్య అన్నారు. మా కుటుంబ వ్యాపారాల్లో సిఏల కష్టాన్ని నేను ప్రత్యక్షంగా చూశాను. వ్యాపారాల్లో స్పష్టత లోపించినపుడు మేము సిఏ వైపే చూస్తాము. పాలనా వ్యవస్థలో బడ్జెట్ ఆమోదం ఉన్న ప్రతి ప్రభుత్వ ఫైల్‌కు ఆడిటర్ల ఆమోద ముద్ర అవసరం. వ్యవస్థపై నమ్మకం కోసం మేము చార్టర్డ్ అకౌంటెంట్‌పై ఆధారపడతాం. సీఏలు కేవలం సంఖ్యా విశ్లేషకులు మాత్రమే కాదు, వారు ఆర్థిక వృద్ధి చోదకులు. వారు వ్యాపారాలకు మూలధనాన్ని సేకరించడానికి, ఉద్యోగాలను సృష్టించడానికి సహాయం చేస్తారు. సేకరించిన ప్రతి రూపాయి, సృష్టించ బడిన ప్రతి ఉద్యోగం కథలో సీఏ పాత్ర ఉంటుంది. మా ప్రభుత్వం సీఏల ఇన్‌పుట్‌లకు విలువ ఇస్తుంది, పాలనా నిర్ణయాలలో మేము సీఏలను సంప్రదిస్తాము. మీరు బ్యాలెన్స్ షీట్‌లను మాత్రమే ధృవీకరించరు, రాష్ట్ర ఆర్థిక వెన్నెముకను తయారు చేస్తారు. న్యూ ఏజ్ సీఏ అనేది కాలిక్యులేటర్ కంటే ఎక్కువ. నేటి సీఏలు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రపంచవ్యాప్తంగా అవగాహన, ఎఐ ఆధారిత కమ్యూనికేషన్, నైతికత కలిగి ఉండాలని సూచించారు. భారతదేశ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఫ్యాక్టరీ గుంటూరు నగరం అని, ఆశ్చర్యకరంగా గుంటూరు సిటీ- వైద్యులు, ఇంజనీర్లకంటే ఎక్కువగా సిఏలను తయారుచేస్తోంది. డాక్టర్లు, ఇంజనీర్లకంటే సిఏ చదువుతున్న 10వేలమంది విద్యార్థుల సంఖ్య ఎక్కువ. అత్యుత్తమ ప్రతిభ, అధిక ఉత్తీర్ణత శాతంతో సమున్నత లక్ష్యాలు కలిగిన చార్టర్డ్ అకౌం-టె-ంట్లు- గుంటూరుకే సొంతం. గుంటూరు నుండి గల్ఫ్, అమెరికా, ఆస్ట్రేలియా వరకు విస్తరించిన తెలుగు ఈఆలు భారతదేశం గర్వపడేలా ప్రతిభను చాటు-తున్నారు. సిఏ వృత్తిలో ప్రవేశించడం కష్టం, విస్మరించడం అసాధ్యం. సిఏ కోర్సు కష్టతరమైనది అయినప్పటికీ యువతను ఉన్నత శిఖరాల్లో నిలబెడుతుంది. వజ్రాన్ని తయారుచేయడం ఎంతకష్టమో సిఏ డిగ్రీ సాధించడం కూడా అంతే కష్టం అన్నారు. సిఏ వృత్తిపన్నులు, చట్టం, బ్యాంకింగ్, పెట్టుబడులు, సాంకేతికత, విధానం వంటి రంగాల్లో విస్తరించి ఉంది. ప్రతి బ్యాలెన్స్ షీట్ వెనుక ఒక టాలెంట్ బ్రెయిన్ ఉంటుందన్నారు. గతంలో 10 నుంచి 12శాతం వరకు వృద్ధి రేటు సాధించిన మనం, నిర్ణీత లక్ష్యాన్ని చేరుకోవడానికి భవిష్యత్తులో 15శాతం వరకు వృద్ధిరేటు- సాధించాల్సి ఉంటుంది. ఈ మహోన్నత లక్ష్యసాధనలో చార్టర్డ్ అకౌంటెంట్లు- కీలకపాత్ర వహించాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఐసిఎఐ వైస్ ప్రెసిడెంట్ డి.ప్రసన్నకుమార్, సదరన్ ఇండియా రీజనల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ ముప్పాళ్ల సుబ్బారావు, గుంటూరు బ్రాంచి చైర్మన్ ఎన్.రాజశేఖర్, సదరన్ ఇండియా చార్టర్డ్ అకౌంటెంట్స్ స్టూడెంట్స్ అసోసియేషన్ గుంటూరు బ్రాంచ్ చైర్మన్ చింతా రఘునందన్, వైస్ చైర్మన్ బి.ఝాన్సీ లక్ష్మి, కార్యదర్శి వనిమిరెడ్డి వి. నరేష్ తదితరులు

## నూతన రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్, మహిళా సంఘాలకు

# వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

### స్టీల్ బ్యాంక్, కాటమయ్య రక్షణ కవచాల పంపిణీ..



**సైదాపూర్ వెలుతురు జూలై 19:**
సైదాపూర్ మండల కేంద్రంలో విశాల పరపతి సహకార సంఘం హాల్ లో నూతన రేషన్ కార్డులు %డ% కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు చెక్కులు, స్టీల్ బ్యాంక్ %డ% కాటమయ్య రక్షణ కవచాల పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్.. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ తానజీ, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, ఇతర అధికారులు ముఖ్య నేతలు



మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 10 సంవత్సరాల నుండి మీరు రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు.. పెళ్లి అయి పిల్లలు పుట్టిన ఎన్నిసార్లు అప్లికేషన్ పెట్టినా రాలేదు కానీ ప్రజా పాలన ప్రభుత్వంలో ఇప్పుడు ఈ మండలంలో 1301 రేషన్ కార్డులు ఇస్తున్నాం.. రేషన్ కార్డులు రాని వారు అప్లయ్ చేసుకోవాలి.. పార్టీలకు అతీతంగా పేదలకు రేషన్ కార్డులు అందిస్తున్నాం.. 1795 మంది పేర్లు కొత్తగా రేషన్ కార్డులో యాడ్ అయ్యాయి మీ ఆశీర్వాదంతో ప్రజా పాలన ప్రభుత్వంలో మంత్రి గా మీ పేరు నిలబెట్టేలా చేస్తున్న హుస్నాబాద్ గౌరవాన్ని పెంచుతున్న . పెద్దలకే పరిమితం అయ్యే సన్న బియ్యం ప్రతి పేదవాడికి పంపిణీ చేస్తున్నాం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.. 500 కి గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం.. మహిళలకు ఆర్టిసి లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు.. ఆర్టీసీ బస్సులో ఎక్కడమే కాదు ఆర్టీసీ బస్సులకు మహిళా సంఘాలకు ఓనర్లు అయ్యారు. మొన్ననే ఆర్టీసీ బస్సుల కిరయాలు మహిళా సంఘాలకు చెక్కులు అందించాం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు వెంట వెంటనే ఇస్తున్నాం ఈరోజు 18 మందికి ఈ మండలానికి చెందిన



లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు ఇస్తున్నాం ఈరోజు 16 లక్షల రూపాయల విలువైన 45 సీఎంర్ఫన చెక్కులు ఇస్తున్నాం ఇక్కడ మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేస్తాం.. మీకు అవసరమైన చికిత్స మా మనిషి దగ్గరుండి చికిత్స చేయిస్తారు.. మీరందరూ ఆరోగ్యంగా ఉండేలా మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేసి హైదరాబాద్ ,వరంగల్ ,కరీంనగర్ లో అవసరమైన చికిత్స చేస్తున్నాం ఈ మండలంలో 35 సంఘాలు ఉన్నాయి.. ఇప్పుడు ఆరు మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ ఇస్తున్నాం.. అందులో 16 రకాల వస్తువులు ఉన్నాయి దానిని ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మార్చేలా మీరు కృషి చేయాలి... స్టీల్ బ్యాంక్ వినియోగం పెంచాలి. మీ గ్రామాల్లో ఏ కార్యక్రమం జరిగినా స్టీల్ బ్యాంక్ వస్తువులు వాడాలి.. ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ ఇతర వ్యాధులు వస్తున్నాయి కాలుష్యం వల్ల మన ఆరోగ్యం దెబ్బతింటుంది.. ఇందులో మూడు రకాల కిట్స్ ఉన్నాయి.. 500,400,300 రకాల కిట్స్ ఉన్నాయి ఈ మండలంలో ఉన్న కిట్స్ ద్వారా ఒకే సారి వాడితే 10500 మంది ఒకేసారి అన్నం తినవచ్చు.. చాయ్ తాగవచ్చు.. ఈ మండలంలో ప్రతి హోటల్ లో వంద గ్లాస్ లు చొప్పున ఇప్పటికే ఇచ్చాం హుస్నాబాద్ నియోజకవర్గంలో 340 హోటల్ లలో 100 చొప్పున గ్లాస్ లు ఇప్పటికే అందించాం గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేస్తున్నాం ఈ మండలంలో గత 10 సంవత్సరాల్లో ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు..ఒక్కటి కూడా నిర్మించలేదు ప్రజా పాలన ప్రభుత్వంలో ఈ మండలం మొదటి ఏడాది 585 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం...



ఇప్పటికే 385 మంది ఇల్లు ముగ్గు పోసి పనులు ప్రారంభించారు.. మీకు డబ్బులు ఇబ్బంది ఐతే మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం ఇస్తారు.. 8 ట్రాక్టర్ ల ఇసుక ఉచితంగా ఇస్తున్నాం.. రాష్ట్రం మొత్తం 600 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు ఇస్తున్నాం ఈ ఒక్క మండలంలోనే దాదాపు కోటి రూపాయలు వడ్డీలేని రుణాలు ఈరోజు మహిళలకు చెక్కులు ఇస్తున్నాం.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలు ప్రత్యేక పథకాలు తెస్తున్నాం ఈ మండలంలో ఆరు %జశ్% భవనాలు మంజూరు చేశాం.. ఇటీవల 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా విడుదల చేశాం.. నియోజకవర్గంలో ఒక గుంట భూమి కూడా వృధా ఉండదు..ఆయిల్ ఫాం,డ్రాగన్ ఫ్రూట్ ఇతర ఏ పంటలు అయినా వేయండి గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల భూసేకరణ జరుగుతుంది.. మీ పంట పొలాలకు త్వరలోనే సాగు నీరు అందిస్తున్నాం చదువుకు సంబంధించి పిల్లలను బడికి పంపకపోతే తప్పు అవుతుంది.. గురుకుల పాఠశాలల్లో మెస్ చార్జీలు పెంచాం మీ ఊర్లకు ప్రైవేట్ బస్సు రాకుండా చేసి పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తే మీ ఊరుకు 5 మంచి పనులు చేస్తా మీ గ్రామాల్లో ప్రతి ఇంట్లో ఈరోజు నుండే మునగ, నిమ్మ , జామ ,కరివేపాకు చెట్లు నాటాలి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి..

## జూబ్లీహిల్స్ గెలుపు మాదే: పిసిసి చీఫ్



**హైదరాబాద్,జూలై19( వెలుతురు):**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థిని పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయిస్తుందని అన్నారు. ఎవరు పోటీలో ఉన్నా కాంగ్రెస్ విజయం లక్ష్యంగా కృషి చేస్తామని అన్నారు. బనకచర్ల విషయంలో హరీశ్‌రావు అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ప్రజల ఆకాంక్షల మేరకే తెలంగాణలో పాలన జరుగుతోందని వివరించారు. నిత్యం విమర్శలే లక్ష్యంగా హరీష్ రావు ఎజెండాగా ఉందన్నారు. అంతకుముందు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మురళీగౌడ్, సంజయ్‌గౌడ్ పార్టీలో చేరారు. వారికి మహేశ్‌కుమార్ గౌడ్ కండువా కప్పి ఆహ్వానించారు.

## మన సంస్కృతిని కాపాడుకోవాలి

**- తెలుగు వర్సిటీ ప్రతిభా పురస్కారాల్లో మంత్రి వివేక్**



**హైదరాబాద్,జూలై19( వెలుతురు):**
మన సంస్కృతిని ను కాపాడుకోవాలని.. కల్చర్ బాగుంటేనే మంచి ఆలోచనలతో ముందుకు వెళ్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్శిటీలో 2024 ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి వివేక్ ముఖ్య అతిథిగా హాజరై.. విజేతలకు అవార్డులు ప్రదానం చేశారు. మొత్తం 12 రంగాల్లో విశేషమైన సేవలు అందించిన వారికి అవార్డులు అందజేసిన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు యూనివర్సిటీ వాళ్ళు చాలా చిన్న విషయాలను గుర్తించి అవార్డులు ఇవ్వడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం



గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. మేం వీ6 ఛానెల్ పెట్టినప్పుడు ఛానెల్ లోగో ఏది పెట్టాలని చాలా ఆలోచన చేశామని.. ఎందుకంటే ఆకర్షణీయమైన లోగో ఉంటే పబ్లిక్‌తో మంచి కనెక్టవిటీ– ఏర్పడుతుందని అన్నారు. అందుకే సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీకి మంచి లోగో తయారు చేసినందుకు లక్క నరేందర్‌కు అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. తాను ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చదువుకున్నప్పటికీ.. రాజకీయాల వల్ల తెలుగుతో అనుబంధం పెరిగిందని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వాళ్ళను ఏకం చేయడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు మంత్రి వివేక్.



# సంపాదకీయం.. మాయమవుతున్న మానవ విలువలు !

మాయమవుతున్నడమ్మా..మనిషన్న వాడు అన్న చందంగా మన సమాజాం తయారయ్యింది. హత్యలు, హత్యాచారాలు,అకృత్యాలు నిత్యకృత్యం అయ్యాయి. అమ్మాయిలు కనిపిస్తే అ÷-యాచారం చేసి చంపేస్తున్నారు. కాలేజీలకు వెళ్లాలంటేనే భయంకర పరిస్థితులు ఉన్నాయి. తోటి విద్యార్థి లేదా పాఠాలు చెప్పే టీచర్లు ఎవరు కాటేస్తారో తెలియని పరిస్థితి ఉంది. అత్యాచారంతో పాటు ఏకంగా హత్యలు చేసేస్తు న్నారు. ప్రతిఘటించినా కిరాతకంగా చంపేస్తున్నారు. మృగాళ్ల రాక్షసప్రవృత్తి మితిమీరి పోతోంది. భర్తలను చంపే భార్యు..భార్యలను చంపే భర్తలు..ప్రేమ పేరుతో చంపే కుర్రాళ్లు..ఒంటరిగా వెళ్ళిన అమ్మాయిని కాపుకాసి ఎత్తుకెళ్లి హత్యాచారం చేయడం వంటివన్నీ నిత్యం చూస్తున్నాం. ఉపాధ్యాయ విద్యార్థిని పట్ల ఓ అధ్యాపకుడే వేధింపులకు పాల్పడితే..; కళాశాలకు వెళ్లిన విద్యార్థిని విగతజీవిగా తుప్పల్లో పడి ఉంటే ... మహిళలకు ఇంకేం భద్రత ఉన్నట్లు... భర్తలను వదించుకునే భార్యల క్రమసంఖ్య పెరుగు తోంది. ప్రియుడి మోజుల చంపేవారు కొందరు....ప్రియురాలి కోసం భార్యలను వదిలించుకునే వారు మరికొందరు... ఆస్తుల పంచాయితీల్లో అన్నాతమ్ములమనే భావన పోతోంది. అన్నను తమ్ముడు చంపడమో..తమ్ముడిని అన్నను చంపడమో మామూలు విషయం అయ్యింది. మద్యానికి బానిసలై తల్లిదండ్రులను కడతేరుస్తున్నారు. తల్లులను, తండ్రులను కడతేర్చడానికి వెనకాడడం లేదు. ఇలా దేశంలో ఎక్కడ చూసినా రోజుకు దజన్ల కొద్దీ సంఘటనలు వినాల్సి వస్తోంది. పోలీసులు అన్నా..జైలు అన్నా భయం లేకుండా పోతోంది. కొన్ని రోజులు జైలుకు వెళ్లి వద్దాంలే అన్న ధోరణి కనిపిస్తోంది. జైలుకు వెళతామన్న జ్ఞానం లేకుండా కడతేరు స్తున్నారు. ఇక అత్యార ఘటనలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఇటీవల హైదరాబాద్‌లో ఓ కూతరు ప్రియుడితో కలసి తల్లిని హత్య చేయించింది. వరంగల్‌లో ప్రియురాలు మోజులో పడి భార్యను నిర్లక్ష్యం చేయడంతో ఇటీవల ఓ డెంటిస్ట్ ఆత్మహ్త్యయ చేసుకుంది. ఇలా ఒకటనికాదు..వందలకొద్దీ అనేక ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. సమాజంలో పడిపోతున్న విలువలు, పెరుగుతున్న విష సంస్కృతికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. కోల్‌కతాలో వరుస హత్యాచార ఘటనలు..ఆందోళన కలిగించాయి. కోల్‌కత్తా లాకాలేజీ విద్యార్థినిపై సహ విద్యార్థుల అత్యాచారం,ఐఐఎం విద్యార్థినిపై కళాశాల హాస్టల్లోనే అఘాయిత్యం జరిగాయి. బెంగాల్‌లో అధికార పార్టీకి చెందిన విద్యార్థి సంఘం నాయకులు ఈ దుర్మార్గం వెనుక ఉన్నారని వార్తలు వచ్చాయి. గతేడాది ఆగస్టు 9వ తేదీన కోల్‌కతాలోని ఆర్‌జి కర్ హాస్పటల్లో జూనియర్ డాక్టర్ అత్యాచారానికి, హత్యకు గురి కావడం దేశవ్యాప్త ఆందోళనలకు దారి తీసింది. జాతీయ నేర నివారణ విభాగం గణాంకాల ప్రకారం.. దేశంలో రోజుకు 86 అత్యాచారాలు నమోదవుతున్నాయి. ఇందులో 90 శాతం దారుణాలు తెలిసిన వ్యక్తుల ద్వారానే జరుగు తుండడం గమనార్హం. బాధితుల్లో 10 శాతం మంది 18ఏళ్ల లోపు వారు కాగా, 66శాతం మంది 18-30 ఏళ్ల లోపువారు. దేశంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న హత్యాచార ఘటనలు ఆందోళన కలిగిస్తున్నారు. దేశంలో,రాష్ట్రంలో విద్యార్థినులపై జరుగుతున్న దారుణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సామాజికంగా, శాంతిభద్రతల పరంగా మన వెనుక బాటుతనాన్ని, పాలకుల నిర్లక్ష్య, నిర్లిప్త ధోరణులను ఎత్తి చూపుతు న్నాయి. చదువుకునే చోట విద్యార్థినులకు తగిన భద్రత కరువైన సంఘటనలు ఇటీవల అనేకం వెలుగు చూశాయి. విద్యా నైపుణ్యాలను అందించి, వికాసానికి తోడ్పాడాల్సిన విద్యాలయ ప్రాంగణాలు కూడా అమ్మాయిల పట్ల అభద్రతా వలయాలుగా మారటం విచారకరం. ఒడిషాలో బిఇడి విద్యార్థిని ... తనపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న అధ్యాపకుడి మీద ఫిర్యాదు చేసినా యాజమాన్యం పట్టించుకోకపోవడం దారుణం. బాధితురాలి ఆవేదనపై సంబంధిత అధికారులు, పోలీసులు తగు విధంగా స్పందించనప్పుడు - అది వేధించేవాడికి మరింత బలమవుతుంది. ధైర్యాన్ని కూడగట్టుకొని ఫిర్యాదు చేసిన బాధితురాలి ఆత్మస్థయిరాన్ని దెబ్బ తీస్తుంది.ఈ దుస్థితే భవిష్యత్తు లో ఉపాధ్యాయినిగా ఎదగాల్సిన విద్యార్థిని బలన్మరణానికి దారి తీసింది. ఫిర్యాదు చేసినప్పుడు స్పందించని కళాశాల యాజమాన్యంపైనా, అధికారుల పైనా ఒడిశాలో పెద్దఎత్తున నిరసన వ్యక్తమవు తోంది. విద్యార్థి సంఘాలు గురువారం రాష్ట్ర బంద్ పాటించాయి. కడప జిల్లా పొద్దుటూరుకు చెందిన ఇంటర్ విద్యార్థిని కళాశాలకు వెళ్లి, గండికోటలో అనుమానాస్పద స్థితిలో విగతజీవిగా కనిపించింది. ఏం జరిగిందో పోలీసు దర్యాప్తులో తేలాల్సి ఉంది. కొద్ది రోజుల క్రితం కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో పారా మెడికల్ విద్యార్థినులు... తమను ల్యాబ్ అసిస్టెంటు, మరో ముగ్గురు సిబ్బంది లైంగిక వేధింపులకు గురి చేస్తున్నట్లు- ఫిర్యాదు చేశారు. ఏలూరులోని స్పోర్ట్స్ అథారిటీ- ఆఫ్ ఇండియా కేంద్రంలో క్రీడాకారిణుల పట్ల కోచ్‌లు లైంగిక వేధింపులకు పాల్పడినట్టు- గత నెలలో వచ్చిన వార్తలు సంచలనం కలిగించాయి. చదువుకున్న చోట, శిక్షణ పొందుతున్న చోట విద్యార్థినులకు రక్షణ లేకపోవటం అత్యంత విచారకరం. తమ మాట వినకుంటే భవిష్యత్తుకు నష్టం కలిగి స్తామన్న బెదిరింపులతో కొంతమంది శిక్షకులు, అధ్యాపకులు, సిబ్బంది వికృత చేష్టలకు పాల్పడడం నిత్య కృత్యంగా మారుతోంది. ఇలాంటి వాటిపై కొద్దిపాటి సమాచారం తమ దృష్టికి వచ్చినా యాజమాన్యాలూ, అధికారులూ తక్షణ చర్యలు తీసుకోవాలి. ఏ పేరుతో ఆలస్యం చేసినా అది దుర్మార్గుల దుశ్చేష్టలకు ఊతమిచ్చినట్టే అవుతుంది. అలాగే, నేర నిరూపణ చేయటంలోనూ పోలీసు యంత్రాంగం తరచూ విఫలమ వుతోంది. సంచలనం కలిగించిన ఆయేషా, రిషితేశ్వరి ఉదంతాలు రెంటిలోనూ నిందితులకు శిక్ష పడలేదు. దర్యాప్తులో చోటు- చేసుకునే వైఫల్యాలు కూడా నేర ప్రవర్తకులకు పరోక్ష ధైర్యాన్నిస్తాయి. ఈ విష సంస్కృతికి అడ్డుకట్ట వేయాలంటే కఠిన శిక్షలు విధాల్సిందే. మరణశిక్షలకు సైతం వెనకాడరాదు. అలాగే చిన్నిప్పటి నుంచే విలువలతో కూడా పాఠ్యాం శాలు బోధించాలి. మన కుటంబ వ్యవస్థ గురించి బోధనలు జరగాలి. హితోపదేశాలకు సంబంధించిన పాఠాలు చెప్పాలి. మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్లుగా మన పాఠ్యాంశాలను మార్చుకోవాల్సి ఉంది. ఉరుకులు పరుగుల జీవితంలో పిల్లల నడవడిని తల్లదండ్రులు పట్టించుకోవడం లేదు. మళ్లీ మన విద్యావిధానం, విలువలు, సంస్కృతి తదితర అంశాలనో బోధనగా చేర్చి మార్పునకు కృషిచేయాల్సి ఉంది. సమజాంలో టీచర్లు ముందుగా మారాలి. రాజకీయ నాయకులు, మేధావులు ఉత్తమ విద్యావిధానం కోసం పాటుపడాలి. అప్పుడే కొంతయినా మార్పు రాగలదు.

# 42% రిజర్వేషన్లో ఎంబీసీలకు రాజకీయ వాటా.. ఎంత...?

భారత రాజ్యాంగం అందరికీ సమానత్వం, సామాజిక న్యాయం, ప్రాతినిధ్యం అనే గొప్ప విలువలను హామీ ఇస్తుంది. కానీ ఈ హామీలు భౌతికంగా, రాజకీయంగా ప్రతిఫలించేది ఎక్కడ..? ఒకటి కాదు, రెండు కాదు - కొన్ని వర్గాలకు మాత్రమే ఈ రాజ్యాంగ హక్కులు పూర్తిగా వర్తిస్తున్నాయి. వారు రాజకీయ నిర్ణయాలలో భాగస్వాములు అవుతున్నారు, పాలనా వ్యవస్థలో శక్తివంతమైన స్థానాలను అధిష్టిస్తున్నారు. కుహనా మేధావులు, అగ్రవర్ణ ప్రయోజనాలకే సాగదీతగా వ్యవహరిస్తూ, బీసీల రాజకీయ హక్కులపై వ్యతిరేకంగా మాట్లాడుతున్న తీరును గమనించాల్సిన అవసరం ఉంది. ప్రజాస్వామ్యంలో ప్రతి వర్గానికీ న్యాయమైన ప్రాతినిధ్యం లభించాలి. కానీ ఇప్పటికీ కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ వంటి పెద్ద పార్టీలు, కొన్నిచోట్ల కమ్యూనిస్టు పార్టీలు కూడా బీసీలలోని కొన్ని వర్గాలకే టికెట్లు ఇచ్చి మిగతా సామాజికంగా పిండి పెడుతున్న ఎంబీసీలను నిర్లక్ష్యం చేస్తున్న తీరును స్పష్టంగా చూడవచ్చు. పార్టీలు గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థులకే టికెట్లు ఇస్తామంటూ, నిజానికి తమ కులానికి చెందిన వారికే అవకాశాలు కేటాయిస్తున్నారు. కొంతమంది మేధావులు 'నిజాయితీ' పేరుతో, బీసీల వర్గీకరణను అవమానంగా అభివర్ణిస్తూ, ఎంబీసీల సమర్థతను నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇది వాస్తవానికి సామాజిక న్యాయాన్ని వెనక్కి నెట్టే చర్య. ముఖ్యంగా మోటాదిగా చూస్తే, రాజకీయాల్లో ఎంబీసీలకు అవకాశాల కల్పన చాలా తక్కువ స్థాయిలో ఉంది.

ఇది కేవలం ఒక పార్టీ సమస్య మాత్రమే కాదు. అగ్రవర్ణాలు ఆధిపత్యం చలాయిస్తున్న పార్టీలన్నింటిలోనూ ఇది ఒక రాజకీయ వ్యూహంగా మారింది. బీసీ ఓటర్లను మూటగట్టుకునే ప్రయత్నం చేస్తూ, బీసీ నాయకత్వాన్ని ముందుకు తేవడంలో అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. దీని వల్ల రాజకీయాల్లో బీసీల నైజ స్థానం మరింత వెనుకపడుతోంది. ముఖ్యంగా ఎంబీసీలు ఇంకా నిధులు, తగిన మార్గదర్శనం లేక రాజకీయాల్లోకి రావడానికి అవకాశాలు లేక బాధపడుతున్నారు.

ఈ పరిస్థితిని మార్చేందుకు బీసీ సామాజిక సమాఖ్యలు, యువత స్పష్టమైన వాక్చాతుర్యంతో, సమాచారం ఆధారంగా పార్టీలను నిలదీయాల్సిన అవసరం ఉంది. ప్రతినిధిత్వం అనేది బలహీన వర్గాల్లోనూ వాస్తవ సామర్థ్యం ఉన్నవారికి రావాలి. గెలిచే అవకాశం పేరుతో కేవలం ఒకే వర్గాన్ని ప్రోత్సహించడం వాస్తవానికి ప్రజాస్వామ్య విలువలకు తూటా పెట్టే చర్య. పార్టీలు 'బీసీ' అన్న ఒకటే పదాన్ని వినిపిస్తున్నప్పటికీ, బీసీ వర్గాల్లోని అంతర్లీన అసమానతలు గుర్తించి, ప్రతి వర్గానికి న్యాయం చేసే విధంగా ప్రాతినిధ్యాన్ని విస్తరించాలి. అప్పుడే నిజమైన సమానత్వం నెలకొంటుంది.

ముఖ్యంగా మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాస్ (ఎంబీసీలు) మాత్రం - తమ ఓట్లతో అధికారాన్ని అందిస్తూనే - ఆ అధికారంలో భాగస్వామ్యం లేకుండా, అంచున నిలబడి చూడాల్సిన పరిస్థితిలో ఉన్నారు. వారు గళం వినిపించే స్థలాల్లో లేకపోవడం, విధానాల రూపకల్పనలో వారికి చోటు లేకపోవడం రాజ్యాంగ నైతికతను ప్రశ్నించే పరిస్థితిని కలిగిస్తుంది.ఓటు వేయడంలో సమానత్వం ఉండొచ్చు, కానీ పాలనలో భాగస్వామ్యంలో అసమానత పెరిగితే అది రాజ్యాంగం మూల్యాల పట్ల నిందే కాక, సమాజం పట్ల కూడా అన్యాయం. ఈ అసమానతలు ఎప్పటివైనా సరే, ఇప్పుడు వాటిని గుర్తించి సరిచేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే కాదు - ప్రజాస్వామ్యాన్ని నమ్మే ప్రతీ పౌరుడిది కూడా.

ఎంబీసీ పరిధిలోని కులాలు - ఎవరు వీరు?

తెలంగాణ రాష్ట్రంలో ఎంబీసీల్లో అనేక కులాలు ఉన్నాయి. ముఖ్యంగా: అగ్నికుల క్షత్రియ, పల్లి, వాడబలిజ, బేస్త, జాలరి, గంగవర్, గంగపుత్ర, గూండ్ల, వన్నెకాపు, వన్నెరెడ్డి, పల్లికాపు, పల్లిరెడ్డి, గంగిరెద్దులవారు, బహురుపి, జంగం, గురవ, కురబ, భట్రాజు, వత్తమి, నాయీబ్రాహ్మణ, నెయ్యాల, పట్టపు, బాల సంతు, బుడబుక్కల, రజక (చాకలి, వన్నార్), దాసరి, దూదేకుల, అనేక కులాలు ఉన్నాయి. ఇవన్నీ వృత్తి ఆధారిత సామాజిక వర్గాలు. వీరు సాధారణంగా సామాజిక గౌరవం లేని, రాజకీయ ప్రాతినిధ్యం లేని జీవితం గడుపుతున్నారు.తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ ప్రకటించినప్పటికీ, ఆ మొత్తం ఎలా విభజించబడుతోంది అన్న అంశంలో మాత్రం ఇప్పటికీ స్పష్టత లేదు. ముఖ్యంగా సామాజికంగా, రాజకీయంగా ముందు నిలిచిన కులాలకుమున్నూరు కాపు, గౌడ, యాదవ, ముదిరాజు,కొన్ని కులాలు ఆర్థికంగా ఎదిగిన వారు అధికారాన్ని అందిపుచ్చుకుంటున్నారు. వారికి రాజకీయ ప్రాతినిధ్యం మరింతగా లభిస్తోంది. వీరు ప్రభుత్వ పదవుల్లో, పార్టీ టికెట్లలో, నామినేషన్ పదవుల్లో ఎక్కువగా కనిపిస్తున్నారన్నది




గోచరమవుతోంది.అయితే అదే సమయంలో, అత్యంత వెనుకబడిన వర్గాలు (ఎంబీసీలు - Most Backward Classes) పూర్తిగా పక్కన పెట్టబడిన దృశ్యం కనిపిస్తోంది. వారిలోని అనేక కులాల పేరు ప్రజలకు కూడా తెలియని స్థాయిలో ప్రచారాభావం ఉంది. అసెంబ్లీకి ఒక్కరు గానీ, స్థానిక సంస్థలకైనా వార్డు మెంబర్ స్థాయిలో గానీ ఎన్నుకోబడిన వారు చాలా అరుదు.ఇది యథార్థంగా చూస్తే ఘోరమైన అసమానత. ఎందుకంటే చాలా నియోజకవర్గాల్లో ఎంబీసీ వర్గాలకు చెందిన ఓటు శాతం 30% ను దాటుతోంది. అంటే ప్రజాస్వామ్యంలో వారు కీలక ఓటు బ్యాంక్. అయినప్పటికీ, అసెంబ్లీ ప్రాతినిధ్యం వారి వాటా కేవలం 5% లోపే ఉంది. ఇది రాజకీయ అసమానత మాత్రమే కాదుసామాజిక అన్యాయాన్ని, ప్రాతినిధ్య లోపాన్ని ప్రతిబింబిస్తుంది.

ఈ పరిస్థితి నిరంతరం కొనసాగితే, అసలైన వెనుకబడిన వర్గాలకు రాజకీయంగా ఎదగే అవకాశం లేకుండాపోతుంది. కేవలం క్రమంగా బలమైన కులాల ఆధిపత్యమే బలపడుతుంది. అందువల్ల బీసీ రిజర్వేషన్లను పునఃపరిశీలించి, ఎంబీసీలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. వీరి జనాభా ఆధారంగా రాజకీయ పార్టీల్లోనూ, ప్రభుత్వ స్థాయిలోనూ న్యాయం చేయాలంటే, ఎంబీసీ వర్గీకరణ తప్పనిసరి.రాజకీయ దోపిడీ - ఓటు కావాలి, నాయకత్వం వద్దుప్రతి ఎన్నికలప్పుడు అన్ని రాజకీయ పార్టీలూ ఓటర్లను ఆకర్షించేందుకు విస్తృతంగా ప్రచారం చేస్తాయి. ముఖ్యంగా ఎంబీసీ ( మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్) వర్గానికి చెందిన ఓటర్లను ఆకర్షించేందుకు మానసిక గౌరవానికి పదులు కట్టిన మాటలతో ముందుకొస్తారు. ఎంబీసీల త్యాగాలు, వారి సామాజిక పాత్ర గురించి సభల్లో పొగడ్తలు కురిపిస్తారు. కానీ ఆ మాటలు ఎన్నికల అనంతరం అసలు విలువలేని వాగ్దానాలుగా మిగులుతాయి. ఎంబీసీల ఓట్లు ఎంతో కీలకమైనవిగా చూస్తూ వారిని వేదికలపై "పథకాలకు లబ్దిదారులు", "పార్టీకి నమ్మకస్థులు", "మద్దతుదారులు" అని ప్రస్తావించినా, నాయకత్వ స్థాయికి వస్తే మాత్రం వారికి తలుపులు మూసేస్తారు. పార్టీ టికెట్ల పంపిణీలో ఎంబీసీ వర్గానికి 2% లోపే అవకాశాలు దక్కడం దురదృష్టకరం. ఈ వర్గానికి చెందిన వారు అసెంబ్లీలోకి ప్రవేశించే అవకాశం ఇంకా తక్కువ. ఇది ఓటుకు గౌరవం ఇస్తామన్న రాజకీయం, నాయకత్వానికి దూరంగా ఉంచే వ్యవస్థతత్వం మధ్య గల ద్వంద్వ వైఖరిని బలంగా తెలియజేస్తుంది.ఎంబీసీల శాతం రాష్ట్రాల వారీగా చూస్తే 30% పైగా ఉన్నట్టు అనేక కమిషన్లు నివేదికలు చెబుతున్నాయి. అయినప్పటికీ ఈ సామాజిక వర్గం నాయకత్వ స్థాయిలో పట్టుదలగా నిలబడే పరిస్థితి లేదు. కొందరు నాయకులు ఉన్నా, వారు స్వతంత్రంగా ఎదగలేదు. ఉన్న పార్టీలు వారిని తమ అవసరానికి తగిన విధంగా మాత్రమే ప్రొజెక్ట్ చేశాయి.ఎంబీసీల రాజకీయంగా ఎదుగుదల కోసం నలుగురు నాయకులు దృఢంగా నిలబడే సమయం వచ్చింది. ఓటుతో పాటు నాయకత్వ హక్కు కోరే పోరాటం అవసరం. పార్టీలు ఎంబీసీ వర్గానికి ఎంతమంది నేతలను టికెట్లు ఇచ్చాయో, ఎంతమంది గెలిచారో, ఎంతమంది మంత్రులుగా ఉన్నారో ప్రజలు గమనించాలి. మాటలు కాక, మానదండంగా గణాంకాల మీద ఆధారపడాలి. ఒక్కొక్కసారి రాజకీయ పార్టీలు ఎంబీసీలను ఇతర పెద్ద సామాజిక వర్గాలకు అనుబంధంగా చూపే ప్రయత్నం చేస్తుంటాయి. ఇది వారు స్వతంత్ర రాజకీయ శక్తిగా ఎదగకుండా అడ్డుపడే కుట్ర. ఈ పరిస్థితిని మార్చాలంటే ఎంబీసీలు తమ ఓటును శక్తిగా వినియోగించాలి. వాగ్దానాలకే కాక, తమ వర్గానికి నాయకత్వ అవకాశాలు కల్పించే పార్టీల వైపు మొగ్గు చూపాలి.ప్రజాస్వామ్యంలో ఓటు మాత్రమే కాక, నాయకత్వం కూడా ప్రాతినిధ్యం దక్కాలి. ఎంబీసీలు తాము ఓటు వేస్తున్న పార్టీ తమ సామాజిక వర్గానికి నాయకత్వాన్ని ఇవ్వాలనే నిబద్ధతతో ఉన్నదా అనే విషయాన్ని పరిశీలించాలి. లేకపోతే ఇది ఓటు దోపిడీ తప్ప ఇంకేమీ కాదు.

ఎంబీసీలకు (మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసులు) చెందిన వ్యక్తుల ఆర్థిక స్థితి సాధారణంగా బలహీనంగా ఉండటం వల్ల వారు రాజకీయ రంగంలోకి ప్రవేశించేందుకు గానీ, ఎన్నికల్లో స్వయంగా అభ్యర్థులుగా పోటీ చేయాలనే ఆలోచనకు గానీ ధైర్యం చేయలేకపోతున్నారు. ఎన్నికల ఖర్చులు రోజురోజుకూ పెరుగుతున్న పరిస్థితుల్లో, ఒక సాధారణ మధ్య తరగతి వ్యక్తికే ఎన్నికల్లో పోటీ చేయడం కష్టంగా మారింది. అలాంటప్పుడు రోజువారీ ఉపాధిపైనే ఆధారపడి జీవిస్తున్న ఎంబీసీ వర్గాల ప్రజలు రాజకీయ ప్రచారం, ప్రచార సామగ్రి, మానవ వనరులు, మానసిక ధైర్యం all కలిపి కూడబెట్టే పరిస్థితిలో లేరు. ఈ వర్గం నుండి వచ్చిన నాయకులు చాలా తక్కువ సంఖ్యలో ఉండటానికి ఇదే ప్రధాన కారణం.అలాగే, రాజకీయ పార్టీలూ సామాజికంగా, ఆర్థికంగా బలమైన వర్గాలనే ఎక్కువగా ప్రాధాన్యమిస్తాయి. ఎంబీసీలు తమ సామాజిక శక్తిని సమీకరించుకునే అవకాశాలు లేకపోవడం వల్లు ఓటర్లుగా గొప్ప శక్తిగా ఉన్నప్పటికీనాయకత్వ స్థాయి. స్వయం ప్రేరణతో అయినా లేదా సామూహికంగా అయినా ఎన్నికల్లో పోటీ చేయాలంటే ప్రాథమికంగా ఆర్థిక స్వావలంబన అవసరం. ఇది లేకపోతే సామాజిక న్యాయం అనే ఆశయం ఉన్నా కూడాలవారు రాజకీయంగా ముందుకు రావడం కష్టమే. అందువల్ల ఎంబీసీల రాజకీయ హక్కులు నిశ్శబ్దంగా అణిచివేయబడుతున్నాయని చెప్పవచ్చు.రాజకీయ శిక్షణ లేకపోవడం, మెంటార్‌షిప్ లేకపోవడం.కులవ్యవస్థలో తక్కువ స్థానం కారణంగా పార్టీల లోపల పోటీకి అవకాశాలు రావడంలేదు. ఎంబీసీలు సమష్టిగా ఒకదిగువ లేకపోవడం, విభిన్నత వల్ల రాజకీయంగా సమీకృత ఒత్తిడి తక్కువ.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను A, B, C, D కేటగిరీలుగా విభజించి ప్రతి వర్గానికి తగిన ప్రాతినిధ్యం కల్పించాలనే యోచనతో ఉంది. ఇది సూత్రప్రాయంగా మంచిదే అయినా, అమలులో స్పష్టత లేకపోతే అదే పాత పరిస్థితి కొనసాగుతుంది. ప్రత్యేకంగా ఎంబీసీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి.ఎంబీసీ అభ్యర్థులకు ఎన్నికల ఖర్చులపై ప్రోత్సాహక నిధులు ఇవ్వాలి.

యువతకు నాయకత్వ శిక్షణ, ప్రజాస్వామ్య అవగాహనపై శిక్షణ శిబిరాలు నిర్వహించాలి. ప్రభుత్వ, రాజకీయ పార్టీలు ఎంబీసీలకు బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలి.

ప్రజాస్వామ్యంలో ఓటు ఓ హక్కు. కానీ ఆ హక్కు ద్వారా మార్పు రావాలంటే ప్రాతినిధ్యం అవసరం. ఓటు వేసే హక్కు ఒకటి అయితే, నోటు తీయగలిగే, నిర్ణయాలు తీసుకోగలిగే స్థాయికి చేరుకోవడం మరో ముఖ్యమైన అంశం. నేటి సామాజిక రాజకీయ ప్రజాస్వామ్యంలో బీసీలు, ముఖ్యంగా ఎంబీసీల విషయంలో అత్యంత కీలకం.బీసీలకు 42% జనాభా ఉన్నా, ఆ మొత్తానికి సరిపోయే రాజకీయ ప్రాతినిధ్యం లేదు. ఓటు వేయడంలో ముందు వరుసలో ఉన్నా, శాసనసభల్లో, శాసన మండలిలో, పార్లమెంటులో వారికి చోటు ఉండకపోవడం అన్యాయమే. అసలు ఓటు ఇచ్చే సామర్థ్యం ఉన్నవాళ్లే, ఆ ఓటు ప్రభావాన్ని సమర్థవంతంగా వాడుకునే స్థాయికి రావాలంటే నాయకత్వ ప్రాతినిధ్యం తప్పనిసరి.42% రిజర్వేషన్ అంటే కేవలం బీసీలకు ఓటు బ్యాంక్‌గా చూపించడమే కాదు. ఆలోపల ఉన్న వర్గాలైన A, B, C, D గ్రూపులకు స్పష్టమైన పాలిటికల్ వాయిస్ రావాలి. ముఖ్యంగా ఎంబీసీ (మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్) వర్గాలకు కనీసం 20% ప్రాతినిధ్యం రాజకీయ స్థాయిలో కలిగినప్పుడే ఆ రిజర్వేషన్ సార్థకమవుతుంది. లేకపోతే ఇది మరో "గణాంకాల న్యాయం - వాస్తవ దోపిడీ"గానే మిగిలిపోతుంది.ప్రతినిధిత్వం లేకపోతే వారి సమస్యలు ఎవరూ వినరు. ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఉండవచ్చు. కానీ పాలసీలు రూపొందించే స్థాయిలో, శాసనాలు మంజూరు చేసే స్థాయిలో ఎంబీసీ వర్గాలు లేకపోతే, వారి బతుకుల్లో అసలు మార్పు ఎలా వస్తుంది?ప్రజాస్వామ్యంలో మార్పు కేవలం ఓటుతో రాదు. మార్పు ఆ ఓటు దిశను నిర్ణయించే నాయకత్వం ద్వారా వస్తుంది. ఆ నాయకత్వం లోయలకు, శ్రేణులకు పరిమితం కాకుండా, సమాజంలోని అన్ని వర్గాలకు పరస్పర న్యాయంగా ఉండాలి. ముఖ్యంగా ఎంబీసీలకు రాజకీయ శక్తి సాధించేందుకు పార్టీలు సరైన అవకాశాలు ఇవ్వాలి.ప్రజాస్వామ్యంలో "ఓటు"ను ఆశించే ప్రతీ పార్టీ, "ప్రాతినిధ్యం"నూ హామీ ఇవ్వాలి. అభ్యర్థులను ఎంపిక చేసే సమయంలో, మంత్రి పదవులు కేటాయించే సమయంలో, పాలసీ నిర్ణయాలలో భాగస్వామ్యం కల్పించే సమయంలో ఎంబీసీ వర్గాలు పక్కన పడేయడాన్ని ఆపాలి. అప్పుడే ప్రజాస్వామ్య విలువలు బలపడతాయి.నేటి తరానికి నాయకత్వాన్ని పెంపొందించే శిక్షణలు, అవకాశాలూ ఇవ్వాలి. బీసీ విద్యార్థులు, యువత రాజకీయాలలోకి రావాలనే ఆసక్తి చూపేలా చేయాలి. ప్రాథమిక స్థాయిలో నుంచే వారిని ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దే విధంగా ప్రభుత్వం, రాజకీయ పార్టీలు పనిచేయాలి. ప్రతినిధిత్వమే నాయకత్వ సమానత్వానికి మార్గం. అది ఎంబీసీలలోనూ వికసించాలంటే ఇప్పుడే చర్చలు అవసరం. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యాన్ని మనం చూడగలుగుతాం.



మన్నారం నాగరాజు


## దండు మైలారం గ్రామంలో
# త్రాగు నీటి సమస్య తీర్చాలి
**- ఖాళీ బిందెలతో మహిళల నిరసన**



**ఇబ్రహీంపట్నం వెలుతురు జులై 19:**
ఇబ్రహీంపట్నం మండలం దండు మైలారం గ్రామంలో గత పది రోజుల నుండి త్రాగునీరు సక్రమంగా సరఫరా లేక పోవటంతో త్రాగునీరులేక దండుమైలారం ప్రజలు నాన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అధికారులకు చెప్పిన పట్టించు కోవడం లేదు అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు గ్రామంలో ఉన్న నాయకులు కూడా ఎవ్వరూ పట్టించుకోవడంలేదు అన్నారు వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి త్రాగు నీరు సక్రమంగా సరఫరా చేసి త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# గీత వృత్తిలో ఈ మరణాలు ఏ పేపర్లకు ఏ టివిలకు కనిపించవు?
**- అంబాల నారాయణ గౌడ్ గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు**





**హైదరాబాద్ వెలుతురు జూలై 19:**
గీత వృత్తిలో ప్రమాద బారిన పడి మరణించిన వారు 130 మంది గీత వృత్తిలో ప్రమాద బారిన పడిన శాశ్వత వికాలంగులు 120 మంది ఏ పని చేయలేరు లేవలేరు గీత వృత్తిలో ప్రమాద బాధితులు 460 మంది ఇది మూడు సంవత్సరాల కాలంలో 710 గీత వృత్తిదారులు వృత్తిలో ప్రమాద బారిన పడినవారు. వీరికి ధారాళమైన పదమూడు కోట్ల ప్రమాద ఎక్స్గ్రేషియో నేటికి పెండింగ్ లో ఉంది. శనివారం రోజున కరీంనగర్ లో జరిగిన గీత వృత్తి ప్రమాద మరణం పిట్టల్లా రాలిపోతున్న గీతన్నలు దుర్భర జీవితాలు గడుపుతున్న కుటుంబాలు కులవృత్తులను పట్టించుకోని ప్రభుత్వాలు ఇంకెంతకాలం ఈ మరణాలు రాకెట్ యుగములో కూడా మార్పు చెందని కులవృత్తులు.

# అట్టహాసంగా బోనాల పండుగ







**వెలుతురు నారాయణఖేడ్ జూలై 19 :**
తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రాముఖ్యమైన బోనాల పండుగను నారాయణఖేడ్ పట్టణంలోని విజేత హై స్కూల్లో శనివారం విద్యార్థులు, టీచర్లు కలిసి అట్టహాసంగా నిర్వహించారు. పిల్లల్లో సంస్కృతి సాంప్రదాయాల పట్ల ఆసక్తి పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని అమ్మవారికి బోనాలు సమర్పించడం తెలంగాణ సంస్కృతి, హిందూ సనాతన సంస్కృతి సాంప్రదాయాలను చిన్నపిల్లలకు తెలియజేసేలా స్కూల్ విద్యార్థులకు అమ్మవారి సాంప్రదాయ దుస్తులను ధరించి వేపాకులతో మట్టి కుండలో బోనం వండి నైవేద్యం సమర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా బోనాల పండుగ

**వెలుతురు నారాయణఖేడ్ జూలై 19 :**



తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రాముఖ్యమైన బోనాల పండుగను నారాయణఖేడ్ పట్టణంలోని అంకుర్ స్కూల్లో శనివారం స్టూడెంట్స్, టీచర్లు కలిసి అట్టహాసంగా నిర్వహించారు. ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని అమ్మవారికి బోనాలు సమర్పించడం తెలంగాణ సంస్కృతి. హిందూ సనాతన సంస్కృతి సాంప్రదాయాలను చిన్నపిల్లలకు తెలియజేసేలా స్కూల్ స్టూడెంట్స్ కి అమ్మవారి సాంప్రదాయ దుస్తులను ధరించి వేపాకులతో మట్టి కుండలో బోనం వండి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా స్టూడెంట్స్ చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ బ్యాక్ డ్రాప్ డాన్సులు అందించాయి. పిల్లల్లో సంస్కృతి సాంప్రదాయాల పట్ల ఆసక్తి పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ సుస్మిత స్కూల్స్ స్టాఫ్ తెలిపారు.



## లింగంపల్లి గేట్ వద్ద నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల
# లబ్ధిదారులకు సర్టిఫికెట్ ఇవ్వాలి

**- ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి**
**- తెలుగుదేశం పార్టీ మంచాల మండలం అధ్యక్షుడు కొంగర వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పగడాల ఆనంద్ యాదవ్**



**మంచాల వెలుతురు జులై 19:**
మంచాల మండలం కేంద్రంలో లింగం పల్లిగేట్ వద్ద నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు సర్టిఫికెట్ ఇవ్వాలి అని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ మంచాల మండలం అధ్యక్షుడు కొంగర వెంకట్ రెడ్డి, ప్రధానకార్యదర్శి పగడాల ఆనంద్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీనాయకులతో కలిసి మంచాల మండలం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ మహమ్మద్ఆర్షాధ్ కు వినతిపత్రం సమర్పించారు, ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ లింగంపల్లిగేట్ వద్ద డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఎనిమిదిఎడ్లు అవుతుంది గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపికచేసింది కానీ సర్టిఫికెట్ ఇవ్వలేదు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఆందోళన చేశారు వెంటనే స్పందించిన స్థానిక ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తప్పకుండా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు న్యాయం చేస్తాను అని చెప్పి నెలలుగడుస్తున్న పట్టించుకునే నాథుడేలేరు అన్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి లింగంపల్లిగేట్ వద్ద నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పనులు పూర్తిస్థాయిలో చేసి అన్ని విధలమౌలికవసతులు కల్పించి లబ్ధిదారులకు పంపిణీ చేయాలి అలాగే అర్హులైనవారందరికీ రేషన్ కార్డులు మంజూరుచేయాలి ఇందిరమ్మ ఇండ్లస్థలాలు ఇందిరమ్మఇండ్లు అర్హులైనవృద్దులకు, వితంతులకు, వికలాంగులకు పింఛన్లు మంజూరు చేయాలి రైతులు రెవెన్యూ సదస్సులో పెట్టుకున్న దరఖాస్తుల సమస్యలు పరిష్కరించాలి లావని పట్టభూములో సాగుచేసుకొని జీవనం సాగిస్తున్న రైతులకు భూభారతి అన్ లైన్లో పొందిపర్చి పాస్ బుక్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు వంగల కృష్ణ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకుడు చింతకింది చక్రపని ముదిరాజ్ జక్క రాంరెడ్డి వివిధ గ్రామాల తెలుగుదేశం పార్టీనాయకులు తదితరులు పాల్గొన్నారు

## గీత వృత్తిలో ఉపాధి కల్పించి
# ప్రమాద నివారణకు చర్యలు తీసుకోండి

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ




**హైదరాబాద్ వెలుతురు జూలై 19:**
లక్షలాదిమంది ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తిలో ఉపాధి అవకాశాలు మెరుగుపరిచి వృత్తిలో ప్రమాదాలు నివారించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం రోజున సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో వృత్తిలో ఉపాధి ప్రమాదాల నివారణ అంశంపై జరిగిన రాష్ట్ర వర్క్ షాప్ లో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లు గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. వీరిని ప్రోత్సహించి ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందన్నారు. బడా పెట్టుబడిదారు లు తయారు చేస్తున్న లిక్కరు,థమ్సప్ , కోకో కోలా లాంటి శీతల పానీయాల వల్ల కల్లు అమ్మకాలు పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే ఈ పానీయాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఖజానా నింపుకోవడానికి ప్రోత్సహిస్తున్నా యని అన్నారు. ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ప్రకృతి పానీయాన్ని అందిస్తున్న లక్షలాదిమంది గీత కార్మికుల జీవనోపాధిని దెబ్బతీస్తున్నాయన్నారు. కొంతమంది వ్యాపారులు కల్లు కల్తీ చేస్తున్నారనే నెపంతో కల్లు పైనే దుష్ప్రచారం చేస్తున్నారని దీనిని మానుకోవాలని అన్నారు. ప్రభుత్వం కల్తీ జరగకుండా చర్యలు తీసుకోవాలి కానీ దాని పేరుతో వృత్తినే దెబ్బతీసే చర్యలు చేపట్టడం సబబు కాదన్నారు. వృత్తిలో ప్రమాదానికి గురైన 710 మందికి ఇవ్వాల్సిన ఎక్స్గ్రేషియా 12 కోట్ల 96 లక్షలు ఎందుకు ఇవ్వడం లేదన్నారు. బాధితులంతా నిరాహార దీక్షలకు పూనుకున్నా ప్రభుత్వానికి పట్టదా అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వృత్తి చేసే వారందరికీ వెంటనే కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని, నందనంలోని నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల కేంద్రం ప్రారంభించాలని, నీరా కేఫ్ ని టెండర్ వేసి దాని ద్వారా వచ్చే ఆదాయాన్ని కల్లుగీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలన్నారు. ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర అన్ని జిల్లాలలో నిర్వహిస్తున్నామని గీత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వి వెంకట నరసయ్య, ఏలుగురి గోవిందు, బాల్నే వెంకట మల్లయ్య, పామనుగుల్లా అచ్చాలు, కార్యదర్శులు బూడిద గోపి, చౌగోని సీతారాములు, ఎస్ రమేష్ గౌడ్, బండ కింది అరుణ్ ,మడ్డి అంజిబాబు , వివిధజిల్లాల అధ్యక్షులు మారగోని కృష్ణస్వామి, కప్పల లింగం ,కుర్ర ఉప్పలయ్య, రాగీరు కృష్ణయ్య, ఎస్ ఆశన్న గౌడ్, బోయపల్లి సుధాకర్, గైని సాంబయ్య, బుర్ర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..



## జహీరాబాద్ నుండి బోనస్పూర్ వరకు
# బిటి రోడ్డు పనులేప్పుడు

**- నిధులు మంజూరై రెండున్నర సంవత్సరాలైన బీటి రోడ్డు చేపట్టని సదరు కాంట్రాక్టర్...**
**- పట్టించుకోని సంబధిత అధికారులు..**
**- ఆర్ అండ్ బి ఆఫీస్ లో మెమోరాండం సమర్పించిన బిఆర్ఎస్ నాయకులు..**

**జహీరాబాద్ వెలుతురు జూలై 19:**
జహీరాబాద్ నుండి బోనస్పూర్ వరకు బిటి రోడ్డు పునరుద్ధరణ పనులను వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ పరిసర గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీ లు నాయకులు శనివారం స్థానిక ఆర్ అండ్ బి ఆఫీస్ లో మెమోరాండం సమర్పించారు.

**మెమోరాండంలోని పూర్తి వివరాలు:**

జహీరాబాద్ నుండి బోనస్పూర్ వరకు రెండున్నర సంవత్సరాల కిందట గత బిఆర్ఎస్ ప్రభుత్వం జహీరాబాద్ నియోజకవర్గ స్థానిక శాసనసభ్యులు కొనింటి మానిక్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంస్ చైర్మన్ శివకుమార్, మాజీ మంత్రి సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు సహకారంతో బీటీ రోడ్డు పనుల పునరుద్ధరణకు నాలుగు కోట్ల 36 లక్షల రూపాయలను మంజూరు చేయించినారు. అట్టి పనులను అధికారుల నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్ ఇప్పటివరకు పనులు చేపట్టలేదు. గత పది నెలల కిందట శేఖాపూర్ లో ప్రముఖ షేక్ షాబుద్దీన్ దర్గా ఉర్సు ఉత్సవాల ముందు కాంగ్రెస్ నాయకులు రోడ్డు పనులు ప్రారంభిస్తామని సదరు కాంట్రాక్టర్ ను తీసుకువచ్చి పనులు ప్రారంభించి తూతూ మంత్రంగా శేఖాపూర్ ప్రధాన రోడ్డును తవ్వి కంకర వేసి వదిలేసినారు. ఈ రోడ్డు మీదుగా ప్రతిరోజు వేల వాహనాలు ఆనేగుంట మల్చుల్మ గొట్టిగార్పల్లి వెంకటాపూర్ కుంచారం తాండూర్ కర్ణాటక చించోలి తదితరు రూట్లలో ప్రజలు ప్రయాణాలు సాగిస్తుంటారు. రోడ్డు గుంతల మయంగా మారడంతో అనేకమంది వాహనదారులు ప్రమాదాలకు గురయ్యారు. కొందరు ప్రాణాలను సైతం కోల్పోవడం జరిగింది. కావున అధికారులు వెంటనే స్పందించి ఈ యొక్క బీటీ రోడ్డు పనులను ప్రారంభింపజేసేలా కాంట్రాక్టర్ను ఆదేశించాలని లేదా కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని ఆర్ అండ్ బి డిఈ కార్యాలయంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తట్టు నారాయణ మాట్లాడుతూ షేక్ శాబోద్దీన్ దర్గా ఉత్సవాలు జరగడానికి ముందే ఈ యొక్క పనులను కంప్లీట్ చేయాలని లేకపోతే పక్షం రోజుల్లో సమీప గ్రామాల ప్రజలను సమీకరించుకొని జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్డును దిగ్బంధం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో శేఖాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ చిన్న రెడ్డి, మాజీ సర్పంచులు జగదీష్, మాజీ ఎంపీటీసీ లు ప్రేమ్ బాణోత్, ఇస్మాయిల్, మోయిన్, మండల బిఆర్ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు వహీద్ అలీ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు విజయ్ రాథోడ్, ఉప సర్పంచ్ మహబూబ్ ఖాన్, నాయకులు రాథోడ్ బీమ్ రావ్, మోహన్ రాథోడ్, గులాబ్ సింగ్, చందర్, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.





## మహిళలకు
# 50% రిజర్వేషన్ అమలు చేయాలి
- గొల్ల సునీత డిమాండ్

**జహీరాబాద్ వెలుతురు జూలై 19:**



రానున్న జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో మహిళలకు కచ్చితంగా 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గొల్ల సునీత డిమాండ్ చేశారు. ఝూరాసంఘంలో శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆమె మాట్లాడుతూ, "మహిళలు నేడు విద్య, ఉద్యోగం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో ముందుకు వెళ్తున్నా, రాజకీయాల్లో ఇంకా సరైన ప్రాతినిధ్యం లేదు. రాజకీయాల్లో సుస్థిర స్థానం కల్పించాలంటే స్థానిక సంస్థల నుంచి ప్రారంభించి మహిళలకు అర్హత ప్రకారం అవకాశాలు ఇవ్వాలి," అని అన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న 33% రిజర్వేషన్‌ను 50%కు పెంచడం అనేది సమయావకాశం, అని ఆమె స్పష్టం చేశారు. మహిళలు పల్లె స్థాయిలోనూ, పట్టణాల్లోనూ సామాజిక మార్పుకు కారకులుగా మారుతున్నారనీ, వారిని పాలనా భాగస్వాములుగా చేయాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు.

# స్కూల్ బిల్డింగ్‌పై నుంచి పడి టెన్త్ విద్యార్థి మృతి

**హైదరాబాద్,జూలై19( వెలుతురు):**
10వ తరగతి విద్యార్థి స్కూల్ బిల్డింగ్ పై నుంచి కిందపడి మృతి చెందాడు. ఈ విషాధ ఘటన మియాపూర్‌లోని మధుర నగర్‌లో జరిగింది. రిజ్వాన్ (15) అనే బాలుడు మధుర నగర్‌లోని సెయింట్ మార్టిన్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు. రోజుమాదిరిగానే శనివారం పాఠశాలకు వెళ్లిన రిజ్వాన్.. ప్రమాదవశాత్తూ స్కూల్ బిల్డింగ్ నాలుగో అంతస్తు నుంచి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన రిజ్వాన్‌ను పాఠశాల సిబ్బంది హుటాహుటిన ఆసుపత్రికి తరలించింది. గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రిజ్వాన్ మరణించాడు. కుమారుడి మృతితో రిజ్వాన్ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. రిజ్వాన్ ప్రమాదవశాత్తూ కిందపడ్డాడా.. లేక మరేదైనా కారణం ఉందా అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.

# AiTinkr-TrainBench ZPHS పుట్టపాకలో రోబోటిక్స్ మరియు ఏఐ అవగాహనా శిబిరం నిర్వహించింది

**పుట్టపాక వెలుతురు జూలై 19:**
AiTinkr-TrainBench జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ZPHS), పుట్టపాక లో రోబోటిక్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) పై ఒక ఉత్సాహభరితమైన, ప్రేరణ కలిగించే అవగాహనా శిబిరాన్ని నిర్వహించింది. ఈ శిబిరం ద్వారా విద్యార్థులకు రోబోలు, సెన్సర్లు, మరియు ఏఐ వంటి ఆధునిక సాంకేతికతలను ప్రత్యక్షంగా అనుభవించే అవకాశాన్ని కల్పించారు. విద్యార్థులు తాము స్వయంగా చిన్న రోబోలు నిర్మించడం, ముఖం మరియు శబ్దాన్ని గుర్తించే విధానాలను అర్థం చేసుకోవడం, మరియు సాంకేతికత వాస్తవ జీవితంలో ఎలా ఉపయోగపడుతోందో చూడగలిగారు. ఇది చాలా మంది విద్యార్థులకు ఈ తరహా





సాంకేతిక పరిజ్ఞానం తొలిసారి అనుభవించడం కావడం వల్ల వారి ఉత్సాహం మరియు ఆనందం స్పష్టంగా కనిపించింది. ఈ సెషన్ వారి సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించడంతో పాటు, సాంకేతిక రంగంలో ఎవరికైనా ఎదగాలన్న నమ్మకాన్ని కలిగించింది.ఏవిద్యార్థులు పూర్తిగా పాల్గొన్నారు – జిజ్ఞాసతో ప్రశ్నలు అడిగారు, ఉత్సాహంగా చర్చల్లో పాల్గొన్నారు, ఇంకా తాము అభివృద్ధి చేయగల రోబో ఆలోచనలు కూడా పంచుకున్నారు. ఉపాధ్యాయులు మరియు సిబ్బంది ఈ కార్యక్రమం తరగతిలో కలిగించిన స్ఫూర్తిని చూసి ఆనందం వ్యక్తం చేశారు మరియు ఈ ప్రయోగాత్మక పాఠాలను అభినందించారు. AiTinkr-TrainBench ఇటువంటి మరిన్ని శిబిరాలను మరిన్ని పాఠశాలల్లో నిర్వహించాలని, అలాగే ఆసక్తి ఉన్న పాఠశాలల్లో స్థిరమైన రోబోటిక్స్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రయత్నాల ద్వారా, సమాజంలోని ప్రతి మూల నుంచి వచ్చిన విద్యార్థులు నూతన ఆవిష్కర్తలు, నూతన సాంకేతిక నాయకులుగా ఎదగడానికి అవసరమైన ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత మరియు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటున్నారు.






## అమ్రాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

**వెలుతురు న్యూస్, అచ్చంపేట,/అమ్రాబాద్ జూన్ 19:**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల అమ్రాబాద్ మండలం నందు తాత్కాలిక పద్ధతిన అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కే గోపాల్ తెలిపారు. 2025–2026 విద్యా సంవత్సరానికి గాను కామర్స్ –2, ఇంగ్లీష్–1, హిస్టరీ–1, ఎకనామిక్స్–1, పొలిటికల్ సైన్స్–1, జువాలజీ–1, కంప్యూటర్ సైన్స్–1 తెలుగు –1 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఆయా సబ్జెక్టులో పీజీలో 55% మార్కులు (ఎస్సీ /ఎస్టీ అభ్యర్థులకు ఆయా సబ్జెక్టు పీజీలో 50 % మార్కులు) కలిగిన వారు అర్హులు. Note సెట్ / నెట్/ స్లేట్ / పీహెచ్డీ కలిగిన వారికి ప్రథమ ప్రాధాన్యత ఉంటుంది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు జూన్ 20 నుండి 22 సాయంత్రం 4 గంటల వరకు కళాశాలకు వచ్చి దరఖాస్తు అందజేయవలసిందిగా ఆయన తెలియజేశారు. ఇతర వివరాలకు కళాశాల సీనియర్ జూనియర్ సహాయకులను 8522873729, 8331958940 పైన పేర్కొన్న ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని అన్నారు.

## రాష్ట్ర గౌరవ గ్రామీణ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ను మర్యాదపూర్వకంగా కలిసిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**వెలుతురు న్యూస్, అచ్చంపేట జూన్ 19:**
అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈనెల 21వ తేదీన అచ్చంపేట పట్టణం ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించే ఇందిరా మహిళా శక్తి మహాసభకు రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ఇందిర మహిళా శక్తి రుణాలు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు సీతక్క, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎంపీ డాక్టర్ మల్లు రవి జిల్లా ఎమ్మెల్యేలు, అందరూ పాల్గొంటారని తెలిపారు. కావున అచ్చంపేట నియోజకవర్గం లోని అన్ని మండలాలు, గ్రామాల నుండి మహిళలు ,స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ఇందిరా మహిళ శక్తి మహాసభ ను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రామన్నపేటలో నారాయణాద్రి ఎక్స్ప్రెస్ ఆగాలని రైల్వే శాఖమంత్రి అశ్విని వైష్ణవ్ కు వినతి పత్రం.

**- బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ వల్లపు దుర్గయ్య**



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 19**
ఆలేరు రైల్వే స్టేషన్ కు విచ్చేసిన కేంద్ర రైల్వే శాఖ మంత్రివర్యులు అశ్విని వైష్ణవ్ ని కలిసి రామన్నపేట రైల్వే స్టేషన్లో నారాయణద్రి ఎక్స్ప్రెస్ ను నిలుపాలని, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లపు దుర్గయ్య వినతి పత్రం అందజేశారు. తిరుపతికి వెళ్లే భక్తులకు హైదరాబాదుకు వెళ్లే ఉద్యోగులకు, విద్యార్థులకు, ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కరోనాకు ముందు నారాయణాద్రి ఎక్స్ప్రెస్ ఆగేదని, మంత్రి కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్, గౌడ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దుర్గాపతి, లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చింతలోనిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**వెలుతురు న్యూస్, అచ్చంపేట/ అమ్రాబాద్ జూన్19:**
అమ్రాబాద్ మండలంలోని చింతలోనిపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామ గ్రామాన ప్రతి అర్హత గల కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తిరుమలయ్య ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు సంతోష్ ఎస్సీ సెల్ తాలుక అధ్యక్షులు రాజగోపాల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మనోహర్ కృష్ణయ్య బాలస్వామి కృష్ణయ్య భరత్ భాస్కర్. చింతల శ్యామ్ గ్రామపంచాయతీ సెక్రటరీ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకుని గురుకుల విద్యార్థి ఆత్మహత్య

**నిజామాబాద్,జూలై19( వెలుతురు):**
ఆర్మూర్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం (బైపిసి) చదువుతున్న విద్యార్థి గడ్డం సంతోష్ శనివారం చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు. కామారెడ్డి జిల్లా, నిజాంసాగర్ మండలం, ఆరేపల్లి గ్రామానికి చెందిన సంతోష్ ఉదయం కళాశాల ఆవరణలో నిర్వహించిన వ్యాయామంలో పాల్గొన్నాడు. కళాశాలకు వెళ్లడానికి స్నానం చేసి వస్తానని స్నేహితులతో చెప్పి టవల్ తీసుకుని కళాశాల గోడ దూకి కళాశాల గ్రౌండ్ వెనుక గల చెట్టు–కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని సహచర విద్యార్థులు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. విద్యార్థుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్‌హెచ్ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. విద్యార్థి మృతికి కారణాలు తెలియరాలేదని అన్నారు.

## పాఠశాల కరస్పాండెంట్, మేనేజర్ ప్రిన్సిపాల్ గా నియమకమైన సబితా స్వరాజ్





**జహీరాబాద్ వెలుతురు జులై 19:**
గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి వసతి గృహంలో ఉండే విద్యార్థులకు దుప్పట్లు, బెడ్షీట్లు, చదువు నిమిత్తం నోట్ బుక్కులు పంపిణీ చేయడం జరిగిందని, రాబోయే రోజుల్లో మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని తలరి స్వరాజ్ మెమోరియల్ చారిటేబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ తలరి సబితా స్వరాజ్ అన్నారు. శనివారం నాడు చాపెల్ రోడ్‌లోని సెంటెనరీ మెథడిస్ట్ ఇంగ్లీష్ చర్చి మెథడిస్ట్ మెన్ తరఫున సునీల్, థామస్, బ్లెసింగ్టన్ సాగర్ మానవతా దృక్పథంతో ముందుకొచ్చి సబితా స్వరాజ్ సూచన మేరకు జహీరాబాద్ పట్టణం అలిపుర్ లోని మెథడిస్ట్ రూరల్ హై స్కూల్ విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు.గత కొద్ది రోజులుగా ఖాళీగా ఉన్న మేథాడిస్ట్ రూరల్ హై స్కూల్ పాఠశాల మేనేజర్, ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ గా శ్రీమతి టి సబితా స్వరాజ్ నియమకమైంది. అలాగే, హాస్టల్ సూపరింటెండెంట్ శాంతోషం మనిక్ రావు పర్యవేక్షణలో హాస్టల్ విద్యార్థులకు పుస్తకాలు మరియు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా సూపరింటెండెంట్ రివెరెండ్ సుకుమార్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక అతిథిగా తలారి అభినవ్ డేనియల్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల పై సమీక్ష సమావేశం





**మెదక్ తూప్రాన్ వెలుతురు న్యూస్ :-**
తూప్రాన్ మండల ప్రజా పరిషత్ కార్యాలయములో శనివారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది.ఇందులో ముఖ్యముగా సమీకరణ, రోజువారీ కూలీ పనులు పెంచటం, ఉపాధి హామీ కార్డుల గురించి చర్చించారు.అలాగే వనమహోత్సవం నిర్వహించుట గురించి ప్రత్యేకంగా చర్చించడం జరిగింది.ఈ సమావేశం లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్ రావు, ప్రత్యేకాధికారి జడ్పీ సీఈవో ఎల్లయ్య, ఎంపీడీవో సతీష్, ఏపీవో సంతోష్,పంచాయతి కార్యదర్శులు,టీఏలు ఎఫ్ఏలు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తూప్రాన్ పురపాలక సంఘం కార్యాలయంలో పారిశుధ్యం పై అవగాహన




**మెదక్ తూప్రాన్ వెలుతురు న్యూస్ :**
తూప్రాన్ పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం నాడు 1వ వార్డులో పారిశుధ్య కార్యక్రమం పై అధికారులు అవగాహన కల్పించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని మున్సిపల్ ప్రాంతాలను నివాసయోగ్యమైన, స్థిరమైన, మరియు పర్యావరణ, అనుకూలత నగరాలుగా అభివృద్ధి చేయడం అలాగే 100 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య మరియు వివిధ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా తడి పొడి చెత్త వేరు చేయు విధానంపై అవగాహణ కల్పించడం జరిగింది.వర్షాకాలం దృష్ట్యా అంటువ్యాధులు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలిపారు.ప్లాస్టిక్ వాడకాన్నినిషేధించాలని ప్లాస్టిక్ వాడడం వలన కలిగే అనర్దాల గురించి ప్రజలకు వివరించడం జరిగిందని,అలాగే మురికి కాలువలు శుభ్రం చేసి,కాలువలో చెత్త చెదారం ప్లాస్టిక్ బాటిల్స్ మొదలగునవి చెరువు లోకి వెళ్ళకుండా జాలీలు వేయడం జరిగిందని,రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించడం జరిగిందని,15వ వార్డులో వాటర్ ట్యాంకులో క్లోరినేషన్ టెస్టు నిర్వహించడం జరిగిందని,వాటర్ ట్యాంక్ లను శుభ్రం చేయడం జరిగిందని,పట్టణంలో డోర్ టు డోర్ ట్యాప్ కనెక్షన్ సర్వే, మరియు ఆన్లైన్ చేయడం జరిగిందని,ట్రేడ్ లైసెన్స్ వెరిఫికేషన్,ప్రజల ఆరోగ్య దృష్ట్యా దోమలు చనిపోవడానికి మురికి కాలువలలో బ్లీచింగ్ వేయడం,రసాయనాలను స్ప్రే చేయడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ పాతూరి గణేష్ రెడ్డి తెలిపారు.

# అభివృద్ధికి నోచుకోని గోపాల్ పేటపై ప్రత్యేక దృష్టి పెట్టండి

- అస్తవ్యస్తంగా రోడ్లు, డ్రైనేజీలు
- షాడోతో ఇబ్బందులు పడుతున్న జనం
- శిథిలావస్థలో ప్రభుత్వ పాఠశాలలు
- ప్రైవేట్ పాఠశాలలపై కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- బుద్ధారం, గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణాలు త్వరగా ప్రారంభించాలి
- బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్













**వనపర్తి జిల్లా వెలుతురు జూలై 19:**
అభివృద్ధికి నోచుకోని గోపాల్ పేటపై స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి అన్ని విధాలా అభివృద్ధి చేయాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. శనివారం గోపాలపేట మండల కేంద్రంలోని కోదండరామస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక ప్రజలతో కలిసి బీసీ హాస్టల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బస్టాండ్, గ్రంథాలయం, ప్రాథమిక పాఠశాల, టైనీ టోయ్స్ హైస్కూల్, సంత జరిగే స్థలాన్ని పరిశీలించి ఎమ్మార్వో కార్యాలయం వరకు ఉదయపు నడక సాగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్త సరిగ్గా లేదని, రోడ్లు కూడా అస్తవ్యస్తంగా ఉన్నాయని, వెంటనే రోడ్లు వేసి, డ్రైనేజీలు నిర్మించాలన్నారు. ప్రాథమిక పాఠశాల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని వాటి స్థానంలో కొత్త భవనాలు నిర్మించాలని కోరారు. బీసీ వసతి గృహాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని, విద్యార్థుల సౌకర్యార్థం శాశ్వత భవనాలు నిర్మించాలన్నారు. మండల కేంద్రంలో టైనీ టోయ్స్ అనే ప్రైవేట్ పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తొమ్మిది, పదవ తరగతి విద్యార్థులను ఒకే గదిలో కూర్చోబెట్టి బోధిస్తుండటంపై మండల విద్యాశాఖ అధికారికి ఫోన్లో ఫిర్యాదు చేయగా సిబ్బందిని పంపి షోకాజ్ నోటీసులు జారీ చేసి పాఠశాలపై చర్యలు తీసుకుంటామన్నారు. రెవెన్యూ కార్యాలయ ఉద్యోగులు డబ్బులు ఇవ్వనిదే ఏ పని చేయడం లేదని, సమయపాలన కూడా పాటించటం లేదని, అదేవిధంగా కార్యాలయ ఆవరణలో ఉన్నటువంటి ఆధార్ సెంటర్ ప్రతిరోజూ తెరవటం లేదని స్థానిక ప్రజలు రాచాల దృష్టికి తీసుకురాగా.. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదని, తీరు మార్చుకోకపోతే కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. నూతనంగా మంజూరైన వ్యవసాయ మార్కెట్ రైతులకు అనువుగా ఉండే చోట త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. బుద్ధారం రిజర్వాయర్, గొల్లపల్లి రిజర్వాయరుకు త్వరితగతిన అనుమతులు తెచ్చి నిర్మాణం ప్రారంభించాలని, అప్పుడే రెండు పంటలకు సరిపడా సాగునీరు కేఎల్ఐ ద్వారా అందుతుందన్నారు. వనపర్తి మున్సిపాలిటీలో విలీనమైన నర్సింగాయపల్లికి పోలీస్ స్టేషన్ పరిధి ఇంకా గోపాల్ పేట లోనే ఉంది. దాన్ని వనపర్తి రూరల్ పరిధిలోకి మార్చాలన్నారు. షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్న ఓ నాయకుని తీరుతో ఉమ్మడి మండల ప్రజలు మరియు అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు మా దృష్టికి వచ్చిందని, ఈ విషయంపై ఎమ్మెల్యే గారు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అద్యక్షులు శివ నాయక్, బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, రైతు విభాగం అధ్యక్షుడు పాండురంగ యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, ఉమ్మడి మండల కన్వీనర్ హనుమంతు, కొత్తకోట మండల అద్యక్షులు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, కన్వీనర్ నరసింహ యాదవ్, శ్రీరంగాపూర్ మండల అద్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, రాఘాల ఎల్లగౌడ్, రవి సాగర్, ప్రసాద్ గౌడ్, యశ్వంత్, రవి నాయుడు, రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ లో బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఫ్లెక్సీల రగడ








**- ప్రోటోకాల్ పాటించని అధికారుల పై చర్యలు తీసుకోవాలి**

**- ఆర్డివో కి పిర్యాదు చేసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు..**

**జహీరాబాద్ వెలుతురు జూలై 19:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని సెట్విన్ కార్యాలయంలో శనివారం సర్టిఫికెట్ల పంపిణి కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించకపోవడం చాలా సిగ్గుచేటని స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది పూర్తిగా అధికారుల వైఫల్యమే అని ఆరోపించారు. స్టేజ్ పై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి స్థానిక శాసనసభ్యులు కొనింటి మానిక్ రావు ఫోటో పెట్టకపోవడం చాలా బాధాకరని అన్నారు. ప్రజలచే ఎన్నుకోబడిన స్థానిక ముద్దు బిడ్డ ఎమ్మెల్యే మాణిక్ రావు ఫోటో లేకపోవడం, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్తున్నా ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇలాంటి చర్యలు తాగదని అన్నారు. కనీసం సంబధిత అధికారులు కూడ గౌరవించకపోవడం చాలా దుర్మార్గపు చర్య అని అన్నారు. అధికారుల తీరుతో ప్రజలే ముక్కు మీద వేలు వేసుకున్న పరిస్తితి ఏర్పడిందని అన్నారు.

దీనిపై తప్పకుండా స్పందించి సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మచ్చేందర్, మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవికిరణ్,ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, జహీరాబాద్ మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాతోడ్, మాజీ సర్పంచ్ లు జగదీష్, విజయ్, నాయకులు వహీద్, ఆనందం, ఇస్మాయిల్, వెంకట్, నర్సింహా రెడ్డి, శంకర్ పటేల్, దీపక్ అప్పి, నిజామ్, గణేష్, చంద్రయ్య, వెంకట్ సాగర్, రాతోడ్ భీమ్ రావు నాయక్, మోహన్ రాతోడ్,దశ్రత, లావణ్ సందీప్, మధు, సంతోష్ సాగార్, ప్రవీణ్ మేస్సి, ఇంజి, మోహన్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుకు తూప్రాన్‌లో ఘన స్వాగతం

**- మెదక్ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి శ్రేణులను ఉత్సాహపరిచిన నాయకులు**

**- కొండపోత వర్షంలో సైతం బీజేపీ శ్రేణుల ఉత్సాహం**

**- గజమాల, శాలువాలతో సన్మానించి సత్కరించిన నాయకులు**

**మెదక్ తూప్రాన్ వెలుతురు న్యూస్ :**
భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికై మొదటిసారి మెదక్ జిల్లా పర్యటనకు విచ్చేసిన రామచందర్ రావు ని తూప్రాన్‌లో బిజెపి నాయకులు ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ





రఘునందన్ రావు కూడా పాల్గొన్నారు. ఓ వైపు కొండపోత వర్షంలో సైతం బీజేపీ శ్రేణులు ఉత్సాహంతో గజమాల, శాలువాలతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఏడుపాయల దేవాలయంలో వనదుర్గా మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తిరుగు ప్రయాణంలో దారిపొడువున ఉన్న గ్రామాల్లో రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుకు పూల వర్షం కురిపించి ఘనంగా స్వాగతం పలికారు. శుక్రవారం తూప్రాన్ పట్టణంలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వేదికపై జరిగిన స్వాగత కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు భూమన్నగారి జానకిరామ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు పిట్ల పోచయ్య, జామాల్ పూర్ నర్సోజీ, తాటి విఠల్, మధు, పోచేందర్, ఆర్ మహేష్ గౌడ్ , వాగుగడ్డ నరసింహా రెడ్డి , బండారు దుర్గరాజు యాదవ్, సిద్దిరాములు,పోతరాజు శరత్ కుమార్, మన్నె సాయి కుమార్ , పసుల మహేష్ ,తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆ చల్లని సముద్ర గర్భం దాచిన బడబానలమెంతో ఆ నల్లని ఆకాశంలో కానరాని భాస్కరులెందరో ||ఆ చల్లని||

**అన్నార్తులు అనాథలుండని ఆ నవయుగమదెంత దూరం కరువంటూ కాటకమంటూ కనిపించని కాలాలెపుడో పసిపాపల నిదుర కనులలో మూసిరిన భవితవ్యం ఎంతో గాయపడిన కవిగుండెలలో రాయబడని కావ్యాలెన్నో ||ఆ చల్లని||**

**అన్నార్తులు అనాథలుండని నవయుగాన్ని కాంక్షించిన సాహితీవేత్త దాశరథి కృష్ణమాచార్యులు.**



రాచరిక భూస్వామ్య వ్యవస్థపై తన కలాన్ని ఝుళిపించి సమాజ చైతన్యానికి కృషి చేశాడు.

దాశరథి గా పేరు గాంచిన దాశరథి కృష్ణమాచార్యులు కవి, రచయిత. నిజాం ప్రభువును ఎదిరిస్తూ రచనలు చేశాడు. తెలంగాణ విముక్తి కోసం కృషి చేశాడు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంగా ప్రకటించి తెలంగాణ ఉద్యమానికి ప్రేరణనందించిన కవి దాశరథి. పలు సినిమాలకు గేయరచయితగా పనిచేశాడు. ప్రతి సంవత్సరం దాశరథి జయంతిని తెలుగు ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో సాహిత్యరంగంలో కృషిచేసినవారికి తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా దాశరథి సాహితీ పురస్కారం పేరుతో సాహిత్య సాంస్కృతిక రంగాలలో విశేష కృషిచేసిన సాహితీవేత్తలను సత్కరించడం జరుగుతుంది.

దాశరథి 1925 జూలై 22న మహబూబాబాదు జిల్లా, చిన్నగూడూరు నందు జన్మించారు. ప్రస్తుతం ఈ గ్రామం మహబూబాబాద్ జిల్లాలో ఉంది. తండ్రి దాశరథి వెంకటాచార్య, తల్లి వెంకటమ్మ. బాల్యం ఖమ్మం జిల్లా మధిరలో గడిచింది. ఉర్దూలో మెట్రిక్యులేషను, భోపాల్ విశ్వవిద్యాలయం నుండి ఇంటర్మీడియేట్, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషు సాహిత్యంలో బి.ఎ చదివాడు. సంస్కృతం, ఆంగ్లం, ఉర్దూ భాషల్లో మంచి పండితుడు. చిన్నతనంలోనే పద్యం అల్లటంలో ప్రావీణ్యం సంపాదించాడు. ప్రారంభంలో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా ఉండి రెండో ప్రపంచయుద్ధం సమయంలో ఆ పార్టీ వైఖరి నచ్చక ఆ పార్టీ నుంచి బయటకు వచ్చి హైదరాబాదు సంస్థానంలో నిజాం అరాచక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో పాలుపంచుకున్నాడు.

ఉపాధ్యాయుడిగా, పంచాయితీ ఇన్‌స్పెక్టరుగా, ఆకాశవాణి ప్రయోక్తగా ఉద్యోగాలు చేశాడు. సాహిత్యంలో దాశరథి అనేక ప్రక్రియల్లో కృషి చేసాడు. కథలు, నాటికలు, సినిమా పాటలు, కవితలు రాసాడు. నిజాం పాలనలో రజాకారు హింసలనుభవిస్తున్న తెలంగాణాను చూసి చలించిపోయాడు. పీడిత ప్రజల గొంతుగా మారి నినదించాడు.

"రైతుదే తెలంగాణము రైతుదే.

ముసలి నక్కకు రాచరికంబు దక్కునే" అని గర్జించాడు.

"దగాకోరు బటాచోరు రజాకారు పోషకుడవు,

దిగిపొమ్మని జగత్తంత నగారాలు కొడుతున్నది,

దిగిపోవోయ్, తెగిపోవోయ్" అని నిజామును సూటిగా గద్దిస్తూ రచనలు చేసాడు.

ఆంధ్రమహాసభ లో చైతన్యవంతమైన పాత్ర నిర్వహించి నిజాం ప్రభుత్వం చేత జైలు శిక్ష అనుభవించాడు. నిజామాబాదు లోని ఇందూరు కోటలో ఆయన్ని మరో 150 మందితో ఖైదు చేసి ఉంచింది, ఆనాటి నిజాము ప్రభుత్వం. ఆయనతోపాటు ఖైదులో వట్టికోట ఆళ్వారుస్వామి కూడా ఉన్నాడు. పళ్ళు తోముకోవడానికిచ్చే బొగ్గుతో జైలు గోడల మీద పద్యాలు రాసి దెబ్బలు తిన్నాడు. దాశరథి మంచి ఉపన్యాసకుడు. భావ ప్రేరిత ప్రసంగాలతో ఊరూరా సాంస్కృతిక చైతన్యం రగిలించాడు. ఆంధ్ర సారస్వత పరిషత్తు నిర్వాతల్లో ఒకరు. 1953లో తెలంగాణ రచయితల సంఘాన్ని స్థాపించి అధ్యక్షుడుగా జిల్లాల్లో సాహితీ చైతన్యాన్ని నిర్మించాడు. ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవిగా 1977 ఆగస్టు 15 నుండి 1983 వరకు పనిచేశాడు. రాష్ట్ర, కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతులు గెల్చుకున్నాడు. అనేక సినిమాలకు గీతాలు రచించి అభిమానుల్ని సంపాదించుకున్నాడు. మీర్జాగాలిబ్ ఉర్దూ గజళ్ళను తెలుగులోకి గాలిబ్ గీతాలు పేర అనువదించాడు. తల్లి మీద, తల్లి తెలంగాణ మీద ఆయన రచించిన పద్యాలు ఇప్పటికీ ఎందరికో ఉత్తేజాన్ని కలిగిస్తున్నాయి.


1987 నవంబరు 5వ తేదీన ఉదయం రక్త పరీక్ష చేయించుకొని వచ్చి 11 గంటల ప్రాంతంలో ఇన్సులిన్ ఇంజక్షన్ తీసుకొన్నాడు. బాత్రూంలోకి వెళ్లి అక్కడే పడిపోయి శాశ్వతంగా కన్నుమూశాడు దాశరథి. గత సంవత్సరం జులై 22 నుండి ఈ ఏడాదిపాటు దాశరథి శతజయంతి ఉత్సవాలు, సాహిత్య సాంస్కృతిక సమ్మేళనాలు జరిగాయి. ఇంకా జరుగుతూనే ఉన్నాయి. నిత్యం వారు సాహిత్య సాంస్కృతిక రంగాలలో చేసిన కృషిని స్మరించుకుంటూనే ఉన్నాము. రేపటితో దాశరథి శతజయంతి సంవత్సరం పూర్తి అవుతుంది. కవిసింహం, అభ్యుదయ కవిసామ్రాట్, యువకవి చక్రవర్తి, కళాప్రపూర్ణ, ఆంధ్ర కవితాసారథి లాంటి అనేక బిరుదులు సత్కారాలు పొందిన దాశరథి గొప్పగా సాహితీ సాంస్కృతిక రంగాలలో యువ రచయితలు, కవులకు ప్రేరణగా నిలిచారు. ఇప్పటికీ వారి రచనలు సాహిత్యం, పాటలు నిత్యనూతనంగా విరాజిల్లుతున్నాయి. నేడు దాశరథి కృష్ణమాచార్యుల గారి జయంతి సందర్భంగా జోహార్లు.



**ఇంజమూరి రఘునందన్,**
మాభూమి సాహితీ సాంస్కృతిక చైతన్య వేదిక
సెల్: 9866102962.

# విద్య ఆవశ్యకతను తెలుసుకోవాలి

- జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 19**

ప్రతి ఒక్కరు విద్య ఆవశ్యకతను తెలుసుకోవాలని, దైనందిన జీవితంలో చదువు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంటుందని జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో టాస్ ఓపెన్ 10వ తరగతి, ఓపెన్ ఇంటర్మీడియట్ అవకాశాన్ని ప్రజలకు తెలియజేసి అడ్మిషన్లు చేయడంపై జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, టాస్ పరిశీలకులు విజయకృష్ణ, భగీరథ, ఎ.సి.జి.ఈ. దామోదర్, సెక్టోరియల్ అధికారి చౌదరి లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వయోజన విద్యాధికారి మాట్లాడుతూ టాస్ ఓపెన్ 10వ తరగతి, ఇంటర్ అడ్మిషన్ చివరి తేదీని ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని, జిల్లా నుండి 2 వేల 500 మంది అడ్మిషన్ పొందేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. బడి మధ్యలో మానివేసిన పిల్లలు, మహిళా సంఘాల సభ్యులు, వివిధ పనులు చేసుకునే వయోజనులకు చదువు ప్రాముఖ్యతను తెలిపి చదువుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు.ఐఈ కార్యక్రమంలో డి.ఆర్.పి. పందు జనార్ధన్, బండ శాంకరి, సుమన్, మెప్మా టి.పి.ఎం.లు, ఓపెన్ స్కూల్ సెంటర్ సమన్వయకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 23న మినీ జాబ్మేళా

- జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 19**

జిల్లాలోని నిరుద్యోగ యువత కొరకు ఈ నెల 23వ తేదీన ఉదయం 10.30 గం?లకు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మినీ జాబ్మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. టాటా స్ట్రైవ్ (25 పోస్టులు-హైదరాబాద్లో), ఎల్టి ఫైనాన్స్ (20 పోస్టులు-మంచిర్యాలలో), ఆర్.బి.ఎల్. బ్యాంక్ (50 పోస్టులు-హైదరాబాద్లో), హెచ్.డి.బి. ఫైనాన్షియల్ సర్వీసెస్ (50 పోస్టులు-హైదరాబాద్లో), పాక్స్వ్ (15 పోస్టులు-హైదరాబాద్లో), హాప్పీ మొబైల్స్ (20 పోస్టులు-మంచిర్యాల, కరీంనగర్, వరంగల్ లలో), సీతారాం స్పిన్నర్స్ ప్రై.లి. (100 పోస్టులు-మేడ్చల్లో), బిగ్-సి మొబైల్స్ (10 పోస్టులు-మంచిర్యాల, కరీంనగర్, వరంగల్ లలో) సంస్థలలో అభ్యర్థుల విద్యార్హతల ఆధారంగా వివిధ విభాగాలలో పోస్టులు భర్తీ చేయడం 3. 2 9502786438, 7702284181, 9963452486, 9110368501 నంబర్లలో సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# స్థానిక ఎన్నికలకు సైనికుల్లా పనిచేయాలి

**- త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి**

**- ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు జి నగేష్**

**- వచ్చే ఎన్నికల్లో బీజేపీ పార్టీ ప్రభంజనం సృష్టించాలి**

**- అదిలాబాద్ ఏంఎల్ఏ పాయల్ శంకర్**

**- ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పథేంగే బ్రహ్మానందం మరియు జిల్లా పదాధీకారులు తదితరులు పాల్గొన్నారు.**



**ఆదిలాబాద్ వెలుతురు జూలై 19:**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్క్ షాప్ లో ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ ముఖ్యఅతిథిగా అల్లాపూర్ శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేసేందుకు బీజెపి సిద్ధంగా ఉంది. గ్రామాల్లో అభివృద్ధి పనులకే కాదు, గ్రామీణ ప్రాంతవాసులకు సంక్షేమ పథకాలను అందిస్తున్నది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమే. ఇదే అభివృద్ధి మంత్రాన్ని ప్రజలకు వివరిస్తాం, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీజెపి జెండా ఎగరేస్తాం. కాంగ్రెస్, బీఆర్ఎస్ ల మాదిరిగా బూతులతో సవాళ్లు - ప్రతిసవాళ్లతో ప్రజల దృష్టిని మరల్చే అవసరం బీజెపికి లేదు. అని అన్నారు... ప్రతి కార్యకర్తలు కష్టపడి పని చేయాలని వారు అన్నారు



# నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ కార్యక్రమం

జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 19**


జిల్లాలోని వెనుకబడిన తరగతులకు చెందిన నిరుద్యోగ యువతకు వెనుకబడిన తరగతుల స్టడీ సర్కిల్ ద్వారా గ్రూప్ 1, 2, 3, 4, ఆర్.ఆర్.బి., ఎస్.ఎస్.సి., బ్యాంకింగ్ రిక్రూట్మెంట్ ఫౌండేషన్ కోర్సులలో ఉచిత శిక్షణ అందించేందుకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం, బి.సి. స్టడీ సర్కిల్-ఆదిలాబాద్ సంచాలకులు జి.ప్రవీణ్కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఎస్.ఎస్.సి., ఇంటర్మీడియట్, డిగ్రీ ధృవపత్రాలు కలిగి ఉండాలని, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు (01-01-2025 తరువాత జారీ అయి ఉండాలి), ఆధార్కార్డు కలిగి ఉండాలని, ప్రతి అభ్యర్థికి నెలకు స్టైఫండ్ క్రింద 1 వేయి రూపాయలు (బుక్ ఫండ్ సహా) చెల్లించబడుతుందని, ప్రతి నెల 75శాతం హాజరు ఉండి, గరిష్టంగా 5 నెలలు ఉండాలని తెలిపారు. డిగ్రీలో ఉత్తీర్ణత పొందిన శాతం, రిజర్వేషన్, సదరు స్టడీ సర్కిల్లో ఖాళీల ఆధారంగా ఎంపిక జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం రెగ్యులర్లో విద్య ఉన్నవారు, ఇప్పటి వరకు టి.జి. బి.సి. స్టడీ సర్కిల్లో ఉచిత శిక్షణ పొందిన వారు, ఏదైనా ఉద్యోగంలో పని చేస్తున్న వారు అర్హులు కాదని తెలిపారు. అభ్యర్థులు ఆగస్టు 11వ తేదీ లోగా ఆన్లైన్లో www.tgbcstudy circle.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల లోపు ఉండాలని, మహిళలకు 33 1/3 శాతం, దివ్యాంగులకు శాతం, బి.సి. వర్గాల కేటాయింపు ఉంటుందని, ఎస్.సి 15 శాతం, ఎస్.టి. 5 శాతం, ఇతరులు (ఈ.బి.సి., అనాథలు) 5 శాతం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎంపికైన వారికి ఆగస్టు 25వ తేదీ నుండి 150 రోజుల పాటు శిక్షణ ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 08732-221280 నంబర్లో సంప్రదించాలని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# వెనుకబడిన ఆదివాసి ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని

**- ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్**



వెనుకబడిన ఆదివాసి ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు, శనివారం ఆదిలాబాద్ రూరల్ మండలం మామిడిగూడ ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటుచేసిన వనమహోత్సవం కార్యక్రమంలో వారు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా %రాజు% లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించి అభినందించారు. విద్యార్థులు చదువుల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా కేంద్రం నుండి ఎయిర్ పోర్టు మంజూరేలా కృషి చేశామన్నారు. జిల్లా అభివృద్ధికి కేంద్రం అధిక నిధులను మంజూరు చేస్తుందన్నారు. కార్యక్రమంలో అధికారులు నాయకులు మాదవి రాజు దయాకర్. మయూర్ చంద్ర. సంతోష్. లింగు పటేల్. హనుమంతు శ్రీకాంత్ రవి ప్రసాద్ పటేళ్ల తదితరులు పాల్గొన్నారు







# గాల్లో రాయి వేశారా...

## - భేటీ రహస్యం ఏంటీ

**హైదరాబాద్, జూలై 19, ( వెలుతురు)**

రాజకీయాల్లో శాశ్వత శత్రువులు.. శాశ్వత మిత్రులు ఉండరు. ఎవరి అవసరం వారికి ఉంటుంది. సిద్ధాంతాల పరంగానే విభేదించుకుంటారు. అవసరం ఉన్నప్పుడు కలుసుకుంటారు, కలిసి పోటీ చేస్తారు. పొత్తు పెట్టుకుంటారు.. మద్దతు ఇచ్చుకుంటారు. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పుట్టిన పార్టీ టీఆర్ఎస్. నాడు రాష్ట్ర విభజనను తెలుగుదేశం పార్టీ వ్యతిరేకించింది. దీంతో టీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆయన కొల న్కు కేటీఆర్ టీడీపీని ఆంధ్రా పార్టీగానే చూశారు. కానీ, రాష్ట్ర విభజన తర్వాత ఓటుకు నోటు కేసులో చంద్రబాబునాయుడును బుక్‌చేసి హైదరాబాద్ నుంచి పంపించారు. అప్పటి నుంచి టీడీపీ, టీఆర్ఎస్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. గతంలో టీడీపీతో కలిసి పోటీ చేసిన కేసీఆర్.. రాష్ట్ర విభజన తర్వాత ఒక్కసారి కూడా కలవలేదు. కానీ, కేటీఆర్ ఇటీవల లోకేశ్‌ను రహస్యంగా కలిసినట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఈ సమావేశాల వెనుక ఉద్దేశం ఏమిటని రేవంత్ ప్రశ్నించారు. ఈ ఆరోపణలు రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.రేవంత్ రెడ్డి జులై 17న ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ, కేటీఆర్ లోకేష్‌ను అర్ధరాత్రి సమయంలో రహస్యంగా కలిశారని ఆరోపించారు. ఈ సమావేశాలు జీహెచ్‌ఎంసీ ఎన్నికలకు సంబంధించినవా లేక ఆంధ్రా సెటిలర్స్ ఓట్లను ప్రభావితం చేయడానికి సంబంధించినవా అని ప్రశ్నించారు. అదనంగా, కేటీఆర్ స్నేహితుడు కేదార్ దుబాయ్‌లో డ్రగ్స్ వాడి మరణించిన ఘటనను ప్రస్తావిస్తూ, దానికి సంబంధించిన ఫోరెన్సిక్ రిపోర్టులను తెలంగాణకు తెప్పించినట్లు చెప్పారు. ఈ ఆరోపణలు రాజకీయంగా కేటీఆర్‌ను ఇరుకున పెట్టే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి, కానీ వీటికి ఆధారాలు లేవు.కేటీఆర్ ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. జులై 18న ఒక ఇంటర్వ్యూలో, లోకేష్‌ను కలవలేదని, అవసరమైతే పట్టపగలు కలుస్తానని, లోకేష్ తనకు సోదరుడిలాంటి వ్యక్తి అని అన్నారు. రేవంత్ ఆరోపణలకు ఆధారాలు చూపాలని సవాల్ చేసిన కేటీఆర్, ఈ వివాదాన్ని రాజకీయ కుట్రగా అభివర్ణించారు. అయితే రేవంత్ ఆరోపణలకు సమాధానంగా ఆధారాలు ఇంకా బహిర్గతం కాలేదు.లోకేష్ (టీడీపీ), కేటీఆర్ (బీఆర్ఎస్) రెండు వేర్వేరు రాష్ట్రాలు, రాజకీయ భావజాలాలకు చెందిన నాయకులు. అయినప్పటికీ, రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న సాంస్కృతిక, రాజకీయ సంబంధాలు ఇటువంటి సమావేశాల ఊహాగానాలకు ఆస్కారం ఇస్తాయి. జీహెచ్‌ఎంసీ ఎన్నికలలో ఆంధ్రా సెటిలర్స్ ఓట్లు కీలకం కావడం, రెండు రాష్ట్రాల మధ్య వాణిజ్య, రాజకీయ సహకార అవసరాలు ఈ ఆరోపణల వెనుక కారణాలుగా ఉండవచ్చు. అయితే, ఈ సమావేశాలు నిజంగా జరిగాయా లేక రాజకీయ ఎత్తుగడల కోసం సృష్టించబడిన కథనమా అనేది స్పష్టత రావాల్సి ఉంది.

# జ్యోతిలక్ష్మీ ఎంత చేసిందో తెలుసా

**సిమ్లా, జూలై 19, ( వెలుతురు)**

సంసార జీవితాన్ని వద్దనుకున్నారు. ఉప్పుకారాన్ని దూరం పెట్టారు. మమకారాన్ని కాదనుకున్నారు. ఒంటికి వేరే దుస్తులను ధరించి.. వారి బతుకేదో వారు బతుకుతున్నారు. దేవుడి సేవలో తరిస్తున్నారు. సంసారం వద్దని.. సన్యాసముద్దని జీవిస్తున్నారు. కానీ అలాంటి వారి జీవితంలోకి జ్యోతిలక్ష్మి లాగా వచ్చింది. కనిపించి కనిపించినట్టు.. చూపించి చూపించినట్టు రెచ్చగొట్టింది. ఇంకేముంది ఇన్నాళ్లపాటు దూరమైనది దగ్గరికి రావడంతో వారిలో ఏవో కోరికలు కలిగాయి. ఇక్కడే థ్రిల్లర్ సినిమాను మించిన ట్విస్ట్ చోటుచేసుకుంది.బౌద్ధ సన్యాసులను లక్ష్యంగా చేసుకుని ఓ యువతి వలపు వల విసిరింది. తన చేతలతో, చూపులతో రెచ్చగొట్టింది.. దీంతో ఇన్నాళ్లపాటు స్తబ్దుగా ఉన్న వారి లో " మగతనం" ఒక్కసారిగా బుసలు కొట్టింది. ఆడ తోడు కోసం తహతహలాడింది. వారిలో ఆత్రుతను పెంచిన ఆ యువతి అసలు కథ మొదలుపెట్టింది.. ప్రతిరోజు వారి దగ్గరికి రావడం.. రకరకాల మాటలు చెప్పడం.. రెచ్చగొట్టే చేష్టలకు పాల్పడడంతో వారు తట్టుకోలేకపోయారు. ఆ సుఖం ఎప్పుడెప్పుడా అని తాపత్రయపడ్డారు. వారి తొందరను అర్థం చేసుకున్న ఆమె మరింత ఉద్రేక పరిచింది. దీంతో తట్టుకోవడం వారి వల్లకాలేదు. ఇదే అదునుగా ఆమె తన అసలు రూపాన్ని ప్రదర్శించింది. వారితో అత్యంత సన్నిహితంగా ఉండటం మొదలుపెట్టింది. వాటన్నిటిని వీడియోలు తీసింది. ఫోటోలు కూడా తీసింది. ఆ తర్వాత వాటిని అందరికి చూపిస్తానంటూ బెదిరించడం మొదలుపెట్టింది. ఇలా తొమ్మిది మంది సన్యాసులను సన్నాసులను చేసింది. 102 కోట్లు వసూలు చేసింది.. ఆమె దెబ్బకు ఒక వ్యక్తి సన్యాసం కూడా వదిలిపెట్టాడు.ఈ విషయం అక్కడ పోలీసులకు తెలిసింది.. పోలీసులు అత్యంత గోప్యంగా దర్యాప్తు మొదలు పెట్టారు. ఆమె బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేయించారు. అదుపులోకి తీసుకొని విచారణ ప్రారంభించారు. ఈ విషయాలు బయటకు రాకుండా ఉండడానికి పోలీసులు శత విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. మిస్ గోల్ఫ్ పేరుతో ఇంకా ఎవరైనా బాధితులు ఉన్నారా.. అనే కోణంలో పోలీసులు వివరాల సేకరిస్తున్నారు.." ఈ ప్రాంతంలో బౌద్ధ సన్యాసులు ఎక్కువగా ఉంటారు. వారు ధ్యానం లోనే మునిగి తేలుతూ ఉంటారు. వాడి దగ్గర ఇంత డబ్బు ఎక్కడిది అనేది అర్థం కావడం లేదు. ఎవరైనా ఇచ్చారా అనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నాం. ఆమె 102 కోట్లు వసూలు చేయడం మాక్కూడా దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. ఈ కేసు దర్యాప్తులో ఇంకా చాలా వివరాలు రాబట్టాల్సి ఉంది.. ప్రస్తుతానికి ఆమెను విచారిస్తున్నాం. బాధితుల నుంచి వివరాలు సేకరించాం. ఆమె వద్ద ఉన్న ఫోటోలను, వీడియోలను కూడా స్వాధీనం చేసుకున్నామని" పోలీసులు చెబుతున్నారు.

# శృంగారం కాదంటే భార్యకు విడాకులు ఇవ్వొచ్చు

**ముంబై, జూలై 19, ( వెలుతురు)**

భార్య శృంగారానికి అంగీకరించకపోతే విడాకులు ఇవ్వొచ్చని బాంబే హైకోర్టు స్పష్టం చేసింది. ఇదే కారణంతో విడాకుల కోసం పిటిషన్ వేసిన ఓ వ్యక్తి అభ్యర్థనను అనుమతిస్తూ కుటుంబ కోర్టు ఇచ్చిన ఉత్తర్వును సవాలు చేస్తూ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింద భర్తతో శారీరక సంబంధాన్ని తిరస్కరించడం , అతనికి వివాహేతర సంబంధం ఉందని అనుమానించడం క్రూరత్వానికి సమానమని బాంబే హైకోర్టు స్పష్టం చేసింది. విడాకులు ఇచ్చేందుకు ఇది కూడా ఒక కారణం అని తెలిపింది. కుటుంబ కోర్టు విడాకుల ఉత్తర్వును సవాలు చేస్తూ ఒక మహిళ దాఖలు చేసిన పిటిషన్‌ను తోసిపుచ్చింది. జస్టిస్ రేవతి మోహితే , నీలా గోఖలేలతో కూడిన డివిజన్ బెంచ్ గురువారం ఆ మహిళ ప్రవర్తనను ఆమె భర్తపై "క్రూరత్వం"గా భావించవచ్చని పేర్కొంది. విడాకుల కోసం వ్యక్తి అభ్యర్థనను అనుమతిస్తూ కుటుంబ కోర్టు ఉత్తర్వు ఇచ్చింది. దీన్ని కొట్టివేయడంతో పాటు తనకు నెలవారీ రూ. లక్ష భరణం చెల్లించాలని ఇప్పించాలని కోర్టులో మహిళ వాదించింది. ఈ జంట 2013లో వివాహం చేసుకున్నా. కానీ డిసెంబర్ 2014లో విడివిడిగా జీవించడం ప్రారంభించారు. 2015లో, ఆ వ్యక్తి క్రూరత్వం కారణంగా విడాకులు కోరుతూ పూణేలోని కుటుంబ కోర్టును ఆశ్రయించాడు. కుటుంబ కోర్టు విడాకులు మంజూరు చేసింది. ఆ మహిళ తన పిటిషన్‌లో తన అత్తమామలు తనను వేధించారని ఆరోపించింది. అయితే తనకు తన భర్తపై ప్రేమ ఉందని, అందుకే వివాహం ముగియాలని కోరుకోవడం లేదని పేర్కొంది.కానీ శారీరక సాన్నిహిత్యాన్ని తిరస్కరించడం, వివాహేతర సంబంధాలు కలిగి ఉన్నాడని అనుమానించడం, తన కుటుంబం, స్నేహితులు, ఉద్యోగుల ముందు తనను ఇబ్బంది పెట్టడం ద్వారా మానసిక వేదనకు గురిచేయడం వంటి అనేక కారణాల వల్ల తాను క్రూరత్వాన్ని అనుభవించానని ఆ వ్యక్తి కోర్టుకు తెలిపారు. భర్తకు ప్రత్యేక వైకల్యం ఉన్న సోదరి ఉంది. ఆ మహిళ ఉదాసీనంగా కూడా అతనికి , అతని కుటుంబ సభ్యులకు బాధను కలిగిస్తుందని కోర్టు పేర్కొంది. మహిళ పిటిషన్‌ను తోసిపుచ్చిన కోర్టు, దంపతుల మధ్య వివాహం చెడిపోయిందని, సరిదిద్దుకునే అవకాశం లేకుండానే విచ్ఛిన్నమైందని పేర్కొంది. విడాకులు మంజూరు చేస్తూ కుటుంబ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది.

# కల్తీ పై 'ద్వేషం'-వృత్తి పై 'నిషేధము కాకుడదు ?

## కల్తీ జరిగినప్పుడల్లా.. వృత్తి పై ఇదోక చర్చ



కల్తీ వేరు కల్లుగీతవృత్తి వేరు మనిషి పుట్టినప్పుటి నుండి కల్లు పుట్టింది సురులు సేవించారు కాబట్టే సురాపానం అన్నారు మరోమాట దిన్నే 'మదువు' అని కూడా పిలుస్తారు . మదువు పులిస్తేనే మద్యం అవుతుంది .దిన్ని పులువకుండా.. కల్తీ జరగకుండా చూడాల్సింది మన ఏలికలు కానీ..దినిపై ఎప్పుడూ వేటు వేసే ఆలోచనలోనే ఉన్నారు కల్తీవేరు, వృత్తి వేరు కల్తీ అన్నింట్లో ఉంది దకల్తీని కట్టడి చేయాల్సింది ఎవరు ? కల్లుగీతవృత్తి కి ఒక విధానం రుపోదించాల్సింది సర్కార్ ది కాదా ? కల్తీని అరికట్టాల్సిన బాధ్యత ఎక్సైజ్ అధికారులు మరిచి మా 'ముళ్ళ' మత్తులో జోగుతున్నారు కల్తీ జరిగినప్పుడల్లా ఈ హడావుడి తర్వాత ఇది మామూలే%ౌ%కల్లుపై మీ ద్వేషం వృత్తి పై నిషేధం కాకుడదు అప్పుడే తీసిన తాటికల్లు లో అనేక ఆయుర్వేద ఔషధ గుణాలు ఉన్నాయి క్యాన్సర్ కారక సూక్ష్మజీవిని నాశనం చేస్తుంది కల్లు మానవ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని అనేక పరిశోధనలు వెల్లడి చేశాయి ఖనిజ లవణాలు విటమిన్లు సమృద్ధిగా ఉన్నా తాటి చెట్టు ను ఆంధ్రులకల్పవృక్షమని పెద్దలు చెబుతారు ఇంతటి చరిత్ర కలిగిన కల్లుగీతవృత్తి ని నాటి నుండి నేటి వరకు ప్రజలు కాపాడుకుంటున్నారు పాలకులేవ్వరు పగ పట్టిన ఖబడ్దార్ అంటూ కందిరీగల్లా.. కల్లుగీత కార్మికులు మోకు,ముస్తాదు తో కవాతు చేస్తూ కాపాడుకున్న ఉద్యమాల చరిత్ర కల్లు గీత కార్మికుల కుంది వైఎస్ హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ లో కల్లు నిషేధం అప్పుడే తెలంగాణ ఉద్యమంలో పెద్ద ఎత్తున కల్లుగీత కార్మికులు కూడా పాల్గొన్నారు గ్రామీణ ప్రాంతాల్లోని తాటి ఈత చెట్లనుండి తీసిన స్వచ్ఛమైన కల్లు అమ్మాలి గ్రామీణ కల్లుగీత కార్మికులకు పట్టణం లో ఉన్న గీతన్నలకు కల్లుగీత సహకార సంఘాల ద్వారా సమిష్టి గా కల్లు విక్రయాలు జరగాలి అన్నా నినాదం కల్లుగీత కార్మికులందరిని సంఘటిత పరిచింది తెలంగాణ రాష్ట్రం వచ్చింది హైదరాబాదు సికింద్రాబాద్ లో 104 కల్లు దుకాణాలు ప్రారంభించారు అంతే.. దానికి నూతన సమగ్ర ఎక్సైజ్ పాలసీ లేదు ఏ గ్రామానికి ఎన్ని చెట్లు కేటాయిస్తున్నారో..ఎంత మంది ఆ చెట్లను ఎక్కి కల్లు తీస్తున్న కల్లుగీత కార్మికుల పేర్లు, వారికి ఎంత జీత భత్యాలు ఏమిటి, ఏ నెంబర్ గల లారీలలో కల్లు



తీసుకెల్తున్నారు ఇలా రహదారి పర్మిషన్,ఏ దుకాణంనకు ఎంత కల్లు వెళ్ళాలి అసలు గ్రామాల నుండి కల్లు వెల్తుతుందా..? నిరంతర ఎక్సైజ్ అధికారి పర్యవేక్షణ ఉండేది పర్మిట్,పర్మిషన్ ఏలాంటి దస్తావేజు లేవు కల్లుదుకాణాలకు, లైసెన్సులు, రెన్యువల్ లేవు ఆడిట్ రిపోర్టులు ఉండవు ప్రతి నెల శాంపిల్ బాటిల్ తీసి కెమికల్ ల్యాబ్ కు పంపించాలి తీయడం రెగ్యులర్ చెకప్ చేయ్యాలి కానీ అంతా గుత్తాధిపత్యం ఎకచత్రాధిపత్యం ఒక్కరికీ 14 కల్లు దుకాణాలు ఉంటాయి మరోకరికి 6 దుకాణాలు ఇలా తిలా పాపం తలా పిడికెడు అడ్డు లేదు అదుపు లేదు దోపిడీ, అవినీతి తో కల్తీకల్లు యదేచ్ఛగా అమ్ముతారు ఎక్సైజ్ అధికారులు, కల్లు కాంట్రాక్టర్లు కల్సి చేసిన పాపమే మనుషులు ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు కనీసం పర్యవేక్షణ లేని పరిపాలనా.. పాపమే 15 మంది ప్రాణాలు మరో 32 మంది చావలేక బతక లేక బతుకిడ్చుతున్నా వైనం నీమ్స్ అసుపత్రే నిదర్శనం భాదితులు బాధలు, ఆరుబయట అరుపులు " దోషుల మీద ఏడుదోసిల్ల మన్ను పోసినా ..నా కసీ , నా శోకం నా శాపం తీరదంటూ.. నిమ్స్ ఆసుపత్రి ముందు విలపిస్తున్న అమ్మలెందరో.. ఒక్క సారి ఆలోచించండి పాలకులారా? మెదవులారా? దీనికి బాధ్యులు ఎవరు? ఏదైనా ఒక సంఘటన జరిగినప్పుడే నా హడావుడా .. కల్లు గీత విధివిధానాల రూపకల్పన లో గానీ.. కల్లు దుకాణాలు కేటాయించేటప్పుడు గానీ ఉండాలి గా ఈ ఉరుములు మెరుపులు ? చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే.. ? అంటిన గాయం మానదు ఈరోజు కల్తీ కల్లు తాగే వారంతా తనువంతా విషం నింపుకుంటున్నారు ఎర్రగడ్డ పిచ్చి ఆసుపత్రి పాలయ్యారు కల్లు తాగితే కాటికి పంపుతారా? అంటూ.. ఆవేదనలు ఆక్రందనలు ఆకాశానికి అంటుతున్నాయి నిత్యం పత్రికల్లో కాటేసిన కల్లు, కల్తీ కల్లు దందాలు, మాముళ్ళ మత్తులో ఎక్సైజ్ శాఖ ఇలా నిత్య కృత్యాలు గా మారాయి కటిక చీకటి ఒప్పందాలకు, పాలకుల నిర్లక్ష్యానికి బలైన నిర్మాణాత్మక నిరుపేద హత్యలే.. ఇక బయం బాధ్యత లేని చేష్టలే.. ఇదంతా గత పాలకుల ఉపేక్ష, ఎక్సైజ్ అధికారుల అవినీతి కలగలిసిన విధానమే%ౌ%ఒకే తాను గుడ్డలే అన్నట్లు గా ఈ సర్కారు కూడా కల్లుగీత వృత్తి పై సమగ్ర ప్రక్షాళన చెయ్యనే లేదు కల్లు విధానం లో కేరళ అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది అక్కడ పుల్లకల్లు ఉంది, నీరాబార్ షాప్ లున్నాయి తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ సహకార సంఘాల సమిష్టి కృషి తో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక ప్రకారం నడుస్తున్నాయి ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీ తనం గా ఉంది కల్తీ లేదు చావులు లేవు మరి ఇక్కడ "తాంబూలాలు ఇచ్చినాం తన్నుకు చావండి" కల్లు దుకాణాలు ఇచ్చినాం యదేచ్ఛగా కల్తీ ,దోపిడీ చేసుకోండి ప్రజల ప్రాణాలు తీయండి అన్నట్లు గానే కనబడుతోంది ఇప్పటికైనా ప్రభుత్వం ఇలాంటి కల్తీ మరణాలు జరగకుండా ఉండాలంటే ప్రభుత్వాలు కఠిన చట్టాలను ఖచ్చితంగా అమలు చేయాలి ఇంటిలోఎలుకలు న్నాయని ఇల్లు తగులబెట్టలేము కదా కల్తీని అరికట్టాలి కల్లు గీత వృత్తి ని కాపాడుకుందాం



**భూపతి వెంకటేశ్వర్లు**
కల్లు గీత కార్మిక సంఘం
పూర్వ అధ్యక్షుడు
9490098343

# ఏపీలో కక్షపూరిత రాజకీయాలు

**- మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు లేవు**
**- రాజకీయ ఒత్తిళ్లతో కేసులు నమోదు**
**- వైసిపి ఎంపి మిథున్ రెడ్డి వెల్లడి**

**న్యూఢిల్లీ,జూలై19( వెలుతురు):**

ఏపీలో మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు లేవు.. రాజకీయ ఒత్తిడితోనే తనపై కేసు పెట్టారని వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్ రెడ్డి తెలిపారు. మద్యం కేసులో తన పాత్రపై ఆధారాలు ఉంటే చూపించాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీలో ముఖ్యమైన నాయకులను జైల్లో పెట్టడమే టార్గెట్‌గా కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఇదే సమయంలో సిట్ విచారణకు తాను హాజరు అవుతున్నట్టు మిథున్ రెడ్డి చెప్పారు. ఈ క్రమంలోనే మిథున్ రెడ్డి ఢిల్లీ నుంచి విజయవాడకు బయలు దేరేముందు మీడియాతో మాట్లాడారు. ఏపీలో కక్షపూరిత రాజకీయాలు జరుగుతున్నాయని, మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు లేవు. ఈ కేసులో ఎలాంటి సీజర్లు లేవు, సాక్ష్యాలు లేవని అందుకే కేసులకు భయపడే ప్రసక్తి లేదన్నారు. భయపడే వ్యక్తిని అయితే రాజకీయాల్లోనే ఉండను. వీటన్నిటిని ధైర్యంగా ఎదుర్కొంటాను. ఈ కేసుల నుంచి బయటపడతాను. నా పాత్రపై ఆధారాలు ఉంటే చూపించండి. నా ఫోన్లు మీకు ఇస్తా.. దర్యాప్తునకు సహకరిస్తాను. సిట్ వద్ద ఎలాంటి ఆధారాలు లేవు. రాజకీయ ఒత్తిడితోనే నాపై కేసు పెట్టారు. ముందుగానే ఒక వ్యక్తిని జైల్లో వేయాలని నిర్ణయించుకుని.. ఆ తర్వాత దాని చుట్టూ కథ అల్లుతున్నారని మండుపడ్డారు. తమకు అనుకూలంగా ఉన్న వారిని నయానో.. భయానో ఒప్పించి స్టేట్‌మెంట్లు తీసుకుంటున్నారు. నోటి మాటలతో



ప్రకటనలు ఇప్పించి కేసు నడుపుతున్నారు. ముఖ్యమైన నాయకులను జైల్లో పెట్టడమే టార్గెట్ గా కేసులు పెడుతున్నారు. మద్యం కేసు వారి టార్గెట్ కాదు. తమకు నచ్చని వారిని వేధించేందుకు రకరకాల కథలు అల్లుతున్నారు.. ఇదేమి కొత్తది కాదు. 2014-19 లోను నాపై తప్పుడు కేసులు పెట్టారు. నేనేదో దాడి చేశానని నాడు టీడీపీ హయాంలో కేసు పెట్టారు. నేను తప్పు చేయలేదని ఎంత చెప్పినా వినకుండా జైల్లో పెట్టారు. అప్పుడు తప్పుడు సాక్షాలు చెప్పిన వారంతా.. మళ్లీ కోర్టుకు వచ్చి అదంతా తప్పు అని చెప్పారు. దాంతో కోర్టు ఆ కేసును కొట్టివేసింది. మళ్లీ అదే తరహాలో ఇప్పుడు అరెస్టు చేస్తున్నారు. వీటన్నిటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఎవరినైనా అరెస్టు చేయాలనుకుంటే ముందుగా ఎల్లో మీడియాలో.. మాస్టర్ మైండ్ అని కట్టుకథలు అల్లుతున్నారు. గతంలో ఇతరులను మాస్టర్ మైండ్ అన్నారు.. ఇప్పుడు నన్ను మాస్టర్ మైండ్ అంటున్నారు.. రేపు ఇంకొకరిని పట్టుకొచ్చి అతన్ని మాస్టర్ మైండ్ అంటారు. ఏదోరకంగా మాపై బురద జల్లాలని చూస్తున్నారు. కొద్దిమంది అధికారులను తీసుకొచ్చి భయపెట్టి.. ఒప్పుకోకపోతే జైల్లో పెడతామని ప్రకటనలు తీసుకుంటున్నారు. మేము ఎక్కడ కలిశామో ఆధారాలు చూపండి. నోటి మాటతో కేసు పెడతారా?రేపు రాబోయే రోజుల్లో ఇదే అధికారులను బెదిరించి చెప్పించారని కోర్టులో చెబుతారు.. కేసు కొట్టివేస్తారు. గతంలో కూడా ఇలాగే నాపై తప్పుడు కేసు పెడితే కోర్టు కొట్టేసింది. ఈ కేసులో రేపు జరగబోయేది కూడా ఇదేనన్నారు. మద్యం కేసులో మొదట్లో 50వేల కోట్లు అన్నారు. ఆ తర్వాత 30,000 కోట్లు-.. అటు- తర్వాత 3000 కోట్లు- అని అంటున్నారు. 3000 కోట్లు ఎక్కడ అంటే.. ఎలక్షన్‌లో ఖర్చు పెట్టారని చెబుతున్నారు. సిట్ చెప్పే కట్టు కథలు నమ్మదగినవి కాదు. ఎక్కడైనా డబ్బును సీజ్ చేశారా?. పెట్టు-బడులు పెట్టారా?. ఇవన్నీ లేకుండా కేవలం నోటి మాటతో కథలు చెబుతున్నారు. అరెస్టు చేసి ఇబ్బంది పెట్టాలని లక్ష్యంతోనే ఈ కేసులు పెట్టారు.. ఈ కేసు ముందుకు వెళ్లే పరిస్థితి లేదు. ఒక ఎంపీగా నా పాత్ర పార్లమెంటు- నియోజకవర్గం వరకే పరిమితం. మద్యం విధానాల్లో నేను జోక్యం చేసుకోలేదు.

పార్లమెంటు-లో చట్టాల రూపకల్పనలో చర్చల్లో పాల్గొనడమే మా పని. మరెక్కడ కూడా నేను జోక్యం చేసుకోలేదు. కేవలం కక్ష సాధింపులో భాగంగానే కేసులు బనాయించారు. ఈ కేసులను ధైర్యంగా ఎదుర్కొంటాను. ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అన్నింటికీ మేము రెడీగా ఉన్నాం. తప్పు చేయనంతవరకు భయపడాల్సిన పనిలేదని మిథున్ రెడ్డి అన్నారు.

## అక్రమ సంబంధంతో భర్తను కడతేర్చిన భార్య

**- ఢిల్లీలో వెలుగుచూసిన మరో ఘటన**

**న్యూఢిల్లీ,జూలై19( వెలుతురు):**

ఇష్టంలేని పెళ్లిళ్లు, అక్రమ సంబంధాలు, అత్తింటిలో వేధింపులు వంటి కారణాలతో భార్యలు భర్తలను అడ్డు తొలిగించుకుంటున్న ఘటనలు వరుసగా వెలుగు చూస్తున్నాయి. తాజాగా ఢిల్లీలో ఇలాంటి హత్యే ఒకటి జరిగింది. మృతుడి కజిన్‌తో కలిసి నిందితురాలు ఈ దారుణానికి ఒడిగట్టింది. ఢిల్లీకి చెందిన సుస్మిత జులై 13న తన భర్త కరణ్‌దేవ్(36)కు కరెంట్ షాక్ తగిలిందని ఆసుపత్రికి తీసుకొచ్చింది. అతడిని పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు- ధ్రువీకరించారు. ఆమె చెప్పినట్టు-గా దీన్ని ఓ ప్రమాదమని నమ్మిన కరణ్ కుటు-ంబసభ్యులు పోస్ట్‌మార్టం అవసరం లేదని చెప్పారు. కానీ, ఈ కేసులో సుస్మిత, మృతుడి బంధువు రాహుల్ తీరుపై అనుమానం వచ్చిన పోలీసులు మృతదేహాన్ని శవపరీక్షకు తరలించారు. అటు- కరణ్ సోదరుడికి కూడా అనుమానం



వచ్చి సుస్మిత ఇన్‌స్టా చాటింగ్‌ను పరిశీలించాడు. అందులో ఆమె రాహుల్‌తో మర్డర్ ఎ÷-లాన్ గురించి చర్చించినట్లు- గుర్తించిన అతడు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చాడు. దీంతో సుస్మిత, రాహుల్ మధ్య సంబంధం బయటపడటంతో పాటు- కరణ్‌ది సహజమరణం కాదని, హత్య అని పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. కరణ్ అడ్డు తొలగించుకునేందుకు తొలుత నిందితులు భోజనంలో నిద్ర మాత్రలు ఇచ్చారు. తర్వాత అతడు స్పృహ కోల్పోయే వరకు ఎదురుచూశారు. మోతాదుకు మించి నిద్ర మాత్రలు వేసుకుంటే.. ఎంతసేపటిలో మరణం సంభవిస్తుందో కూడా వారు నెట్‌లో వెతికారు. ఆ మాత్రలు తీసుకున్నా కరణ్ ఊపిరి ఆగకపోవడంతో.. ప్రమాదంగా చిత్రీకరించేందుకు కరెంట్ షాక్ ఇచ్చారు. చాటింగ్ ద్వారా వెల్లడైన ఈ వివరాల ఆధారంగా పోలీసులు నిందితులను కస్టడీలోకి తీసుకున్నారు. దర్యాప్తులో ఆమె నేరాన్ని అంగీకరించినట్లు- పోలీసులు తెలిపారు. కరణ్ తనను డబ్బు కోసం వేధించేవాడని, దాంతో తాను తీవ్ర మనోవేదనకు గురయ్యానని ఆమె వెల్లడించింది. ఘటనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

# మోడీ ఛరిష్మాతోనే బిజెపికి మహర్దశ

**- 2047 వరకు మోడీయే ప్రధానిగా ఉండాలి**

**- బిజెపి ఎంపి నిశికాంత్ దూబే ప్రకటన**



**న్యూఢిల్లీ,జూలై19( వెలుతురు):**
ప్రధాని నరేంద్ర మోడీ చరిష్మాతోనే బిజెపికి ప్రజలు ఓట్లు- వేస్తున్నారని బిజెపి ఎంపి నిశికాంత్ దూబే పేర్కొన్నారు. మోడీ ప్రధాని అయిన తరువాత బిజెపి ముఖ చిత్రం మారిపోయిందని ప్రశంసించారు. వరుసగా మూడు సార్లు లోక్ సభ ఎన్నికలలో, అనేక రాష్ట్రాల్లో మోడీ నేతృత్వంలో బిజెపి పాలన కొనసాగిస్తోందని కొనియాడారు. బిజెపిలో మోడీ లేకుంటే లోక్ సభ ఎన్నికలలో 150 సీట్లు గెలుచుకోవడం కష్టం అని దూబే తన అభిప్రాయం వ్యక్తం చేశారు. బిజెపి లేని రాష్ట్రాలలో కూడా ఈ రోజు పాలన కొనసాగడానికి కారణం మోడీనేనని మెచ్చుకున్నారు. 75 ఏళ్ల తరువాత బిజెపి నేతలు పదవీ విరమణ చేస్తారనే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ వ్యాఖ్యలపై నిశికాంత్ స్పందించారు. మోడీ శరీరం సహకరించినంతవరకు, అంటే 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతే.. మోడీ లక్ష్యమని గుర్తు చేశారు. ఆ లక్ష్యం చేరేవరకు మోడీ అవసరం భారత్ కు ఉందన్నారు. మోడీ ప్రధాని అయిన తరువాత పేదల్లో ఎక్కువ మందికి బిజెపిపై నమ్మకం ఏర్పడిందని, తమ పార్టీ నచ్చినవాళ్లు కూడా ఉన్నారని, అందరికీ నచ్చాలని ఏమీ లేదన్నారు. మోడీ లేకపోతే బిజెపి బలంగా ఉండేది కాదని తాను కార్యకర్తగా నమ్ముతున్నానని దూబే కుండబద్దలు కొట్టారు.

# పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని ఎలా అంటారు

**- ఇదికాంగ్రెస్ విధానాలకు పూర్తిగా వ్యతిరేకం**

**- రేవంత్ వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా రాజగోపాల్ అభ్యంతరం**



**హైదరాబాద్,జూలై19( వెలుతురు):**
పదేళ్లు నేనే సిఎం అని రేవంత్ రెడ్డి అనడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం అని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఇలా అనడం కాంగ్రెస్‌లో లేదని ఆయన శనివారం ట్వీట్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటె-డ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... 2034 వరకు ఈ పాలమూరు బిడ్డ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటాడని, పాలమూరు గడ్డ నుంచి ప్రభుత్వాన్ని నడిపిస్తాడని అన్నారు. అయితే ఈ వ్యాఖ్యలపై మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ రేవంత్ వ్యాఖ్యలను తప్పు పట్టారు. రాబోయే పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని రేవంత్ రెడ్డి ప్రకటించు కోవడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం అన్నారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌లో అధిష్ఠానం ఆదేశాల మేరకు, ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రి ఎన్నిక ఉంటుంది. తెలంగాణ కాంగ్రెస్‌ను వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలను నిఖార్సయిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహించరుని అంటూ కామెంట్ రాశారు.

# కరోనా కాలంలో బీజేపీ ఆర్థిక క్రమశిక్షణ

**హైదరాబాద్, జూలై19( వెలుతురు):**
దేశంలో 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఇక 2014 నుంచి 2024 వరకు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉంది. రెండు కూటముల పదేళ్ల పాలన సరిపోల్చాల్సిన సమయం ఇదే. ఎవరి పాలన ఎలా ఉందో ప్రజలకు తెలియాల్సిన, తెలుసుకోవాల్సిన అసవరం కూడా ఉంది. కాంగ్రెస్ విధానాలు సామాజిక సంక్షేమం, మైనారిటీ హక్కులు, సమ్మిళిత ఆర్థిక విధానాలు, మైనారిటీలు, పట్టణ మేధావులు, గ్రామీణ ఓటర్లపై ఆధారపడి ఉంది. బీజేపీ విధానాలు హిందుత్వ, మార్కెట్-ఆధారిత ఆర్థిక సంస్కరణలు, జాతీయ భద్రతపై ఉన్నాయి.2004-2014 మధ్య కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం జీడీపీలో 94% వృద్ధిని సాధించగా, 2014ం-2024 మధ్య బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ పాలనలో జీడీపీ 77% పెరిగింది. జీడీపీ లెక్కింపు విధానంలో మార్పులు బీజేపీ హయాంలో సంభవించినప్పటికీ, కాంగ్రెస్ కాలంలో ఆర్థిక వృద్ధి గణనీయంగా ఎక్కువగా ఉంది. తలసరి ఆదాయంలో కాంగ్రెస్ పాలనలో 69% వృద్ధి నమోదైంది, అయితే బీజేపీ హయాంలో ఇది 60% మాత్రమే. ప్రపంచంలో 195 దేశాల్లో భారత్ తలసరి జీడీపీ ప్రకారం 136వ స్థానంలో ఉండటం దేశంలో ఆర్థిక అసమానతలను సూచిస్తుంది.స్టాక్ మార్కెట్ సూచిక అయిన సెన్సెక్స్ 2004-2014 మధ్య 300% పెరిగింది, బీజేపీ పాలనలో (2014-2024) 229% వృద్ధి నమోదైంది. కాంగ్రెస్ కాలంలో స్టాక్ మార్కెట్ బలమైన పనితీరును కనబరిచింది.కాంగ్రెస్ పాలనలో ఎగుమతులు 273% పెరగగా, బీజేపీ హయాంలో కేవలం 76% వృద్ధి కనిపించింది. విదేశీ పెట్టుబడుల విషయంలో కూడా కాంగ్రెస్ పాలనలో 646% వృద్ధి సాధించగా, బీజేపీ కాలంలో 79% మాత్రమే పెరిగింది. ద్విచక్రవాహనాల అమ్మకాలు కాంగ్రెస్ హయాంలో 158% పెరగగా, బీజేపీ పాలనలో 23% మాత్రమే పెరిగాయి. అదేవిధంగా, కార్ల అమ్మకాలు కాంగ్రెస్ కాలంలో 145% వృద్ధి చెందగా, బీజేపీ హయాంలో 65% పెరిగాయి.ప్రభుత్వ అప్పు కాంగ్రెస్ పాలనలో 217% పెరగగా, బీజేపీ హయాంలో 189% వృద్ధి నమోదైంది, ఇది కొంతమేర ఆర్థిక క్రమశిక్షణను సూచిస్తుంది. అయితే, బీజేపీ పన్నులు పెంచడం, ఖర్చులు పెంచడం వంటి విధానాలు ఆర్థిక ప్రగతిని కొంతమేర పరిమితం చేశాయి.మోదీ "మినిమం గవర్నమెంట్, మాక్సిమం గవర్నెన్స్" అనే నినాదంతో అధికారంలోకి వచ్చినప్పటికీ, ఎస్‌బీఐ, బీఎస్ఎన్ఎల్ వంటి సంస్థలకు ప్రత్యేక సాయం అందించడం, సోషలిస్టు ఆంక్షలు విధించడం వంటి చర్యలు ఆర్థిక సంస్కరణలకు అడ్డంకిగా నిలిచాయి. హిందుత్వ ఎజెండాపై దృష్టి సారించినప్పటికీ, అభివృద్ధి లక్ష్యాల్లో బీజేపీ విఫలమైందనే విమర్శలు ఉన్నాయి.

# ఆర్థిక నేరగాళ్లా కాంగ్రెస్‌ను విమర్శించేది?

**- పదేళ్లు దోపిడీ చేసిన వారికి మాట్లాడే హక్కు లేదు**

**- కెటిఆర్ తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు**



**హనుమకొండ,జూలై19( వెలుతురు):**
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌కు జైలు జీవితం తప్పదని కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. అవినీతిలో కూరుకు పోయి, ఆర్థిక అవతవకలకు పాల్పడిన వారు అదేపనిగా ప్రభుత్వంపైనా, సిఎం రేవంత్‌పైనా విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కెటిఆర్ తీరు మార్చుకోకపోతే తగిన బుద్ధిచెబుతామని కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. వరంగల్‌కు ఇచ్చిన హామీలను మరిచిన దొంగ కేటీఆర్ అని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసే అభివృద్ధి కేటీఆర్‌కి కనిపించడం లేదా... కళ్లు కనిపించకపోతే డాక్టర్ వద్దకు తీసుకుపోతానని నాయిని రాజేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం హనుమకొండలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ తదితరులు రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్లలో తెలంగాణకు ఏం చేశారని ప్రశ్నించారు. పదిమంది లంపెన్ గ్యాంగులతో కేటీఆర్.. కాంగ్రెస్ నేతలపై దాడులకు దిగుతున్నారని నాయిని రాజేందర్ రెడ్డి ఆరోపించారు . తాము తలచుకుంటే రోడ్లపై కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు తిరగలేరని హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శిస్తే చూస్తు ఊరుకోమని వార్నింగ్ ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి సీఎం పదవి రాకముందు దూకుడుగా ఉండేవాళ్లమని... ఇప్పుడు తమ చేతులని హై కమాండ్ కట్టేస్తోందని చెప్పుకొచ్చారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తుపై మీ చెల్లె కవిత చెప్పింది నిజం కాదా అని ఎమ్మెల్యే నాయిని ప్రశ్నల వర్షం కురిపించారు. మాజీమంత్రి కేటీఆర్ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని కాంగ్రెస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు విమర్శించారు. శవాలపై పేలాలు ఏరుకునే రకం కేటీఆర్ అని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి జోలికి వస్తే ఊరుకోమని హెచ్చరించారు. కేటీఆర్ ఆర్థిక నేరస్తుడని.. ఆయన కుటుంబం అంతా నేరపూరితమైందని ఆరోపించారు. మాజీ మంత్రి ఆర్కే రోజా రొయ్యల పులుసుకు మీ నాన్న కేసీఆర్ అలవాటు- పడితే.. నువ్వు లెగ్గులు,పెగ్గులకు అలవాటు పడ్డావని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రజల్లోకి రాకుండా ఫాంహోస్‌లో ఏం చేస్తున్నారని ఎమ్మెల్యే నాగరాజు ప్రశ్నించారు. ఇకముందు విమర్శించే ముందు మాటలు జాగ్రత్తగా రావాలని అన్నారు.

# జగన్ మాట తీరు మార్చుకోవాలి

**- అజ్ఞానరహితంగా మాట్లాడితే సహించం**

**- బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఘాటు హెచ్చరిక**



**రాజమండ్రి,జూలై19( వెలుతురు):**
వైకాపా అధినేత జగన్ మాట్లాడే విధానాన్ని మార్చుకోవాలని.. లేకపోతే తాము తగిన సమాధానం చెబుతామని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు హెచ్చరించారు. ఏపీలో తాము మళ్లీ అధికారంలోకి వస్తాం.. అధికారుల అంతం చూస్తామంటూ జగన్ అజ్ఞానరహితంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులను జగన్ ఏమీ చేయలేరని వార్నింగ్ ఇచ్చారు. జగన్ ప్రభుత్వంలో ఉన్న అధికారులు జైలుకి వెళ్తున్నారని చెప్పుకొచ్చారు. ఇవా(శనివారం) రాజమండ్రిలోని బీజేపీ కార్యాలయంలో సోము వీర్రాజు మీడియాతో మాట్లాడారు. జగన్ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులకు ఆరోగ్యాలు పాడైపోయాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రూ.420కి నెయ్యి కొని తిరుపతిలో లడ్డూ తయారు చేశారని సోము వీర్రాజు ఆరోపించారు. అధికారంలోకి జగన్ మళ్లీ వస్తే నెయ్యి రూ.320కి కొంటారా అని ప్రశ్నించారు. జగన్ పరిపాలనలోని వైఫల్యాలనే తాను ప్రశ్నిస్తున్నానని అన్నారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు ఎందుకు జైలుకి వెళ్తున్నారో ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. వైసీపీ పరిపాలన లోని లోపాలు ఆ పార్టీ నేతలకి అర్థం కావటం లేదా అని ప్రశ్నించారు. మంత్రి నారా లోకేష్ చేసిన యువగళం పాదయాత్రలో వైసీపీ నేతలు ఏం చేయించారో.. ఒకసారి రికార్డులు వెనక్కి తీయిస్తే వారు చేసిన అరాచకాలు బయటపడుతాయని చెప్పుకొచ్చారు. జగన్ ప్రతిపక్ష నేతగా కూటమి ప్రభుత్వాన్ని బెదిరిస్తే ప్రజలు మిమ్మల్ని నమ్మరని.. మళ్లీ మీరు అధికారంలోకి రావడం కళే అని విమర్శించారు సోము వీర్రాజు. 2029లో కూడా మళ్లీ కూటమి అధికారంలోకి వస్తుందని సోము వీర్రాజు జోస్యం చెప్పారు. వైసీపీ పాలనలో రోడ్డుపై ఒక్క గోయ్యి కూడా ఎందుకు పూడ్చలేదని ప్రశ్నించారు. జగన్ పాలనలో రమ్మీలు ఆడించారని ఆరోపించారు. గతంలో తనను గుడివాడ కూడా వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారని గుర్తుచేశారు. తనకు రామతీర్థం నుంచి కపిలం తీర్థం వెళ్లటానికి కూడా జగన్ ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని చెప్పుకొచ్చారు. అప్పులు చేయటం జగన్‌కే బాగా తెలుసునని ఎద్దేవా చేశారు. జగన్ హయాంలో అప్పటి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి రోజూ ఢిల్లీలో ఎందుకు ఉండేవారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏపీపై ఉన్న గౌరవమే తెలంగాణపైనా ఉందని స్పష్టం చేశారు. ఏపీలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు బనకచర్లకు అనుకూలంగా మాట్లాడాలని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు కోరారు.

# టిటిడిలో అన్యమతస్థుల తొలగింపు

**- నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేసిన టిటిడి**

**తిరుపతి, జూలై19( వెలుతురు):**
నలుగురు అన్యమత ఉద్యోగులని తిరుమల తిరుపతి దేవస్థానం సస్పెండ్ చేసింది. ఈ మేరకు శనివారం టీటీడీ ప్రకటన విడుదల చేసింది. టీటీడీలో పనిచేస్తున్న బి.ఎలిజర్, డిప్యూటీ- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (క్వాలిటీ- కంట్రోల్), ఎస్. రోసి, స్టాఫ్‌నర్స్(బర్డ్ ఆస్పత్రి), ఎం.ప్రేమావతి, గ్రేడ్ -1 ఫార్మసిస్ట్ (బర్డ్ ఆస్పత్రి), అదేవిధంగా డా.జి.అసుంత. ఎస్వీ ఆయుర్వేద ఫార్మసీల్లో విధులు నిర్వహిస్తున్న ఈ నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు టీటీడీ అధికారులు తెలిపారు. సదరు నలుగురు ఉద్యోగులు క్రిస్టియన్ మతాన్ని అనుసరిస్తున్నారని.. అందుకు సంబంధించిన ఆధారాలు, వీరిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సస్పెండ్ చేశామని అధికారులు తెలిపారు. వీరు టీటీడీ ప్రవర్తనా నియమావళిని పాటించలేదని అన్నారు. హిందూ ధార్మిక సంస్థకు ప్రాతినిధ్యం వహించే ఉద్యోగులుగా విధులు నిర్వర్తిస్తూ బాధ్యతారహితంగా వ్యవహరించారని చెప్పారు. ఈ క్రమంలో టీటీడీ విజిలెన్స్ విభాగం సమర్పించిన నివేదికను, ఇతర ఆధారాలను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు సదరు నలుగురు ఉద్యోగులను తక్షణమే సస్పెండ్ చేశామని టీటీడీ అధికారులు పేర్కొన్నారు.



# హుస్నాబాద్ లో 'స్టీల్ బ్యాంక్'

**కరీంనగర్, జూలై19( వెలుతురు):**
సరికొత్త కార్యక్రమానికి పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ శ్రీకారం చుట్టింది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తగ్గించి దిశగా అడుగు వేసింది. స్టీల్ సామాగ్రి వాడకం తప్పని సరి చేసేలా వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. 276 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ నిర్వహణ బాధ్యతలను అప్పగించింది. ప్లాస్టిక్.. ప్రతి ఒక్కరి జీవితంలో విడదీయలేని భాగంగా మారిపోయింది. ఆహార పదార్థాలు, పానీయాలను ప్యాక్ చేయటం దగ్గరి నుంచి ప్రతి వస్తువు తయారీలోనూ దీన్ని వాడుతున్నారు. ఓవైపు ప్లాస్టిక్ తో అనారోగ్య సమస్యలు వస్తాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నప్పటికీ.. పరిస్థితుల్లో పెద్దగా మార్పులు రావటం లేదు. ముఖ్యంగా ఫంక్షన్ల వేళ.. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ తెగ వాడేస్తున్నారు. తద్వారా ఆరోగ్యానికి కాదు.. పర్యావరణ సమస్యలు కూడా రెట్టింపువుతున్నాయి.రోజురోజూ ప్లాస్టిక్ కాలుష్యం పెరిగిపోతున్న నేపథ్యంలో... పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. స్టీల్ సామాగ్రి వాడకం తప్పని సరి చేసేలా వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా హుస్నాబాద్ నియోజవర్గ పరిధిలోని 276 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ నిర్వహణ బాధ్యతలను అప్పగించింది.ఇక నుంచి నియోజకవర్గ పరిధిలో జరిగే పెళ్ళిళ్ళు, శుభకార్యాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తగ్గించే దిశగా ముందుకెళ్లనున్నారు. వీటికి బదులుగా స్టీల్ సామాగ్రిని వాడేలా చర్యలు చేపట్టనున్నారు. ఈ స్టీల్ బ్యాంక్ లో... టిఫిన్ ప్లేట్స్,లంచ్ ప్లేట్స్ ,వాటర్, టీ గ్లాస్ లు, కప్స్, డిష్ లు ,బకెట్లు , చెంచాలు ,వంటలకు అవసరమైన గిన్నెలు తదితర వస్తువులు అందుబాటులో ఉంటాయిప్లాస్టిక్‌కు బదులు స్టీల్ వాడకాన్ని ప్రోత్సహించే దిశగా ఈ స్టీల్ బ్యాంకులు పని



చేస్తాయి. మంత్రి పొన్నం చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం ద్వారా ప్రజా ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజారోగ్యం దిశగా ఈ తరహా కార్యక్రమం చేపట్టడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి పోన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారుతెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గారికి స్వాగతం. హుస్నాబాద్ నియోజకవర్గం గ్రామీణ ప్రాంత నియోజకవర్గం. ఇక్కడ 160 గ్రామాలు ఉన్నాయి. 270 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేస్తున్నాం.. అందులో 500,400,300 కిట్స్ ఉన్నాయి. ఈ జిల్లా ఆదర్శంగా ఉండాలని స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టాను. నా నియోజకవర్గంలో ఎవరూ అనారోగ్యం బారిన పడకుండా ఉండాలని స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టాను" అని చెప్పుకొచ్చారు."340 హోటల్ లలో 3400 స్టీల్ గ్లాస్ లు పంపిణీ చేశాం. 74 వేల రైస్ ప్లేట్స్ ఈ నియోజకవర్గంలో పంపిణీ చేస్తున్నాం. నియోజకవర్గం ప్లాస్టిక్ రహితంగా ఉండాలని అధికారులను భాగస్వామ్యం చేస్తూ ప్లాస్టిక్ నిషేధించేలా స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టాం. ప్లాస్టిక్ దూరం పెడితే మీరు అనారోగ్యాలను దూరం పెట్టినట్టే. నన్ను ఆశీర్వదించి గెలిపించిన మీకు అండగా ఉంటా. మట్టి పత్రాలు ప్రోత్సహించే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. ప్లాస్టిక్ వాడడం మంచిది కాదు అని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు చూపించాలి" అని మంత్రి పొన్నం వివరించారు. ప్లాస్టిక్ ను దూరం పెడితేనే మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. ప్లాస్టిక్ ను దూరం పెట్టేలా మంత్రి పొన్నం ప్రభాకర్ స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని ప్రశంసించారు. పర్యావరణాన్ని మనమే కాపాడుకోవాలని పిలుపునిచ్చారు."ప్లాస్టిక్ తో మనకు ఇబ్బందులు వస్తాయి. కాన్సర్ తో పాటు ఇతర వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. కరోనా తరువాత ఆరోగ్యం మీద చాలా అవగాహన వచ్చింది. ఒకే సారి 70 వేల మంది తినేలా ఈరోజు స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మన కంటే ముందు తరం వారు చాలా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకున్నారు. వారి చాలా ఆరోగ్యంగా ఉన్నారు" అని మంత్రి సురేఖ గుర్తు చేశారు."ప్లాస్టిక్ వందల సంవత్సరాలు భూమిలో కలిసిపోవు. భూమి ,నీటి కాలుష్యాన్ని చేస్తాయి. మురుగు నీరు వెళ్లకుండా అడ్డుపడుతుంటాయి. మీ ఆకలి తన ఆకలి అనుకొని సేవ చేసే వ్యక్తి పొన్నం ప్రభాకర్. వారి నాన్న పేరు మీద స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేస్తున్నారు. మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేయటం దుర దృష్టితో ఆలోచించిన వ్యక్తి. ఇక నుండి ప్లాస్టిక్ మేము ముట్టుకోము అని మహిళలకు ప్రమాణం చేయాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను మన జీవితంలో నుండి దూరం చేయాలి" అని మంత్రి కొండా సురేఖ కోరారు.

https://epaper.velthuru.com


వెలుతురు

cinema

## రామయాణలో పనిచేయడం గర్వంగా ఉంది


### హన్స్ జిమ్మర్‌తో కలసి సంగీతం అందిస్తున్న రహమాన్

నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'రామాయణ' భారీస్థాయిలో తెరకెక్కుతోంది. ఇక 'రామాయణ' రెండు భాగాలుగా విడుదల కానుంది. మొదటి భాగం2026 దీపావళికి, రెండవ భాగం 2027లో విడుదల కానుంది. ఇప్పటికే ఈ చిత్ర ప్రధాన తారాగణం ఖరారైంది. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. రూ.4000 కోట్లతో ఇది తెరకెక్కుతోంది. ఈ సినిమాకు హాలీవుడ్ మ్యూజిక్ దర్శకుడు హన్స్ జిమ్మర్‌తో కలిసి ఏఆర్ రెహమాన్ స్వరాలు అందిస్తున్నారు. తాజాగా ఈ సినిమా మ్యూజిక్‌పై ఏఆర్ రెహమాన్ ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడారు. ఇంత పెద్ద ప్రాజెక్ట్‌కు ఇలాంటి గొప్ప సంగీత దర్శకుడితో కలిసి పనిచేస్తానని నేనే కాదు.. ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. రామాయణ' మన భారతీయ సంస్కృతి. ఇలాంటి ప్రాజెక్ట్‌లో అవకాశం రావడం నాకు గర్వంగా ఉంది. అంతా అనుకున్నట్లుగా జరిగి మీ ముందుకు దీన్ని తీసుకురావాలని కోరుకుంటున్నాను. నేను, హన్స్ జిమ్మర్ దీనికోసం ఎన్నో సెషన్‌లు వర్క్ చేశాం. మొదటిది లండన్‌లో, రెండోది లాస్ ఏంజెలెస్‌లో, మూడో సెషన్ దుబాయ్‌లో చేశాం. హన్స్ అన్ని విషయాల్లో నాలానే ఆలోచిస్తారు. మన సంస్కృతిపై ఎంతో గౌరవం ఉంది. తనకు ఏమైనా అర్థం కాకపోతే 'దీన్ని వెస్ట్రన్ స్టైల్‌లో కంపోజ్ చేయచ్చా' అని అడుగుతారు. రామాయణ సినిమా అందరూ ఆశ్చర్యపోయేవిధంగా రానుంది. కచ్చితంగా చరిత్ర సృష్టిస్తుందని రహమాన్ అన్నారు.హన్స్ జిమ్మర్ ఎన్నో హాలీవుడ్ సినిమాలకు సంగీతం అందించారు. 'డ్యూన్', 'ఇంటర్ స్టెల్లార్' వంటి చిత్రాలకు మ్యూజిక్ డైరెక్టర్‌గా తన ప్రతిభతో ఆకట్టుకున్నారు. రెండుసార్లు ఆస్కార్ అవార్డులను, ఐదుసార్లు గ్రామీ అవార్డులను సొంతం చేసుకున్నారు. ఇప్పుడు 'రామాయణ'కు మన లెజెండరీ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఆయనతో పాటు వర్క్ చేస్తున్నారు.






## షారూఖ్ ఖాన్‌కు గాయం.. అమెరికా పయనం




బాలీవుడ్ స్టార్ హీరో షారుక్‌ఖాన్ గాయపడినట్లు వార్తలు వస్తున్నాయి. ఆయన హీరోగా తెరకెక్కుతోన్న 'కింగ్' షూటింగ్‌లో ప్రమాదం జరిగినట్లు- తెలుస్తోంది. గాయానికి సంబంధించి పూర్తి వివరాలు ఇంకా బయటకు రాలేదు. అయితే, అత్యవసర చికిత్స నిమిత్తం షారుక్ అతని బృందం అమెరికా వెళ్లినట్లు- ఆంగ్ల మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఓ యాక్షన్ సన్నివేశంలో డూప్ లేకుండా స్టంట్ చేస్తుండగా ఆయనకు గాయాలైనట్లు కథనాలు పేర్కొన్నాయి. అది తీవ్రమైన గాయం కాదని, కండరాల గాయం అని వర్గాలు తెలిపాయి. దీంతో ప్రస్తుతం జరుగుతోన్న 'కింగ్' షూటింగ్‌ను సెప్టెంబర్‌కు వాయిదా వేసినట్లు- కూడా వార్తలు వైరల్ అవుతున్నాయి. షారుక్ ఖాన్ ఆయన కుమార్తె సుహానా ఖాన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'కింగ్'. యాక్షన్ కథా నేపథ్యంలో ఈ చిత్రాన్ని సిద్ధార్థ్ ఆనంద్ రూపొందిస్తున్నారు. ఇందులో సుహానాకు తల్లి పాత్రలో రాణీ ముఖర్జీ కనిపించనున్నట్లు- సమాచారం. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు- చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.

## మెగా 157 షూట్ పార్ట్ లీక్

### ఇలాంటి వాటిపై చర్యలు తప్పవని టీమ్ హెచ్చరిక

మెగాస్టార్ చిరంజీవి - అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతున్న 'మెగా 157' సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతోంది. ఈ చిత్రాన్ని 2026 సంక్రాంతికి విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. చిరంజీవి సరసన లేడీ సూపర్ స్టార్ నయనతార కథానాయికగా నటిస్తోంది. అయితే ఇప్పటివరకు ఈ సినిమాకు సంబంధించిన అధికారిక అప్డేట్లు- ఏవీ బయటకు రాకపోయినా, అభిమానులలో మాత్రం ఉత్కంఠ ఏ మాత్రం తగ్గడం లేదు. ఇప్పటివరకు షూటింగ్ వివరాలు బయటకు రాకుండా బాగా జాగ్రత్తలు తీసుకుంటున్న బృందానికి.. ఒక చేదు అనుభవం ఎదురైంది. ప్రస్తుతం కేరళలో జరుగుతున్న షెడ్యూల్‌లో చిరంజీవి - నయనతారపై కీలక సన్నివేశాలు, ఒక పాట చిత్రీకరిస్తుండగా, అందులో భాగంగా ఓ వీడియో లీక్ అయింది. ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ విషయాన్ని గమనించిన చిత్రబృందం తాజాగా అధికారికంగా స్పందించింది.. అలాంటి లీక్‌లను పంచుకోవద్దని .. అభిమానులు మేకర్స్ నుండి వచ్చే అధికారిక అప్డేట్ కోసం ఓపికగా ఉండాలని, లీక్‌డ్ కంటెంట్‌ను షేర్ చేయకుండా సహకరించాలని బృందం విజ్ఞప్తి చేస్తోంది. 'ఇలా సెట్స్ లోపల తీసిన ఫోటోలు, వీడియోలు బయటకు రావడం వల్ల సినిమా మీద నెగిటివ్ ఎఫెక్ట్ పడుతుంది. పైగా ఇది కేవలం లీక్ కాదు, కాపీరైట్ హక్కుల ఉల్లంఘన కూడా. ఇలా ఎవరు చేస్తే, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఈ సినిమా జాగ్రత్తగా, ప్రేమతో, ఎంతో కష్టపడి చేస్తున్నారు. అందుకే ఫ్యాన్స్‌కి, మీడియా వేదికలకి ఒకే అభ్యర్థన, మాకు తోడుగా ఉండండి. అధికారిక సమాచారం రాగానే మేమే మీతో పంచుకుంటాం. మనమంతా కలసి ఈ ప్రాజెక్ట్‌ను అందంగా, బాగుపడేలా చూసుకుందాం. ఎలాంటి లీక్‌లు లేకుండా మనం సమర్థంగా ముందుకు సాగుదాం. మీ ప్రేమ, సహకారం కోసం ధన్యవాదాలు' అంటూ నోట్ విడుదల చేశారు. ఈ వార్త వైరల్ అవుతుంది.



SHINE SCREENS GOLD BOX

We have noticed that unauthorized videos and photos from the sets of Mega 157 are being recorded and circulated on social media. We consider this a serious breach of trust and a violation of intellectual property rights.

We kindly request everyone to refrain from capturing or sharing any content from the sets without proper authorization. These actions not only disrupt the creative process but also undermine the efforts of the entire team working tirelessly on this highly anticipated project.

Please note that any individual or platform found sharing, uploading, or circulating such leaked material will be subject to strict legal action under copyright infringement and anti-piracy laws.

Mega 157 (#ChiruAnil) is a film we are crafting with great care and love, and we urge fans and media platforms to support us by waiting for official updates from the makers.

Let's work together to preserve the excitement and integrity of the project. We deeply appreciate your understanding and continued support.




## 21న శిల్పకళావేదికలో అతిరథమహారథుల మధ్య

### హరిహర వీరమల్లు ప్రీ రిలీజ్ వేడుకలు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు పార్ట్ 1జూలై 24న థియేటర్లలో విడుదలకు సిద్ధం అయ్యింది. పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో జ్యోతి క్రిష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన ప్రతిష్టాత్మక చిత్రం ఈ సినిమా విడుదలకు ఎట్టకేలకు సమయం దగ్గరపడింది. ఈ భారీ పాన్ ఇండియా చిత్రాన్ని జూలై 24న తెలుగు, తమిళం, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో భారీ స్థాయిలో విడుదల చేయబోతున్నారు చిత్ర బృందం.ఇక సినిమాపై ఉన్న హైప్ నేపథ్యంలో.. నిర్మాత ఏఎం రత్నం ఒక పెద్ద సర్ప్రైజ్ ప్రకటించారు. జూలై 23 రాత్రి 9:30 గంటలకు దేశవ్యాప్తంగా ప్రత్యేక ప్రీమియర్ షోలు నిర్వహించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నట్టు- తెలిపారు. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల అనుమతులు, అలాగే టికెట్ ధరల పెంపు కోసం కూడా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. సినిమా విడుదలకు ముందు జూలై 21న హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో ప్రీరిలీజ్ ఈవెంట్ ఘనంగా జరగనుందని తెలిపారు. అంతేకాకుండా ఈ వేడుకకు ఎస్-ఎస్ రాజమౌళి, త్రివిక్రమ్ శ్రీనివాస్, కర్ణాటక మంత్రి ఈశ్వర్ ఖండ్రే, అలాగే మరికొందరు ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అభిమానులు, పరిశ్రమలో అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ఈవెంట్ సినిమాపై హైప్‌ను మరింత పెంచనుందని ఆయన అన్నారు. ఈ చిత్రంలో పవన్ కల్యాణ్‌తో పాటు- నిధి అగర్వాల్, బాబీ డోయల్, సత్యరాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏ. దయాకర్ రావు నిర్మించిన ఈ చిత్రానికి సంగీతాన్ని ఎమ్.ఎమ్. కీరవాణి అందించారు. ఈ సినిమాతో పవన్ కల్యాణ్ మళ్లీ తెరపై దర్శనమివ్వబోతుండటంతో అభిమానుల్లో ఉత్సాహం తారాస్థాయికి చేరింది. ప్రీమియర్ షోలు, స్టార్ ఈవెంట్లు-లాంటి కార్యక్రమాలు అన్ని కలసి హరిహర వీరమల్లు సినిమా కోసం ప్రేక్షకుల్లో అంచనాలను పెంచేస్తున్నాయి.

## ఓ పోరాట వీరుడి నేపథ్యంతో కథ అల్లాం

### హరిహర వీరమల్లుపై నిర్మత ఎఎం రత్నం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. ధర్మం కోసం పోరాడే యోధుడి పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్ రావు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. నిధి అగర్వాల్, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. జూలై 24న విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు, పాటలకు విశేష స్పందన లభించింది. ముఖ్యంగా ఇటీవల విడుదలైన ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఆ ఉత్సాహంతో ప్రచార కార్యక్రమాల్లో చిత్ర బృందం జోరు పెంచింది.జూలై 21న హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించబోతున్నారు. అలాగే తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన లెజండరీ నిర్మాత ఎ.ఎం. రత్నం.. సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. 17వ శతాబ్దం నేపథ్యంలో జరిగే కథ ఇది. బయట ప్రచారం జరుగుతున్నట్టుగా ఇది నిజ జీవిత కథ కాదు. ఓ కల్పిత పాత్రను తీసుకొని, దాని చుట్టూ కథ అల్లుకోవడం జరిగింది. హరి హర వీరమల్లు పేరు పెట్టడానికి కారణం ఏంటంటే.. హరి హర అంటే విష్ణువు, శివుడు కలయిక. అలాగే వీరుడిని సూచించేలా వీరమల్లు అని పెట్టాము. నేను 'భారతీయుడు' సహా ఎన్నో భారీ చిత్రాలను నిర్మించాను. అయితే నా సినీ జీవితంలో ఇంత సుదీర్ఘ ప్రయాణం చేసిన సినిమా ఇదే. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. అయితే ఇది పవన్ కళ్యాణ్ గారు డేట్స్ ఇచ్చినంత మాత్రాన వెంటనే పూర్తి చేయగలిగే సాధారణ చిత్రం కాదు. అత్యంత భారీ చిత్రం. సెట్స్, గ్రాఫిక్స్‌తో ముడిపడిన చారిత్రక కథ. అందుకే ఆలస్యమైంది. నేను నిర్మించిన సినిమాల్లో 90 శాతానికి పైగా విజయం సాధించాయి. ఆ అనుభవంతో చెప్తున్నాను.. హరి హర వీరమల్లు ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. నేను రూపొందించిన ఎక్కువ శాతం సినిమాలు అలాగే ఉంటాయి. జూలై 24 తెల్లవారుజాము నుంచి షోలు వేయాలని మేము భావించాము. కానీ అభిమానులు ముందురోజు రాత్రి నుంచే షోలు వేయాలని కోరుతున్నారు. వారి కోరిక మేరకు జూలై 23 రాత్రి నుంచి షోలు వేసే ఆలోచనలో ఉన్నాము.

ఖుషి, బంగారం తర్వాత పవన్ కళ్యాణ్ గారితో చేసిన మూడో చిత్రమిది. పవన్ కళ్యాణ్ గారు జాతీయ నాయకుడిగా ఎదిగారు. ఆయన సినిమా వస్తుందంటే దేశవ్యాప్తంగా దృష్టి ఉంటుంది. అందుకే మేము బాధ్యతగా భావించి, మరింత శ్రద్ధగా సినిమాని రూపొందించాము. పవన్ కళ్యాణ్ గారి గౌరవానికి తగ్గట్టుగా సినిమా ఉంటుంది. అలాగే పవన్ గారి అభిమానులతో పాటు, దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను.. ఈ సినిమా మెప్పిస్తుందనే నమ్మకం ఉంది.మా అబ్బాయి అని చెప్పడం కాదు కానీ, జ్యోతికృష్ణ దర్శకత్వ ప్రతిభ చూసి ఆశ్చర్యపోయాను. మేమందరం చూడని ఓ కొత్త కోణంలో ఈ కథని చూశాడు. మన చరిత్రను ముడిపెడుతూ ఈ తరానికి చేరువయ్యేలా.. ఇండియన్ జోన్స్ తరహాలో సినిమాని గొప్పగా మలిచాడు. సాంకేతికంగా కూడా ఎంతో ఉన్నతంగా ఆలోచించాడు. జ్యోతికృష్ణ పనితీరు చూసి పవన్ కళ్యాణ్ గారు కూడా ప్రశంసించారు.



# మద్యం కేసులో సిట్ విచారణకు మిథున్ రెడ్డి

**- తనను అరెస్ట్ చేసి ఆనదించాలన్నదే వారి అభిమతం**

**- ఈ కేసుల న్యాయస్థానంలో నిలువదని వ్యాఖ్య**

**విజయవాడ,జూలై19( వెలుతురు):**
ఏపీ మద్యం కుంభకోణం కేసులో భాగంగా వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి విజయవాడలో సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. ఢిల్లీ నుంచి విజయవాడ చేరుకున్న ఆయన శనివారం నేరుగా సిట్ కార్యాలయానికి చేరుకున్నారు. ఆయన ఈ కేసులో ఏ4గా ఉన్నారు. ఇప్పటికే మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. శుక్రవారం సుప్రీంకోర్టు కూడా ఆయన పిటిషన్‌ను తోసిపుచ్చింది. మిథున్‌రెడ్డి రాక నేపథ్యంలో సిట్ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు– చేశారు. వాహనాల రాకపోకలను పోలీసులు నియంత్రించారు. మిథున్‌రెడ్డి ఏ క్షణమైనా అరెస్టయ్యే అవకాశం కనిపిస్తోంది. హైకోర్టు, సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ పిటిషన్లను కొట్టేయడంతో ఆయనపై అరెస్టు వారంట్ జారీ కోసం సిట్ అధికారులు శుక్రవారం విజయవాడ ఏసీబీ కోర్టులో మెమో వేశారు. అయితే హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలకు సంబంధించి పూర్తి వివరాల్ని దానికి అనుబంధంగా సమర్పించాలని ఆదేశిస్తూ న్యాయాధికారి ఆ మెమో రిటర్న్ చేయటంతో.. వాటిని ఆగమేఘాలపై సమర్పించారు. ఇదిలావుంటే లిక్కర్ కేసులో తనను అనవసరంగా ఇరికించారని, ఇది చెల్లదని మిథున్ రెడ్డి అన్నారు. కావాలనే వారు తనను అప్రతిష్ట చేయాలని చూస్తున్నారని అన్నారు. ఈ కేసులో న్యాయపరంగా పోరాడుతానని అన్నారు. తనను అరెస్ట్ చేసి ఆనందం పొందాలని చూస్తున్నారని కూడా వ్యాఖ్యానించారు.

# పవర్ లేకపోయేసరికి ఉండలేక పోతున్న కెటిఆర్

**- కెటీఆర్‌ను సిరిసిల్లలో తరిమి కొట్టడం ఖాయం**

**- మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ నేత మైనంపల్లి విమర్శలు**



**హైదరాబాద్,జూలై19( వెలుతురు):**
పవర్ లేకపోతే కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు బతకలేక పోతున్నారని కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంతరావు దెప్పిపొడిచారు. కేటీఆర్ తన కంటే జూనియర్, బచ్చాగాడని ఎద్దేవా చేశారు. కేటీఆర్‌ను సిరిసిల్లాలో చెప్పుతో కొట్టే రోజులు వస్తాయని హెచ్చరించారు. కేటీఆర్ తన జీవితంలో ఏనాడూ ముఖ్యమంత్రి కాలేరని విమర్శించారు. శనివారం గాంధీభవన్‌లో మైనంపల్లి హన్మంత రావు మీడియాతో మాట్లాడుతూ కెటిఆర్ తీరుపై మండిపడ్డారు. కేటీఆర్ బాసన్లు తోముకోవాల్సిందేనని ఎద్దేవా చేశారు. మా జోలికి వస్తే మీ బావపై ఎటాక్ చేస్తామని హెచ్చరించారు.ఏం చేయడానికి భారత రాష్ట్ర సమితి పెట్టారని నిలదీశారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల కేటీఆర్ మైండ్ పనిచేయడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే కేటీఆర్, హరీష్‌రావు ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. బావ, బామ్మర్థుల బట్టలు విప్పుతానని మైనంపల్లి హన్మంతరావు వార్నింగ్ ఇచ్చారు. కేటీఆర్ రెడ్‌బుక్ పెట్టుకొని ఏం చేస్తారని ప్రశ్నించారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేటీఆర్ బద్నాం చేశారని విమర్శించారు. సెటిలర్స్‌ను కాపుడుకుంటానని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. గ్రేటర్‌లో బీఆర్ఎస్‌కి 24 సీట్లు ఇచ్చిన సెటిలర్స్‌పై కేటీఆర్‌కి అంత కోపం ఎందుకని నిలదీశారు. లోకల్, నాన్ లోకల్ అనే ఫీలింగ్ ఎందుకు తెస్తున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో కేటీ–ఆర్ షాడో ముఖ్యమంత్రిగా పనిచేశారని ఆరోపించారు. కేటీ–ఆర్ ది నరం లేని నాలుక అని ఆక్షేపించారు. జర్నలిస్ట్ స్వేచ్ఛ చనిపోవడానికి కారణం కేటీఆర్. ఆయన ప్రవర్తనలో మార్పు లేదు.. ఇప్పటికీ అలాగే మాట్లాడుతున్నాడు. కేటీఆర్ అరాచకాలపై పుస్తకం రాస్తాను. గడపగడపకి నేను రాసే పుస్తకాన్ని ఇచ్చే బాధ్యత నాదే. భార్య, భర్తలను కేటీఆర్ విడదీశాడని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కి లేదు. ఏపీలో వైసీపీ నేతలు భయపడి విదేశాలకు, వేరే రాష్ట్రాలకు పారిపోయారు. మూసీ చుట్టూ ఉన్న అక్రమ ఇళ్లు కూలగొడుతాం.. అడ్డు రావద్దని కేటీ–ఆర్ చెప్పాడు. పైసలు తీసుకొని పదవులు ఇస్తామని బీఆర్ఎస్ నాయకులు మోసం చేశారు. కేటీ–ఆర్ జైలు ఊచలు లెక్కపెట్టే రోజులు వస్తాయి. హరీష్‌రావు, కేటీ–ఆర్‌లను అరెస్ట్ చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్థం కావట్లేదు. కేటీఆర్‌కి ఆయన భాషలో చెబితేనే అర్థం అవుతుంది. కాంగ్రెస్ హై కమాండ్ పిలుపునిస్తే లక్షలాది మంది శ్రేణులు రోడ్లపైకి వస్తారని మైనంపల్లి హన్మంతరావు హెచ్చరించారు.

# ఉరేసుకుని స్కూల్ టీచర్ ఆత్మహత్య

**- స్నేహితుల వేధింపులే కారణమంటూ సెల్ఫీ**

**మెదక్,జూలై19( వెలుతురు):**



మేడ్చల్‌లోని లాడ్జిలో మెదక్ జిల్లాకు చెందిన గవర్నమెంట్ స్కూల్ టీచర్ ఉరేసుకుని చనిపోయన ఘటన కలకలం రేపింది. మెదక్ పట్టణానికి చెందిన గవర్నమెంట్ టీచర్ కాముని రమేష్ శనివారం మేడ్చల్ లోని ఓ లాడ్జిలో ఉరేసుకుని ప్రాణం తీసుకున్నాడు. చనిపోయే ముందు తీసుకున్న సెల్ఫీ వీడియోలో తన చావుకు ఫ్రెండ్స్ వేధింపులు కారణమని రమేష్ చెప్పాడు. ప్రస్తుతం హవేలీ ఘనపూర్ మండలం సర్దన జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న రమేష్ గతంలో తెలిసిన వారి దగ్గర పెద్ద మొత్తంలో అప్పులు చేశాడు. అప్పులు, వడ్డీలు భారమై చెల్లించలేక రమేష్ ఏడాది కిందట చేతులెత్తేశాడు. అప్పులిచ్చిన వారి ఒత్తిడితో మెదక్‌లో ఉన్న సొంత బిల్డింగ్, ప్లాట్లు– అమ్మి అప్పులు చెల్లించాడు. తీసుకున్న అప్పులు చెల్లించినప్పటికీ కొందరు ఇంకా డబ్బులు ఇవ్వాలని వేధిస్తున్నారని, కోర్టులో చెక్ బౌన్స్ కేసులు వేసి ఇబ్బంది పెడుతున్నారని, భార్య, పిల్లలను రోడ్డుకు ఈడ్చారని రమేష్ ఆవేదన వ్యక్తం చేశాడు. తన మరణానికి కారణం అయిన వారిని కఠినంగా శిక్షించాలని సెల్ఫీ వీడియోలో ముఖ్యమంత్రి, మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావ్‌కు రమేష్ విజ్ఞప్తి చేశాడు. విషయం తెలుసుకున్న పోలీసులు శవాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టమ్‌కు పంపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అన్నా... నీకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

బిఆర్ఎస్ పార్టీ ఆధినేత ఉద్యమ రథసారథి కేసిఆర్ గారి ప్రతి పిలుపును పాటిస్తూ, పద్నాలుగేండ్లు తెలంగాణ పోరాటం చేసి ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించి పోలీసుల చేతిలో లాఠీదెబ్బలు తిని,జైలుగడప తొక్కిన ఉద్యమ వీరుడు కర్నె ప్రభాకర్.
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్ర సమితిలో 2001 నుండి ఆవిర్భావ సభ్యుడిగా ఉంటూ, తెరాస యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు కర్నె ప్రభాకర్. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరించారు. కర్నె ప్రభాకర్ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడిగా,రాష్ట్ర కార్యదర్శిగా, పొలిట్ బ్యూరో సభ్యుడిగా,పార్టీ కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్‌గా, పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో 2014 ఆగష్టు లో ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆశీస్సులతో గవర్నర్ కోటాలో శాసనమండలి సభ్యుడిగా కర్నె ప్రభాకర్ బాధ్యతలు దేనికైనా రెడీ అంటూ ఫైర్ బ్రాండ్ లీడర్ గా పేరుపొందిన యువనేత మాజీ శాసనమండలి సభ్యులు కర్నె ప్రభాకర్ జన్మదినం సందర్భంగా.... తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడం కోసం మొదలైన ప్రయాణంలో ఆయన ఎన్నో మైలురాళ్లను అధిగమించారు.పార్టీ అధినేత రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యాలకు అనుగుణంగా శాసనమండలి సభ్యుడుగా పనిచేస్తూ ఎన్నో అద్భుతాలను ఆవిష్కరించాడు. పేదల అభివృద్ధి కోసం ప్రభుత్వంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్న'కర్నె'పని చేస్తున్న తీరు మహా అద్భుతం.
మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన ఎంతో శ్రమించాడు. తను పదవి బాధ్యతలు ఉన్నప్పుడు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి, మెప్పించి ఈ ప్రాంత గొంతుకై ఇక్కడి సమస్యలపై శాసనమండలిలో మాట్లాడి మునుగోడు నియోజకవర్గని నిధులు మంజూరు చేసేలా,అభివృద్ధి పనులు పూర్తయ్యే వరకు నిరంతరం కృషి చేశాడు. ఆయనలో దళిత, బీసీ విధానం ఉంది. రైతుల,






చేపట్టారు.పద్నాగేండ్ల సుదీర్ఘ ప్రయాణంలో మొట్ట మొదటిగా అధికారికంగా వరించిన పదవి ఇదే.
ఆయన మాటలు,తూటలు టీఆర్ఎస్ పార్టీకి ఆయన విధేయుడు, అధినేత కేసీఆర్ ఆప్తుడిగా నమ్మినబంటుగా రాజకీయ అరంగ్రేటం నుంచి నేటి వరకు వెన్నంటే ఉంటూ అందరి మన్ననలు పొందుతూ, సవాళ్లకు, ప్రతి సవాళ్లకు పేదల,గ్రామీణ ఆర్థిక న్యాయ వ్యవస్థకు సంబంధించిన అంశాలపై ఆయన ఆలోచన దృష్టి కనిపిస్తుంది.అందుకే ఆయన అనునిత్యం పేదల గురించి ఆలోచిస్తుంటాడు. నేటి సమాజంలో సేవా భావంతో ముందుకు సాగుతున్న లీడర్లను మనం వేళ్లపై లెక్కించవచ్చు. కర్నె ప్రభాకర్ మాత్రం అందరివాడు ఎప్పుడూ ముఖంలో చిరునవ్వుతో పలకరిస్తాడు.

**గుండమల్ల సతీష్ కమార్**

సమకాలీన రాజకీయాల్లో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పి ప్రతి పనిలో పారదర్శకతను పాటిస్తూ తనదైన శైలిలో ప్రజలకు సేవలు అందిస్తున్నాడు.ఎమ్మెల్సీ పదవిలో ఉన్నప్పుడైనా,నేడు పదవిలేకున్న అదేవిధంగా అదే పద్ధతి.. సూర్యోదయం మొదలు కొని, సూర్యాస్తమం వరకు మునుగోడు నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించే పనిలో నిమగ్నమవుతారు. ప్రజలందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఆపద్బాంధవుడిలా ఆదుకుంటాడు. విద్య, వైద్యం పై తనకున్న దాంట్లో కొంత పేదలను ఆర్థిక సహాయంతో పేద కుటుంబాలను ఆదుకుంటారు. రాజకీయాలకు అతీతంగా సహాయ సహకారాలు అందిస్తాడు. ఆపద ఉందన్న అని తెలిస్తే చాలు అర నిమిషంలో స్పందించే గొప్ప మంచి మనసున్న మహానేత కర్నె ప్రభాకర్. కార్యక్రమం ఏదైనా సందర్భానుసారం సమయస్ఫూర్తితో మాట్లాడే ఆయన మాటలు కత్తుల పదునైనవి,మధ్యతరగతి కుటుంబం నుంచి రావడం వల్లనేమో ఆయన సింపుల్ గా నిడంబరంగా ఎప్పుడు సాదాసీదా మనిషి లా కనిపిస్తుంటాడు.ఇలా అంచెలంచెలుగా కర్నె ప్రభాకర్ ఎదుగుకుంటూ రాష్ట్ర రాజకీయాల్లో క్రియాశీలక నేతగా మారాడు.
కేసిఆర్ గారి మాటకు కట్టుబడి వుండి,వారిని అత్యంత గా అదరించే వారిలో బావుషా కర్నె ప్రభాకర్ దే మొదటి స్థానం.పద్నాలుగేండ్ల పోరాటంలో కావోచ్చు,బి(టి)ఆర్ఎస్ ప్రభుత్వంలో ఆరేండ్ల ఎమ్మెల్సీ కాలంలో కావొచ్చు ఎలాంటి తారతమ్యాలు లేకుండా,అందరిని సమన్వయం చేసుకుంటు, పార్టీ ని కార్యకర్తలను కాపాడుకుంటూ, కేసిఆర్ గారి అదేశాలమేరకే వారి అడుగుజాడల్లో నడుస్తున్న కర్నె ప్రభాకర్ కు ఇసారైనా పార్టీ అధినేత కెసిఆర్ గారి ఆశీర్వాదంతో ,వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహకారంతో ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం ఇవ్వాలనేది నియోజకవర్గ ప్రజల కోరిక. కర్నె ప్రభాకర్ అనే నేను శాసనసభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసే ప్రసంగాన్ని చూడాలని లక్షలాది తన అభిమానుల, కార్యకర్తల, నియోజకవర్గ ప్రజలు ఎదురుచూస్తున్న సందర్భం.
నేడు జన్మదినం సందర్భంగా.

# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం

**- రోడ్లన్నీ జలమయంతో వాహనాదారుల ఇక్కట్లు**

**- నైతురి ప్రభావంతో భారీ వర్షాలకు అవకాశం**

**హైదరాబాద్,జూలై19( వెలుతురు):**
హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో రహదారులు జలమయం అయ్యాయి. జవహర్‌నగర్‌లో రోడ్లపై భారీగా వరద ప్రవహిస్తోంది. శ్రీవేంకటేశ్వర కాలనీని వరద నీరు ముంచెత్తింది. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లలేక ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా గ్రేటర్ పరిధిలో మరోసారి కుండపోతగా వర్షం కురిసింది. జీడిమెట్ల, కొంపల్లి, సుచిత్ర, బాలానగర్, బోయినపల్లి, ఆల్వాల్, మల్కాజ్‌గిరి, మౌలాలి, బేగంపేట్, మలక్‌పేట్, చార్మినార్, ముషీరాబాద్, అబిడ్స్, కోటి, హిమాయత్ నగర్, కాచిగూడ, లక్డీకాపూల్, ఖైరతాబాద్, అమీర్ పేట్, అశోక్ నగర్, సికింద్రాబాద్, ఉప్పల్, ముషీరాబాద్, బంజారాహిల్స్, ఓయూ, తార్నాక, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ, కొత్తపేట, హయత్ నగర్, వనస్థలిపురం, ఎల్‌బీ నగర్, దిల్‌సుఖ్‌నగర్, చంపాపేట, సరూర్‌నగర్, గాజుల రామారం, కుత్బుల్లాపూర్, నిజాంపేట్, మియాపూర్, లింగంపల్లి, బాచుపల్లి, హఫీజ్‌పేట్, ఈసీఐఎల్, కప్రా, నేరేడ్‌మెట్, విద్యానగర్, నల్లకుంట తదితర ప్రాంతాల్లో వాన




దంచికొట్టింది. తీవ్ర వర్షం కారణంగా రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఆఫీసు నుంచి ఇళ్లకు వెళ్లే – టైమ్ కావడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు–న్నారు. రానున్న రెండు గంటల్లో నగరంలో పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం కురిసే అవకాశముందని ఏఐఈఈ పేర్కొంది. ప్రజలు ఇళ్ల నుంచి బయటకురాకూడదని.. ముఖ్యంగా వరదనీటితో నిండిన ప్రాంతాల్లో తిరగకూడదని హెచ్చరించింది. వర్షాల కారణంగా ఏమైన సమస్యలు తలెత్తితే వెంటనే 040–29555500, 9000113667 టోల్ ఫ్రీ నెంబర్లు కాల్ చేయాలని సూచించింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసు

**- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ నోటీసులు**

**హైదరాబాద్,జూలై19( వెలుతురు):**
ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో విచారణలో భాగంగా మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ అధికారులు నోటీసులు అందించారు. నోటీసు అందుకున్న రెండు రోజుల్లో ఉదయం 11 నుండి సాయంత్రం 6 గంటల్లోపు వాగ్మూలం ఇచ్చేందుకు తమ కార్యాలయానికి రావాలని పేర్కొన్నారు. కాగా సిట్ నోటీసులపై ప్రవీణ్ కుమార్ స్పందించలేదు. వాగ్మూలం ఇచ్చేందుకు ఆయన నిరాకరించినట్లు– తెలుస్తోంది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇవ్వాల్సి వస్తుందనే నిరాకరిస్తున్నట్లు– సమాచారం. అయితే ఈనెల 14 న ప్రవీణ్ కుమార్‌కు సిట్ నోటీసులు ఇవ్వగా ఆయన ఇంకా స్పందించలేదు. గతంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో.. బీఆర్ఎస్ ప్రభుత్వం తన ఫోన్ ను హ్యాక్ చేస్తుందని, ఫోన్ ట్యాపింగ్ కి పాల్పడుతుందని కేంద్ర ఎన్నికల సంఘంతో డీజీపీకి ఆయన ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. వాటి ఆధారంగానే ప్రవీణ్ కుమార్‌కు నోటీసులు ఇచ్చారు.



# చురుకుగా నైరుతి రుతుపవనాలు

**- తెలంగాణలో పలుచోట్ల వర్షాలు**

**హైదరాబాద్,జూలై19( వెలుతురు):**



నైరుతి రుతు పవనాల ప్రభావంతో తెలంగాణలో రానున్న రెండ్రోజులు భారీ వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణకేంద్రం సంచాలకురాలు కె.నాగరత్న తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మరో ఐదురోజులపాటు– మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. ఈ ఐదు రోజులు ఎల్లో అలర్ట్, మూడో రోజు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు. తెలంగాణలోని వికారాబాద్, రంగారెడ్డి, ములుగు, భద్రాద్రి, జయశంకర్, జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపారు. ఈ ఏడాది షెడ్యూల్ కంటే ముందుగానే నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించినప్పటికీ ఆశించిన వర్షాలు కురవలేదు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు విత్తనాలు వేసి వర్షం కోసం ఎదురుచూశారు. వర్షాలు కురవాలని పూజలు చేశారు. ఎట్టకేలకు వరుణ దేవుడు కరుణించాడు. తెలంగాణలో కుండపోత వానలు కురుస్తున్నాయి. శుక్రవారం అత్యధిక వర్షపాతం నమోదైంది. ఆకాశానికి చిల్లుపడినట్లుగా కుండపోత వానలు కురిశాయి. రోడ్లు కాలువలను తలపించాయి. లోతట్టు– ప్రాంతాలు జలమయమయ్యాయి. చెరువులు, కుంటలు జలకళను సంతరించుకుంటున్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ గుడ్ న్యూస్ అందించింది. తెలంగాణలో ఇక విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. నైరుతి రుతుపవనాలు తిరిగి యాక్టివ్ అయినట్లు– తెలిపింది. మరో రుతుపవన ద్రోణి ఏర్పడే అవకాశం ఉందని.. మరో ద్రోణి ఏర్పడితే భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాబోయే నాలుగు రోజుల పాటు– తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురువనున్నట్లు– తెలిపింది. ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న రుతుపవన ద్రోణి.. దక్షిణ కోస్తా మీదుగా కొనసాగుతున్న ఉపరితల చక్రవహాక ఆవర్తనం.. నేడు తెలంగాణ తీరానికి దగ్గరగా ద్రోణి.. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో నేడు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. భారీ వర్షాలు కురిసే అవకాశం.. ఉండడంతో హైదరాబాదీలు అలెర్ట్ గా ఉండాలని ఐఎండీ సూచన.. జీహెచ్ఎంసీ.. డీఆర్ఎఫ్ తో పాటు– సంబంధిత అధికారులను అలెర్ట్ చేసింది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com